ఆంధ్రసచిత్రవారపత్రిక
త్వరలో ప్రారంభం!
ప్రఖ్యాత రచయిత్రి
డా. సి. ఆనందారామం
సరికొత్త సీరియల్ నవల
రేపటి మహిళ

ANDHRA PATRIKA
Regd. NO. H/HD. 231
ఉదయం
+

ఆంధ్రపత్రిక

PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA



వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

హైదరాబాద్ మంగళవారం 7-7-87 సంపుటం : 74 సంచిక : 97 పుటలు : 8 వెల : 90 పైసలు

నూరు మంది సైనికులు హతం

మద్రాసు, జూలై 6 :

వడమరాచ్చిలోని నెల్లియాడిలో పెద్ద సైనిక శిబిరమును తమిళ ఈలం గెరిల్లాలు ధ్వంసం చేసినప్పుడు 100 మంది శ్రీలంక సైనికులు చనిపోయారు. చాలామంది గాయపడ్డారు.

ఈ శిబిరం పడిపోవడంతో వడమరాచ్చిలోని వివిధ ప్రాంతాలలో పీకర పోరాటం చెలరేగి నేటి రాత్రి కూడా కొనసాగుతోంది.

విద్యుత్ సిబ్బంది సమ్మె కొనసాగింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 6 :

విద్యుత్ సిబ్బంది సమ్మె సోమవారం అరవరోజుకు చేరుకొన్నది. ఈ సమ్మెలో 58శాతం సిబ్బంది పాల్గొన్నట్లు రాష్ట్ర విద్యుత్‌బోర్డు అధికారి తెలిపారు.

తె.దే. అభ్యర్థి నిరసన

తాడేపల్లిగూడెం, జూలై 6 :

రిటర్నింగు అధికారి శ్రీ జితేంద్రనాథ్ తిరిగి (మొత్తంవోట్లు) లెక్కింపునకు ఉత్తర్వు జారీ చేసినప్పటికీ, జిల్లా కలెక్టరు శ్రీ మహంతి రంగప్రవేశంచేసి, చెల్లనివోట్లు మాత్రమే తిరిగి లెక్కింపు చేస్తామనడంలో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ పసల కనకసుందరరావు,వారి ఏజెంట్లు నిరసనగా లెక్కింపు హాలు నుండి బయటకు వచ్చేశారు.

జిల్లా కలెక్టరు కాంగ్రెసు (ఐ) నాయకుల ఒత్తిడికి లొంగి రిటర్నింగు అధికారి తిరిగి లెక్కింపు నిర్ణయాన్ని తాడుమారు చేశారని, రిటర్నింగు అధికారి నిర్ణయాన్ని మార్చే హక్కు కలెక్టరుకు లేదని తెలుగుదేశం అభ్యర్థి శ్రీ పసలకనక సుందరరావు ఈ విలేఖరికి తెలిపారు.

ఇది ఇలా ఉండగా ట్రాఫిక్ కు అంతరాయం కలుగచేస్తున్న కొందరిపై పోలీసులు లాఠీఛార్జి జరిపారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యగా తాడేపల్లిగూడెంలో 144వ సెక్షన్ పెట్టినట్లు ఒక పోలీసు అధికారి తెలిపారు.

అయితే లెక్కింపు హాలులో ఏమి జరుగుతున్నదీ ఎవరికీ తెలియని పరిస్థితి ఏర్పడింది. పత్రికా విలేఖరులనుకూడా లెక్కింపు హాలులోకి అనుమతించడానికి పోలీసు ఉన్నతాధికారి నిరాకరిస్తున్నారు.

ఉప ఎన్నికలలో సీట్లు తారుమారు

ఆలూరులో 'దేశం' గూడెంలో కాంగ్రెస్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 6 :

ఆదివారం శాసన సభకు జరిగిన ఉపఎన్నికలలో సీట్లు తారుమారయ్యాయి. ఇదివరలో కాంగ్రెసు(ఐ)ది అయిన ఆలూరు సీటును తెలుగుదేశం గెల్చుకుంది. తెలుగుదేశంది అయిన తాడేపల్లిగూడెం సీటును కాంగ్రెసు కైవసం చేసుకుంది.

ఆలూరులో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ రంగయ్య 5,778 ఓట్ల మెజారిటితో గెలుపొందినట్లు ప్రకటించారు. శ్రీ రంగయ్యకు 32,649 ఓట్లురాగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రంగన్నకు 26,871 ఓట్లు వచ్చాయి.

ఇండిపెండెంట్‌గా పోటీ చేసిన శ్రీ నెట్టికల్లుకు 236 ఓట్లు రాగా 547 ఓట్లు తిరస్కరింపబడ్డాయి. మొత్తం 95710 ఓటర్లలో 61303 మంది ఓటు చేశారు.

శ్రీ నెట్టికల్లు డిపాజిట్ కోల్పోయారు.

తాడేపల్లిగూడెం నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని శ్రీమతి ఈలిపరలక్ష్మి సమీప ప్రత్యర్థి తెలుగుదేశం అభ్యర్థిపై 32 ఓట్ల మెజారిటితో గెలుపొందినట్లు రాత్రి 11.20 నిముషాలకు రిటర్నింగు అధికారి ప్రకటించారు.

అంతకుముందు 29 ఓట్లతో శ్రీమతి పరలక్ష్మి గెలుపొందారగానే తెలుగుదేశం వారు వోట్లను తిరిగి లెక్కించాలని కోరగా, చెల్లని వోట్లను మాత్రం తిరిగి లెక్కించారు. ఆ వోట్లలో పరలా మూడువోట్లు శ్రీమతి పరలక్ష్మికి పెరగడంతో 29 వోట్లుగా ఉన్న మెజారిటీ 32కు పెరిగింది. పరలక్ష్మికి 42057, తెలుగుదేశం అభ్యర్థి శ్రీ పసల కనకసుందరరావుకు 42028 వోట్లు వచ్చాయి. కేవలం 29 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్



యం. రంగయ్య

అభ్యర్థి గెలుపొందారు.

ఆలూరు శాసనసభ్యుడు శ్రీ మసాల ఈరన్న కర్నూలుజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా, తాడేపల్లిగూడెం శాసన సభ్యుడు శ్రీ ఎర్రా నారాయణస్వామి వచ్చిన గోదావరిజిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా ఎన్నిక కావటంవల్ల ఈ ఉప ఎన్నికలు జరిగిన విషయం పాఠకులకు తెలుసు.

చంద్రబాబునాయుడు ప్రకటన

తాడేపల్లిగూడెం ఉపఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) పార్టీ అనుసరించిన అప్రజాస్వామిక, అభ్యంతరకర, నీతిబాహ్య విధానాలపట్ల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు.

''ఇటీవలి కాలంలో దేశంలో అనేక రాష్ట్రాలలో తీవ్రపరాజయం పొందినప్పటికీ కాంగ్రెస్ (ఐ) పార్టీ ఏ మాత్రం గుణపాఠాలు నేర్చుకోలేదు. తన ప్రవర్తన, ప్రచార పద్ధతులను మార్చుకోలేదు. కొద్ది రోజులుగా వార్తా పత్రికలలోని వార్తలనుబట్టి కాంగ్రెస్ (ఐ) నాయకులు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో డబ్బు విచ్చల విడిగా పంచి పెడుతూ సారాయితో అనేక నీచప్రలోభాలకు అమాయకులైన ప్రజలను గురిచేసి తప్పుడు ఎరలు చూపిస్తూ ప్రజాస్వామిక విలువలను, ఎన్నికల పవిత్రతను మంట గలిపారు'' అని ఆయన విమర్శించారు.

పార్టీలను మార్చిన వారికి ఎన్నికలలో టెక్కెట్లు ఇచ్చి ప్రోత్సహించడం వక్ర మార్గాల ద్వారా అమాయకులైన ప్రజలను తప్పుదారి పట్టించడం కాంగ్రెసువారి సంస్కృతి. తీవ్రదాయం అయిపోయాయని శ్రీ నాయుడు అన్నారు.

ఏదిఏమైనా తెలుగుదేశంపార్టీ విధానాలు, క్రమశిక్షణ, నైతిక విలువలను గుర్తించి సమర్థిస్తున్న ప్రజలు అభినందనీయులని ఆయన అన్నారు.

తెలుగుదేశం పార్టీ స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం నైతికవిలువలను, ప్రజాస్వామిక పద్ధతులను తాకట్టుపెట్టదనీ, దూరదృష్టితో దీర్ఘకాలిక ప్రజల ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని శ్రీ నాయుడు స్పష్టం చేశాడు.

బాగారెడ్డి వ్యాఖ్య :

తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి 30 ఓట్లు మెజారిటీ వచ్చినప్పటికీ ఎన్నికల పరిశీలకులు అధికారికంగా వెంటనే ప్రకటించక పోవడం మంచి పద్ధతిగాదని శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎం. బాగారెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల పరిశీలకులు ప్రకటించకుండా అధికారులపై ప్రభుత్వం వొత్తిడి లేకపోవడం సరైన విధానంగాదని ఆయన అన్నారు.

తెలంగాణా అంతటా వర్షాలు

(ఆంధ్రపత్రిక విలేఖరి)
హైదరాబాద్, జూలై 6 :

గత ఇరవైనాలుగు గంటలకాలంలో తెలంగాణా ప్రాంతమంతటా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయనీ, రానున్న 24 గంటల కాలంలో తెలంగాణా ప్రాంతమంతటా భారీవర్షాలు కురిసే సూచనలున్నాయని ఇక్కడి వాతావరణ పరిశోధనా కేంద్రం తెలిపింది.

పజ్జే 24 గంటల్లో కోస్తా-ఆంధ్ర ప్రాంతంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటినుంచి భారీగా, రాయలసీమ జిల్లాలలో చెదురు మదురుగా వర్షాలుకురుస్తాయని కూడ వాతావరణ కేంద్రం పేర్కొంది.

రాష్ట్రంలో గత 24 గంటల్లో ఖమ్మంజిల్లా దుమ్ముగూడెం, వరంగల్ జిల్లా ములుగులో 7 సెం. మీ అత్యధిక వర్షపాతం నమోదయింది.

హన్మకొండ - వరంగల్ లో 5 సెం. మీ చొప్పున, తాండూరులో 4 సెం. మీ. కోదూరు నర్సాపూర్, కరీంనగర్, నిర్మల్, అదిలాబాద్, భద్రాచలంలో 3 సెం. మీ చొప్పున, ఏలూరు, భీమవరం. సిద్దాంతం, పాడేరు, కామారెడ్డి, శ్రీరామసాగర్, సిద్దిపేట, మేడ్చల్, తాండూరు, ఖమ్మం, భువనగిరిలో 2 సెం. మీ చొప్పున వర్షపాతం నమోదయింది.



స్మగ్లర్లకు రక్షణగా బి.ఎస్.ఎఫ్. జవాన్లపై పాక్ రేంజర్ల కాల్పులు

అమృతసర్, జూలై 6 :

భారత్-పాకిస్తాన్ సరిహద్దున విఖ్యాతి అట్టారి రంగంలోని మూలాకోట్ చెక్ పోస్టుపాన పాకిస్తానీ రేంజర్లు భారత సరిహద్దు భద్రతా దళంపై సోమవారం ఉదయం కాల్పులు జరిపారు. బి.ఎస్.ఎఫ్. ప్రతినిధి ఒకరు ఈ విషయం వెల్లడించారు.

15నిమిషాల పాటు కాల్పులు జరిగాయనీ, బి.ఎస్.ఎఫ్. జవాన్లు కూడ తిరుగు కాల్పులు జరిపారనీ, ఎవరూ మరణించలేదనీ ఆయన అన్నారు.

కాల్పులు జరుగటానికి కొద్దికాలం ముందు మన ప్రాంతంలో ప్రవేశించిన పాకిస్తానీ స్మగ్లర్లు నలుగురిని బి.ఎస్.ఎఫ్. జవాన్లపై ఒక ప్రక్క కాల్పులు జరుపుతూనే మన జవాన్లు కాల్పులలో సరిహద్దులో ఇద్దరు స్మగ్లర్ల శవాలను తమకు అప్పగించాలని డిమాండ్ చేసినట్లు ఆయన వెల్లడించాడు.

పాకిస్తానీ రేంజర్లు కాల్చిన 31 కాలిబర్ తూటాలు మన ప్రాంతంపై చెల్లా చెదురుగా పడ్డాయనీ, తూటాలు కనిపించిన ప్రాంతాల్నుబట్టి ఈ రేంజర్లు మన ప్రాంతంలోకి 50 మీటర్లు వచ్చినట్లు స్పష్టమౌతున్నదనీ ఈ సందర్భంగా పాకిస్తాన్ రేంజర్ల అధికారి బి.ఎస్.ఎఫ్. అధికారి ఆక్షేపణ పత్రం అందచేశారనీ ఆయన అన్నారు.

ఈ సంఘటన సమాచారం అందగానే ఉభయ దేశాల సీనియర్ అధికారులు అక్కడికి వెళ్ళి సంఘటన జరిగిన ప్రాంతాన్ని తనిఖీ చేశారు.

ఇంగ్లండ్‌పై పాక్ విజయం

లీడ్స్ (ఇంగ్లండ్), జూలై 6:

ఇక్కడ హెడింగ్లీలో జరిగిన మూడవక్రికెట్ టెస్ట్‌లో పాకిస్తాన్ ఇన్నింగ్స్, 18 పరుగుల అధిక్యతతో ఇంగ్లండ్‌ను ఓడించింది. 5 మ్యాచ్‌ల సీరీస్‌లో 1-0 అధిక్యతతో వుంది.

గాఢమైన కోమాలో సరిహద్దు గాంధీ

న్యూఢిల్లీ, జూలై 6 :

భారత్ నాయకుడు శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ పరిస్థితి మరింత విషమించింది. సోమవారం సాయంత్రం ఆయన గాఢమైన కోమా లోకి జారిపోయినట్లు అతీంద్రియ వైద్య శాస్త్ర సంస్థ హెచ్‌ఐఎంఎస్ ప్రకటించింది.

సరిహద్దు గాంధీ పరిస్థితి సీరియస్‌గా వున్నా ప్రాణాధార వ్యవస్థ అంతా చక్కగానే పనిచేస్తున్నట్టు ఆయన తెలిపారు.

శ్రీ గఫార్‌ఖాన్ సమీపంగా శ్రీ వరదాన్ సోమవారం సాయంత్రం ఇస్లామాబాద్‌నుంచి ఢిల్లీ తిరిగి వచ్చి సంధ్రిని సందర్శించారు.

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ సోమవారం సాయంత్రం కూడా ఆస్పత్రికి వచ్చి శ్రీ గఫార్‌ఖాన్‌ను చూసివెళ్ళారు.

తృటిలో తప్పిన విమాన ప్రమాదం

కలకత్తా, జూలై 6 :

కూచ్ బీహార్ వెళ్ళిన ఒక 'వాయుదూత్' విమానానికి సోమవారం ఉదయం కొద్దిలో ప్రమాదం తప్పింది. ఇరవై మంది ప్రయాణీకులు, నలుగురు సిబ్బంది వున్న ఈ విమానం కూచ్ బీహార్ విమానాశ్రయం 'రన్‌వే' దాటి ముందుకు వెళ్ళి దిబిలో కూరుకు పోయింది.

కలకత్తా నుంచి ఈ విమానం కూచ్ బీహార్ వెళ్ళింది. ఎవరు గాయపడలేదు.

టెర్రరిస్టుల దాడుల్లో ముగ్గురు మృతి

చండీఘర్, జూలై 6 :

పంజాబ్‌లో గత 24 గంటల కాలంలో టెర్రరిస్టుదాడుల్లో ముగ్గురు మరణించారు. ఇద్దరు గాయపడ్డారు. పద్రరాలాలోజరిగిన పోరాటాల్లో నలుగురు టెర్రరిస్టులు పట్టుబడ్డారు.

జలంధర్‌లో టెర్రరిస్టులు ఒక పెట్రోలు బంకును దోచుకున్నారు.

అమృతసర్ జిల్లాలో రెండు బోట్లు ఇద్దరు గుర్తుతెలియని యువకులు కనిపించాయి.

అస్సాం వరదల్లో అర్గురి మృతి

గౌహతి, జూలై 6:

బ్రహ్మపుత్ర లోయలో వచ్చిన వరదలు ఇప్పటికి ఆరుగురిని పొట్టనపెట్టుకున్నాయి. వందలాది పశువులు మరణించాయి. 13వేంహెక్టార్ల పేరకుపంటలు ధ్వంసమయాయి.

వాతావరణం

హైదరాబాద్ :

గరిష్ఠ ఉష్ణోగ్రత	27	సె. డి.
కనిష్ఠ ఉష్ణోగ్రత	20	,,
గాలిలో తేమ	87	శాతం
వర్షపాతం	13.8	మి.మి

సమ్మె కాలానికి స్టైఫండ్ యివ్వాలంటూ ఉస్మానియా మెడికల్ కాలేజీలో వైద్య విద్యార్థులు సోమవారం ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ కె. ఎన్. రావును మెరాన్ చేసి ఒప్పందంపై సంతకం చేయిస్తున్నప్పటి దృశ్యం.

బోఫోర్స్ లావాదేవీలపై పూర్తి ఆడిట్: స్వీడన్‌పై ఒత్తిడికి వి.పి. సింగ్ సూచన

న్యూఢిల్లీ, జూలై 6

భారత దేశానికి బోఫోర్స్ కంపెనీ అయుధాల అమ్మకం గురించి 'పూర్తి ఆడిట్'కు భారత ప్రభుత్వం ఒత్తిడి చేయాలని హోమ్ రక్షణమంత్రి శ్రీ వి. పి. సింగ్ కోరారు.

పూర్తిఆడిట్‌కు ప్రభుత్వంఉత్తర్వు చేస్తే బోఫోర్స్ కంపెనీ వ్యాపార రహస్యం పేరిట సహకారం నిరాకరించాలని స్వీడన్ విదేశీ వాణిజ్యమంత్రి శ్రీమతి గ్రాడిన్ స్పష్టంచేసిన దృష్ట్యా ఈ అమ్మకానికి సంబంధించిన రహస్యాలు వెలికి తీయడానికి ఇదే సరైన మార్గమని శ్రీ సింగ్ అన్నారు.

బోఫోర్స్ వ్యవహారంపై ప్రధానికి అనుకూలంగా తాను వైఖరి మార్చుకుంటున్నట్టు వి. పి. యం. నాయకుడు శ్రీ జనుదేవ అచార్య చేసిన ఆరోపణకు సమాధానమిస్తూ శ్రీ సింగ్ ఈ ప్రకటన చేశారు. శ్రీ అచార్య ఆరోపణలో నిజంలేదని ఆయన అన్నారు.

వచ్చిన జర్మనీనుంచి జలాంతర్గాముల కొనుగోలులో రు. 30 కోట్ల కమీషన్ చెల్లింపు గురించి తాను బయటపెట్టగనే, రక్షణ ఏజెంట్లపై తక్షణ చర్య తీసుకొనానే తన వాదన సరైనదేనని బోఫోర్స్ చెల్లింపులు దృఢపడటంలో రుజువైందని శ్రీసింగ్ అన్నారు.

'బోఫోర్స్' కుంభకోణం గురించి దర్యాప్తుకు ఏర్పడే పార్లమెంటరీ కమిటికి ఈ వ్యవహారం అంతు చూడటానికి తగిన అధికారాలు ఇవ్వాలని ఆయన కోరారు.

బోఫోర్స్‌కంపెనీ స్వీడన్ సెంట్రల్ బాంకు ద్వారా నే స్విట్జర్‌లాండ్‌లోని రహస్య ఖాతాలకు కమీషన్లు జమచేసినందున ఎంతెంత మొత్తాలు, ఎవరెవరికి, ఏయే లేదీలలో పంపించారీ వివరాలు తెలుపాలని స్వీడిష్ ప్రభుత్వాన్ని కోరాలని శ్రీ వి.పి. సింగ్ సూచించారు.

నివేదిక దేనికి విరుద్ధంగా లేదు: రాజీవ్

భారత్‌కు బోఫోర్స్ ఆయుధాల విక్రయంపై స్వీడిష్ ఆడిట్‌బ్యూరో సమర్పించిన నివేదిక పార్లమెంటులో తాము చెప్పిన విషయాలలో దేనికి విరుద్ధంగా లేదని ప్రధాని రాజీవ్‌గాంధీ ఒకపత్రికా గోష్ఠిలో స్పష్టంచేశారు.

స్వీడిష్ నివేదికవిడుదల చేయబడిన అనంతరం తాను అంతకుముందుచేసిన ప్రకటనలలో దేనినైనా వెనక్కు తీసుకుంటారా అన్నప్రశ్నకు ప్రధాని నైతికవిధంగా జవాబిచ్చారు.

పార్లమెంటులో ప్రభుత్వం చేసిన ప్రకటనలకూ స్వీడిష్ ఆడిట్‌బ్యూరో నివేదికలో వెల్లడి అయిన విషయాలకూ మధ్య ఎలాంటి వైరుధ్యంలేదని ఆయన అన్నారు.

నార్వే ప్రధాని గ్రోహార్లెమ్ బ్రూట్‌లాండ్‌లో ఈ వ్యవహారం చర్చించాలా అని ప్రశ్నించగా 'లేదు' అని ప్రధాని జవాబిచ్చారు.

బోఫోర్స్ శతఘ్నులు కొన్నార్వేలో తయారవుతున్నాయని ఒక విలేఖరి సూచన ప్రాయంగా వ్యాఖ్యానించగా ''బోఫోర్స్ శతఘ్నులు నార్వేలో తయారౌతున్నాయని నాకు తెలిపినందుకు కృతజ్ఞుణ్ణి'' అని ప్రధాని అన్నారు.

రాజ్యసభకు మళ్ళీ శివశంకర్

న్యూఢిల్లీ, జూలై 6 :

గుజరాత్ నుంచి రాజ్యసభకు తిరిగి పోటీ చేయడానికి కేంద్రవాణిజ్యమంత్రి శ్రీ పి. శివశంకర్‌కు కాంగ్రెస్ (ఐ) టికెట్ లభించింది.

శ్రీ రాజీవ్‌గాంధీ అధ్యక్షతన సోమవారంనాడు జరిగిన కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీబోర్డు సమావేశంలో శ్రీ శివశంకర్ అభ్యర్థిత్వం గురించినిర్ణయం తీసుకున్నారు.

గుజరాత్ నుంచి మరో రెండురాజ్యసభ సీట్లకు కూడా పార్లమెంటరీ బోర్డు పార్టీ అభ్యర్థులను ఎంపికచేసింది. ఇందులో ఒక సీటుకు పార్టీ నుంచి బహిష్కృతుడైన మాజీ ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ, మరో సీటును ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కిరీట్ మెహతా గత పర్యాయం ఎన్నికైనారు.

ఈ రెండు సీట్లలో ఒక దానికి వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తిని అభ్యర్థిగా నిర్ణయించడంచేసినట్టు తెలిపింది.

గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ అమర్ సింగ్ చౌదరి, పి.సి.సి (ఐ) అధ్యక్షుడు శ్రీ అహ్మద్ పటేల్ పార్లమెంటరీ బోర్డు సమావేశానికి హాజరైనారు.

ఆర్.వి. పట్ల ప్రజల మొగ్గు

న్యూఢిల్లీ, జూలై 6:

''అపోలేజ్ రిసర్చ్‌గ్రూప్'' చాడు జరిపిన ఒక సర్వే ప్రకారం అత్యధిక సంఖ్యాకులు శ్రీ ఆర్. వెంకటరామన్ రాష్ట్రపతి కావాలని గట్టిగా కోరుకున్నారు.

రాష్ట్రపతి కేవలం రాజ్యాంగపరమైన దేశాధినేతగా కొనసాగరాదనీ, ఆయన మరింత ప్రముఖ పాత్ర నిర్వహించాలనీ కూడా అధిక సంఖ్యాకులు అభిప్రాయపడ్డారు.

రాష్ట్రపతి ప్రధానమంత్రి సంబంధాలనుదృష్టిలోపుంచుకుంటే శ్రీకృష్ణయ్యర్ కన్న శ్రీవెంకటరామన్ మరింత సమర్థమైన రాష్ట్రపతిగా వ్యవహరించగలరనే అభిప్రాయాన్ని అధిక సంఖ్యాకులు వ్యక్తం చేశారు.

ఎవరు సమర్థమైన రాష్ట్రపతి కాగలరన్న ప్రశ్నకు సమాధానంగా 68.9 శాతం శ్రీ వెంకటరామన్‌ను 18.4 శాతం శ్రీ కృష్ణయ్యర్‌ను బలపరిచారు.

అన్ని ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి రాష్ట్రపతికి పూర్తిహక్కు అన్న విషయంపై రాష్ట్రపతి పదవికి యిప్పుడు జరుగుతున్న ఎన్నికలు ప్రజలలో అసాధారణ ఆసక్తిని రేకెత్తించాయి.

కలుషిత నీటివల్ల మృతులపై దర్యాప్తుకు కమిటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 6:

నగరంలోని చెర్లపేట రిజర్వాయర్ నుంచి సరఫరా జరిగిన కలుషితమైన నీటిని తాగి ముగ్గురు మరణించినట్లుగా వచ్చిన ఆరోపణపై దర్యాప్తు జరిపించేందుకు ప్రభుత్వం ముగ్గురు అధికారులతో ఒక కమిటిని నియమించింది.

ఈ కమిటికి పట్టణ నీటి సరఫరా డైరెక్టర్ శ్రీ బి. దాసం కమిటికి అధ్యక్షుడుగాను, ప్రజారోగ్యశాఖ డైరెక్టర్, వైద్యశాఖ డైరెక్టరు సభ్యులుగా ఉంటారు.

గృహ నిర్మాణం, పురపాలక శాఖ కార్యదర్శి శ్రీ అర్జునరావు సోమవారం నాడు విలేకరులకు ఈ సంగతి తెలిపారు. వాటర్‌వర్క్స్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంవల్ల ఈ సంఘటన జరిగిందా అనే విషయం కమిటి పర్యాప్తు జరిపి త్వరలో నివేదిక ఇస్తుందని చెప్పారు.

గోల్కొండ ప్రాంతంలో జరిగిన సంఘటన గురించి నగర వాటర్‌వర్క్స్ శాఖ అధికారులు వివరిస్తూ చెర్లపేట రిజర్వాయర్ నుంచి మహమ్మదీయలైన్స్ ప్రాంతానికి నీటి సరఫరాకు ఉద్దేశించిన పైపులద్వారా నీటి కాలుష్యం జరగలేదని చెప్పారు.

నాలుగవ తేదీ ఈ సంఘటన జరిగిన నట్లు సమాచారం అందిన తర్వాత 5వ తేదీ ఆ ప్రాంతానికి నీటి సరఫరా ఆపుచేసి ఇళ్లిల్లు తనిఖీచేసి ఒక ఇంట్లో వాటర్ కనెక్షన్‌పైపు పగిలి డ్రయినేజి పైపు నీటిలో కలిసిపోయినట్లు కనుగొన్నామని చెప్పాడు. సర్వే ఇంకా జరుగుతున్నదని ఆ ప్రాంతానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామనితెలిపాడు. తమకు అందిన సమాచారం ప్రకారం ఈ సంఘటనలో ఇద్దరు మరణించారని 34మంది ఆస్పత్రిలో చేరారనీ అన్నారు.

చెర్లపేటరిజర్వాయర్ నుంచి సుమారు 80వేల మంది జనాభా ఉండేప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతూంటగా కేవలం 800నుంచి వేయిమంది నివసించే మహమ్మదీయలైన్స్ ప్రాంతంలోనే ఈ సంఘటన జరిగిందని వివరించాడు.

చెర్లపేటరిజర్వాయర్‌నుంచి70 శాతం నీటిని సైనికులు నివసించే ప్రాంతాలకు సరఫరా చేస్తారని వారి నుంచి ఎటువంటి ఫిర్యాదులు రాలేదని తెలిపాడు.

రిజర్వాయర్‌లో అలం (క్లోరిన్) సరైన మొత్తంలో కలపలేదనే విమర్శ కూడా నిజంకాదని రిజర్వాయర్ మొదట్లోనే క్లోరిన్ సరైన మోతాదులో కలపలేదా అనే విషయం తనిఖీ చేస్తారని ఆ తర్వాత కొన్ని చివర ప్రాంతాలలో కూడా పరీక్ష జరుపుతామని చెప్పాడు.

ప్రతి సంవత్సరం జూన్ నుంచి ఆగస్టువరకు ఇటువంటి సంఘటనలు జరగడం మామూలేనని ఇటువంటి కాలుష్యం జరగకుండా తవ్విన గోతులు మూడ్చివేయడం తదితర చర్యలనుగురించి ప్రజలకు వివరిస్తూ ప్రకటనలు జారీ చేస్తున్నామని చెప్పాడు.

వాటర్ వర్క్స్ పైపుల రీసేజిని కనుక్కోడానికి ఒక డివిజన్‌ను,రీమోడలింగ్‌కు మరొక డివిజన్‌ను ఏర్పాటు చేశామని శ్రీ అర్జునరావు తెలిపాడు.

అయితే ప్రయివేటు కనెక్షన్లలోనే ఇబ్బంది వస్తున్నదని ఇంటియజమానులు తనిఖీచేసి పైపులకు నిర్ణీత కాలపరిమితి అయిపోయిన తర్వాత కొత్తపైపులను వేసుకోవడం అవసరమని చెప్పారు. ఈ విషయం ప్రజలకు వివరించేందుకు అధికారులు అన్నిపర్యాలు తీసుకుంటారని ఆయన అన్నారు.

డి. బి. ఆర్. మిల్లు పనిచేస్తుంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 6:

హైదరాబాదులోని డి.బి.ఆర్. మిల్లు 10వ తేదీన తిరిగి పనిచేయడం ప్రారంభిస్తుంది.

రాష్ట్ర కార్మికశాఖామంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి సమక్షంలో సోమవారం డి.బి.ఆర్. మిల్లు యాజమాన్యానికి, కార్మికసంఘ నాయకులకు మధ్య జరిగిన చర్చలలో డైయింగ్‌డిపార్టుమెంటు మినహా డి.బి.ఆర్. మిల్లును ఈ నెల 10నుండి తెరవడానికి ఒప్పందం కుదిరింది.

ఈ మిల్లులోని డైయింగ్ డిపార్టుమెంటును ఈ ఏడాది సెప్టెంబర్ 1వ తేదీ నుండి పునఃప్రారంభించడానికి యజమాన్యం అంగీకరించింది.

అంతేగాక ఒక్కొక్క కార్మికునికి రు. 200లు అడ్వాన్సు ఇచ్చి, ఆ మొత్తాన్ని రెండు వాయిదాలలో తిరిగి తీసుకోడానికి యజమాన్యం అంగీకరించింది.

ఈ మిల్లులో దాదాపు 800 కార్మికులు పనిచేస్తున్నారు.

శ్రీ ఇంద్రారెడ్డి నివాసంలో జరిగిన ఈ సమావేశానికి మిల్లు యజమాన్యం పక్షాన మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణంరాజు, కార్మికుల పక్షాన భారతీయ మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు, బి. జె. పి. శాసన సభ్యుడు శ్రీ బద్దం బాల్‌రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ లేబర్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ బాలయ్య, టి. ఎన్. టి. యు, సి. నాయకుడు శ్రీ పి. వాసుదేవ్, డి. బి. ఆర్. మిల్స్ కార్మిక సంఘ్ కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీ చంపతిరావు హాజరయ్యారు.

అటునుయ్యి, ఇటుగొయ్యి; కొరివితో తలగోక్కున్న కేంద్రం

న్యూఢిల్లీ, జులై 6:

ప్రభుత్వరంగ సంస్థల కార్మికులలో సంప్రదింపులుండా కార్యదర్శుల బృందం విడివిడి ఆధారంగా ప్రభుత్వం చేసిన ఒక నిర్ణయం పెద్ద ఎత్తున సమ్మెకు దారితీసేట్లుగా వుంది. ప్రభుత్వరంగ సంస్థలలో 20 లక్షలకు పైగా కార్మికులున్నారు.

ఈనెల 21 న ఒకరోజు సమ్మె చేయదలచినట్లు ప్రధాన ట్రేడ్‌యూనియన్లు 21 రోజుల ముందుగానే నోటీసు యిచ్చాయి. వాడ తమకు 20 శాతం తాత్కాలిక భృతి యివ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

అధికారులు, డైరెక్టర్లకు, చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లకు 20 నుండి 40 శాతం తాత్కాలిక భృతి యివ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం యితర కార్మికులకు కేవలం 20శాతం తాత్కాలిక భృతి కోరుకుండటంలో కారణలేని స్థితిలో పడింది. దీనికితోడు ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు ఎలాటి డిమాండ్ చేయకుండానే వారికి తాత్కాలిక భృతి మంజూరు చేశారు.

నాలుగవ వేతన సంఘ సిఫార్సుల ఆధారంగా డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ల వేతన శ్రేణి హెచ్చింపు, సవరణం నిమిత్తం ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయి. అయితే యీ ప్రతిపాదనలను నిష్కారణంగా కార్యదర్శుల సంఘం త్రోసిపుచ్చింది.

ప్రస్తుతం అమలులో వున్న పద్ధతి ప్రకారం వేతన సంఘ సిఫార్సులతో పాటు ప్రతి 12 ఏళ్ళకు ఒకసారి డైరెక్టర్లు, చీఫ్ ఎగ్జిక్యూటివ్‌ల వేతనాలను సవరిస్తున్నారు. సాధారణంగా 'షెడ్యూలు ఎ'కి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులకంటె రు.800 ఎక్కువ అందుకున్నారు. నాలుగు నెలలక్రితం యీ ప్రతిపాదనలేవచ్చాయి.

అయితే ఆ ప్రతిపాదనలను కార్యదర్శుల సంఘం త్రోసిపుచ్చింది. అంటే కాక ఆర్థిక వ్యవహారాలశాఖ సిఫార్సులపై ఆధారపడి అధికారులకు డైరెక్టర్లకు చీఫ్‌ఎగ్జిక్యూటివ్‌లకు 20నుండి 40శాతం తాత్కాలిక భృతి యివ్వాలనే కొత్త ప్రతిపాదన చేసింది.

"ఈ కొత్త ప్రతిపాదనలకు కారణం ఏమీ కనిపించటంలేదు. ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు నాలుగేళ్ల కాంట్రాక్టు ముగియగానే సంఘటనలు ప్రారంభమై వేతనసవరణ జరగవచ్చు వుంది. వేతన సవరణ ప్రతిపాదనను త్రోసిపుచ్చి, 20 శాతం తాత్కాలిక భృతి యిచ్చిన కార్యదర్శుల సంఘం ఆ శౌర్య పరిణామాలను గుర్తించలేదు" అని అధికార వర్గాలు అన్నాయి.

అంతకన్నా విచిత్రం ఏమిటంటే యీకొత్త ప్రతిపాదనను ఆమోదించిన కేంద్రమంత్రివర్గం యీ నిర్ణయం వల్ల తలెత్తే రాజకీయ పరిణామాలను గమనించక పోవటం!

అయితే యీ మధ్యనే ప్రభుత్వానికి తన పొరపాటు తెలిసివచ్చింది. ఇటీవల కేంద్ర కార్మిక సహాయ మంత్రి శ్రీసంగ్మా ఏర్పాటుచేసిన సమావేశంలో కొందరు కేంద్ర మంత్రులు అవి కాదుండు 20 శాతం తాత్కాలిక భృతి యిచ్చిన తరువాత అంతే తాత్కాలిక భృతిని కార్మికులకు నిరాకరించటం అసాధ్యమని అభిప్రాయపడ్డారు.

అయితే కార్మికుల కన్నా అధికారుల జీతంలో కోత ఎక్కువ తనుక వారికి ఎక్కువ తాత్కాలిక భృతి యివ్వటం సమంజసమని ప్రభుత్వం భావిస్తోంది. దీనికితోడు ప్రస్తుతంఅమల్లో వున్న కడుపుభత్యం స్థిరీకరణ విధానం అధికారులకన్నా నెలకు రు1000 సంపాదించుకునే కార్మికులకే అనుకూలంగా వుందని అధికార వర్గాల భావన.

ఉదాహరణకు నెలకు రు500 మూల వేతనం పొందే కార్మికుడు నెలకు రు 800 కడుపు భత్యం పొందుతున్నాడు. నెలకు రు 5000 మూల వేతనం పొందుతున్న చీఫ్ ఎగ్జిక్యూటివ్ కూడా అదే కడుపు భత్యం పొందుతున్నాడు. నాలుగేళ్ల క్రితం చీఫ్ ఎగ్జిక్యూటివ్ మొత్తం వేతనంలో పదోవంతువుండే కార్మికుడి వేతనం యిప్పుడు రు1300 అయితే చీఫ్ ఎగ్జిక్యూటివ్ వేతనం రు5800. అంటేయిప్పుడు కార్మికుని వేతనం, చీఫ్ కార్మికుని ఎగ్జిక్యూటివ్ వేతనంలో అయిదవవంతుకు చేరింది.

"చీఫ్ ఎగ్జిక్యూటివ్ వేతనానికి, కార్మికుని వేతనానికి, ఇంత తక్కువ తేడా వుండటం రహస్యి. పైనాంచుండి సోషలిస్టు దేశాలలో మాత్రమే. లేకపోతే మనదే గొప్ప సోషలిస్టు దేశమన్న మాట" అని కొందరు అధికారులు వ్యాఖ్యానించారు.

ఇదిలావుండగా ట్రేడ్‌యూనియన్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో సమాన కడుపు భత్యం డిమాండ్ చేస్తున్నాయని వారు అంటున్నారు. నాలుగవ వేతనసంఘ సిఫార్సులం ప్రకారం నెలకు రు.3500 వేతనం పరకూ సూటికి నూరు శాతం "కడుపు భత్యం స్థిరీకరణ" అమలులో వుంది, ఈ పరిస్థితిలో "యీ ట్రేడ్‌యూనియన్లు కార్మికుల ప్రయోజనం కోసం పాటుపడుతున్నాయా లేక అధికారవర్గ ప్రయోజనాలకు కృషి చేస్తున్నాయా?" అని వారు ప్రశ్నిస్తున్నారు.

వీరి వాదన ప్రకారం ప్రభుత్వ రంగసంస్థలలో కార్మికుని రు. 1000 కన్నా తక్కువ మూల వేతనం వుండగా వారికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిలో సమాన కడుపు భత్యం ఎలా డిమాండ్ చేస్తున్నాడు. అనేది ప్రశ్న.

ప్రస్తుతం పాయింట్‌కు రు. 1.25 వంతున కడుపు భత్యం యిచ్చే విధానం కార్మికులకు అనుకూలంగా వుంది కానీ అధికారులకు కాదని వీరి అభిప్రాయం. వీరి తక్కువ ప్రకారం నెలకు రు. 1000 వేతనం పొందుతున్న పారిశ్రామిక కార్మికులకు సూటికి నూరు శాతం ధరల పెరుగుదల పరిహారం లభిస్తోంది. అయితే రు. 2000 సంపాదించే అధికారికి కేవలం 50 శాతమే పరిహారం ముడుతోంది.

ప్రభుత్వ రంగ సంస్థల కార్మికులు కోరుతున్న 20శాతం తాత్కాలిక భృతిని ఆమోదించే పక్షంలో ఏడాదికి రు. 1200కోట్ల అదనపు భారం పడుతుంది. ఇంతకీ 1986-87లో ప్రభుత్వ రంగసంస్థల లాభాలు రు 2000 కోట్లు మాత్రమే. అయితే ప్రభుత్వం యీ కార్మికులకు యివ్వటానికి సిద్ధంగా వున్న 10 శాతం తాత్కాలికభృతి వంతున అదనపుభారం రు 600 కోట్లు మాత్రమే అవుతుంది. ఇది ప్రభుత్వానికి అంత ఎక్కువ భారం కాదోదు కూడా.

ప్రభుత్వరంగ సంస్థలు సాధించిన అదనపు వనరుల ఉత్పాదన కార్మికులు కోరుతున్న 20 శాతం తాత్కాలిక భృతికే వ్యయమైపోతే ప్రభుత్వరంగ సంస్థలనుండి రు. 42000 కోట్లు సాధించాలనే ఏడవ ప్రణాళిక లక్ష్యం మట్టి కొట్టుకుపోతుంది.

"వీటన్నిటి మింటి ఒక్కసారి 20 శాతం తాత్కాలిక భృతిని నిర్ధారిస్తే అది వేతన నిర్ధారణ నాలుగేళ్ల క్రితం నిర్ధారించిన వేతనాల కన్నా 40 శాతం అధికం అవుతుంది. అలా 40 శాతం పెరుగుదలను అంగీకరిస్తే ప్రభుత్వ రంగ సంస్థలు ఆర్థిక మాంద్యానికిలోనై బడ్జెటునుండి సహాయం పొందవలసి వస్తుంది. ఏడవ ప్రణాళికకు అదనపు వనరులు అందించటం పోయి ఆ ప్రణాళిక కేటాయింపులపై ప్రభుత్వ రంగం తన మనుగడకోసం ఆధారపడవలసివస్తుంది" అని అధికార వర్గాలు అభిప్రాయపడుతున్నారు.



ప్రొద్దుటూరులోని రాయలసీమ వ్యాయామ కళాశాలలో యోగాసన శిక్షణ శిబిరం ప్రారంభించిన కడప రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ శ్రీ రామస్వామిరెడ్డి. వేదికపై కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పరమేశ్వర రామ్ ఉన్నారు.

వ్యాయామ కళాశాలలో యోగాసన శిక్షణ

ప్రొద్దుటూరు జులై 6:

ప్రొద్దుటూరులోని రాయలసీమ కాలేజీ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వారు ఫిజికల్ ఎడ్యుకేషన్ తోపాటు యోగాసనములను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశానికి కడపజిల్లా పాఠశాలల జాయింట్ డైరెక్టర్ శ్రీ రామస్వామి రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

కాలేజీ ప్రిన్సిపాల్ డా. పరమేశ్వర రామ్ భారతీయ వ్యాయామ కళలో యోగాసనం గురించి వాటి ప్రాముఖ్యాన్ని గురించి తెలియ జేశారు. విద్యార్థుల మానసిక మేధాసంపత్తిని యోగాసనములు విస్తృత పరుస్తాయనీ అంతరిక్షములో పయనించేవారు యోగాసనాలు వేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని ఈ యోగాసనాలు పూర్తి భారతీయ పద్ధతికి చెందినవనీ అయన తెలిపారు.

ముఖ్య అతిథి శ్రీ రామస్వామిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో డ్రిల్ టీచర్లు హెడ్మాస్టర్లకు తలనొప్పిగా పరిణమిస్తున్నట్లు తెలియ వచ్చిందనీ వీరికి కావలసినంత పని లేక పోవడమే కారణము కావచ్చునని చెబుతూ ప్రభుత్వము ప్రస్తుత విద్యా సంవత్సరము లో 6, 7 తరగతులలో యోగాసనాలు ప్రవేశ పెట్టనున్నట్లు తెలియజేశారు. అభ్యుదయ పాఠశాలల్లో 'యోగవిద్య' ప్రవేశపెట్టారనీ, ఈ సంవత్సరమునుండి అన్ని స్కూళ్లలో ప్రవేశపెట్టనున్నట్లు అయన వివరించాడు.

మన దేశంలో 'డ్రిల్' టీచర్లను, ప్రజలు లేదా విద్యార్థుల తల్లిదండ్రులు సరిగా గుర్తించడము లేదంటూ, అన్ని పబ్లిక్షులకు 'ఇన్‌స్పెక్షన్' వుండగా, 'డ్రిల్'కు అది లేకపోవడంచేత, దాని కింత ప్రాముఖ్యత లేదన్న భావమైయుండవచ్చునని అయన చెప్పాడు. రాయలసీమ ఫిజికల్ యెడ్యుకేషన్ వారికి కోనియాడాడు. శ్రీ సుబ్రహ్మణ్యం వందన సమర్పణతో సభ ముగిసింది. (కం)

రాజీవ్ ప్రవర్తన అనుమానాస్పదం: నంబూద్రిపాద్

భువనేశ్వర్, జులై 6:

బోఫోర్స్‌వ్యవహారాన్ని పార్లమెంటరీ దర్యాప్తునుండి తప్పించటానికి ప్రధాని చేస్తున్న ప్రయత్నాలవల్ల అయనకు ఈ వ్యవహారంలో సంబంధం వుందనే అనుమానం ఏర్పడుతోందని సి.పి.ఎం. ప్రధానకార్యదర్శి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ అన్నారు.

పార్లమెంటరీ దర్యాప్తు సంఘ పరిశీలనాంశాలలో ఫెయిర్‌ఫాక్స్, జలాంతర్గాముల వ్యవహారాలను చేర్చటానికి ప్రధాని అంగీకరించకపోవటం వల్ల యీ అనుమానం మరింత బలపడుతోందని అయన అన్నారు.

పూర్వ ప్రధాన మంత్రులెవరూ ఇంతగా అనుమానానికి గురికాలేదని, శ్రీ రాజీవ్‌కు 'సాధారణ రాజకీయ ఇంగిత జ్ఞానం' వుండే అవధని నుండి వైదొలగి వుండేవారని శ్రీ నంబూద్రి పాద్ అన్నారు.

సామ్రాజ్యవాద దేశమైన అమెరికా భారత్‌లోసహా అనేక దేశాలను, చివరకు వీటన్నిటి నోపోలిస్టు దేశాలనుకూడా అవ్యవస్థితం చేయటానికి ప్రయత్నిస్తుందని శ్రీ నంబూద్రిప్రసాద్ ఆరోపించాడు అటువంటి కుటిలయత్నానికి శ్రీ రాజీవ్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రణాళికలు దేశీయ వ్యతిరేక విధానాలు తోడ్పడుతున్నాయని అయన విమర్శించాడు.

కాంగ్రెస్ (ఐ) ప్రచారం చేస్తున్నట్లు గా శ్రీ రాజీవ్ ను అవ్యవస్థకు గురిచేసే ప్రయత్నాలు దేశాన్నే అవ్యవస్థపాలు చేస్తాయని తాను భావించటంలేదని అయన అన్నారు.

మరి శ్రీ రాజీవ్‌కు ప్రత్యామ్నాయం ఉందా అని ప్రశ్నించగా "కనీసం నేను ఆయనకు ప్రత్యామ్నాయం కను" అని శ్రీ నంబూద్రిపాద్ చమత్కరించాడు.

భారత్‌లోని ప్రస్తుత రాజకీయకక్షల పరిస్థితి త్వరలోనే తొలగిపోతుందని రష్యా నాయకుడు శ్రీ మైఖేల్ గోర్బచేవ్ చేసిన వ్యాఖ్యను ప్రస్తావించగా రష్యా నాయకులు భారత్‌లోని అంతరంగికకక్షలు కార్యకలాపాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు వారి సాహిత్యం ద్వారా తనకు అవగతమైందని శ్రీ నంబూద్రిపాద్ అన్నాడు "భారత్ సామ్రాజ్యవాద శక్తుల పట్ల దృఢ వైఖరితో నిలవాలనే రష్యా పార్టీ నాయకులు కోరుకున్నారని" అయన చెప్పాడు.

కాంగ్రెస్(ఐ) లోని అంతరంగిక కలహాలు దుష్ఫలితాలు పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం పూర్తిగా మాయమైపోయిందని వ్యవస్థాగత ఎన్నికలను నిర్వహించటంపట్ల తిరస్కరణలో ఆ పార్టీ అప్రజాస్వామిక వైఖరి పూర్తిగా అయటపడిందని శ్రీ నంబూద్రిపాద్ విమర్శించాడు.

ఒకే వ్యక్తి పార్టీ అధ్యక్షునిగా, ప్రధాన మంత్రిగా రెండు పదవులు నిర్వహించటం ఆ పార్టీ బలాన్ని సూచించకపోగా ఆ పార్టీ ఎంత సంక్షోభంలో చిక్కుకొని వుందో బయటపడుతోందని శ్రీ నంబూద్రిపాద్ వ్యాఖ్యానించాడు.

మీరట్ బాధితులకు సాయం

లక్నో, జులై 6:

మీరట్‌లో ఇటీవల జరిగిన మత కల్లోలాల సందర్భంగా కిందటి నెలా ఖడు వరకు 2300 మంది దాడులకు రు98.74లక్షలమేరకుఆర్థికసహాయాన్ని అందచేసినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలియ చేసింది.

వి.పి. సింగ్ 31న రాక

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6

మాజీ రక్షణశాఖమంత్రి శ్రీవిశ్వనాథ ప్రతాప్‌సింగ్ ఈ నెల 31న హైదరాబాదుకు వస్తాడు.

నగరంలోని రాజస్థానీ పట్టణప్రముల సంఘం ఆహ్వానం మేరకు వస్తున్న శ్రీ వి. పి. సింగ్ శ్రీ రామకృష్ణ డూడ్ నాల్గవ స్మారకోపన్యాసం చేస్తాడు.

ఈనెల 7వతేదీన నగరానికి రావాల్సి వున్న శ్రీసింగ్ రాష్ట్రపతి ఎన్నిక కారణంగా తన పర్యటనను వాయిదా వేసుకున్నాడు.

అలయాలపై బాంబు దాడులు : కంచి పీఠాధిపతి ఖండన

తిరుత్తని, జూలై 6:

శ్రీలంక సైన్యం జాఫ్నాలో హిందూ దేవాలయాలపై బాంబుదాడులు జరపడాన్ని కంచిరామకోటి పీఠాధిపతి శంకరాచార్య శ్రీ జయేంద్ర సరస్వతి నిరసించాడు.

విలేఖరులతో మాట్లాడుతూ ఆలయాలలో తమిళ పుష్పాదులు ఆశ్రయం పొందుతున్న కారణంగా దాడులు జరిపామని శ్రీలంక సైన్యం తనచర్యను సమర్థించుకున్నా, అది తీవ్రంగా "ఖండించదగిన" విషయంగా పేర్కొన్నాడు.

శ్రీలంక ప్రభుత్వం మతోన్మాదం, తమిళుల పూచకోత యిప్పటి శ్రీలంక పరిస్థితికే మూలకారణంగా తెలిపాడు.

సోవియట్ హాజరయితే సమస్యలెదురవుతాయి

అమ్మాన్, జులై 6:

అంతర్జాతీయ మధ్య ప్రాచ్య మహాసదరుకు సోవియట్‌యూనియన్ హాజరు కావటం వల్ల సమస్యలు ఉత్పన్నం కాగలవని ఇర్కడ24గంటల పర్యటన నిమిత్తం వచ్చిన ఫ్రెంచి విదేశాంగ మంత్రి శ్రీ జీన్ బెర్నార్డ్ రైమండ్ చెప్పారు.

ఈ కాంత్రి మహాసదరుకు సోవియట్ హాజరు కావటం పై ఇజ్రాయిల్ చాలా ఆందోళన వెలిబుచ్చిందని అయన తెలిపాడు.

మత్స్యకారులకు హామీ

హైదరాబాద్, జులై 6:

ఆంధ్ర ప్రదేశ్ మత్స్యపారిశ్రామికుల సహకార సంఘాల సంక్షేమ సమాఖ్య సమస్యలను, ముఖ్యమంత్రితో మాట్లాడి త్వరలో పరిష్కారం చేయించగలమని శ్రీ చంద్రబాబు నాయుడు, మంత్రి శ్రీ ఇంద్రారెడ్డి సమాఖ్య ప్రతినిధులకు హామీ యిచ్చారు.

40 లక్షల పేదమత్స్యకారుడు జీవనోపాధి దృష్టిలో శెట్టిపాలెం, వారిసహకార సంఘాలకు చెరువులు, కుంటలు 10 సంవత్సరాలకు లీజుకు యివ్వాలని కోరుతూ సమాఖ్యసభ్యుడు శ్రీరంగయ్య ఆమరణ నిరాహారదీక్ష జరుపుతున్నాడు.

మెడికల్ ఎగ్జిబిషన్

హైదరాబాద్, జులై 6:

వర్షం కురుస్తున్నా 40కి పైగా స్కూళ్ళ విద్యార్థినీవిద్యార్థులు, 8300 మంది యితరులు మెడెక్స్-87 మెడికల్ ఎగ్జిబిషన్‌ను సందర్శించారు.

7వతేదీన డా. సోమరాజు 'గుండె పోటు' గురించి ప్రసంగిస్తాడు. 7న క్విజ్ ఫైనల్స్, 8న యితర ఫైనల్ పోటీలు జరుగుతాయి. ఇక రెండు రోజులే ఎగ్జిబిషన్.

జిల్లా సహకార బాంకు చైర్మన్ పదవి తెలుగుదేశానికే

కర్నూలు, జూలై 6:

జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ పదవికి అల్లగడ్డ వాస్తవ్యుడు శ్రీ భూమా శేఖర్‌రెడ్డి నామినేషను చేశారు.

ఈ బ్యాంకు డైరెక్టర్లుగా 24 మంది తెలుగుదేశం అభ్యర్థులు, పది మంది కాంగ్రెస్‌వాదులు గెలిచారు. ఈ కారణంగా తెలుగుదేశం అభ్యర్థి శ్రీ శేఖర్‌రెడ్డి చైర్మన్‌గా ఎన్నిక కావడం ఖాయమని అన్ని వర్గాలవారూ భావిస్తున్నారు. (వి)

పోస్టల్ సిబ్బంది సమ్మె సన్నాహం

కడప, జులై 6:

జాతీయ స్థాయిలో పోస్టల్ ఉద్యోగులు ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు తలపెట్టిన సమ్మెకు సన్నాహ సూచకంగా, కడప పోస్టల్ ఉద్యోగులు స్థానిక హెడ్ పోస్టాఫీసు ఎదుట ప్రదర్శనలు, బహిరంగసభ నిర్వహించారు. కడప సర్కిల్ యాక్షన్ కమిటీ జాయింట్ కౌన్సిల్ సభ్యులు ప్రసంగించారు.

జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్, కడప శాఖకు కన్వీనర్‌గా శ్రీ ఎ. సుబ్బరామయ్యను, సభ్యులుగా శ్రీ హాజీమహమ్మద్‌ఇబ్రహీం, శ్రీ సి. హెచ్. రామారావు, శ్రీ ఎం. సుబ్బారావు, శ్రీ బి.ఎన్. సింగ్, శ్రీ బిబిఎస్ శంకరయ్యలను నియమించామని డివిజనల్ కన్వీనర్ శ్రీ కె. భానుదేవరెడ్డి తెలిపాడు.

టీచర్ల ధర్నా

రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపు మేరకు కడప జిల్లా శాఖ ఉపాధ్యాయులు జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారని జిల్లా కార్యదర్శి శ్రీఎన్.జె. విలియమ్స్ తెలిపారు. జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ భానిం సాహెబ్, ప్రొద్దుటూరు శాఖ అధ్యక్షుడు శ్రీ లతీఫ్ ధర్నాకు నాయకత్వం వహించారు.

ప్రస్తుతం విద్యాశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

కడప రేడియో స్టేషన్ అభివృద్ధికి వినతి

కడప రేడియో స్టేషనను అభివృద్ధి పరచడంలో కేంద్ర ప్రభుత్వం అలసత్వధోరణికి నిరసనగా స్థానిక సేవా సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి నాయకత్వంలో సమితి సభ్యులు మునిసిపల్ కౌన్సిలర్లు, నగర ప్రముఖులు కడప రేడియో కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. రేడియో కేంద్రానికి అధిక నిధులు మంజూరు చేసి, కొత్తగా నిర్మించిన స్టుడియో భవనంలో ఎయిర్ కండిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

స్టూడియోను అద్దె భవనంలో నిర్వహించడం వలన నిధులు దుర్వినియోగ మవుతున్నాయని వారు విమర్శించారు. తదుపరి రేడియో స్టేషను అధికారులకు వినతి పత్రం సమర్పించారు. (ఆ)

సంఘాలు-ఎన్నికలు

యువ కవితా సమితి, ప్రొద్దుటూరు

కార్యవర్గం

అధ్యక్షుడు : ఆర్. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు : ఎన్. రాజన్న, కార్యదర్శి : జింకా సుబ్రహ్మణ్యం : కోశాధికారి : ఎస్.హెచ్. మాబుసీరా, కార్యవర్గ సభ్యులు దండే శేషవరాయుడు చిర్రెడ్డి చెన్నారెడ్డి, బి. వెంకటసుబ్బయ్య (శ్రీదత్త) శ్రీమతి బి.సుధారాణి, శ్రీమతి జి. సుశీల.

అరెస్టులు, తప్పుడు కేసులు: జానారెడ్డి ఒత్తిడి

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు జరిగిన ఎన్నికలలో అధికారపార్టీ అనేక అక్రమాలకు పాల్పడిందని కాంగ్రెస్ మాజీ శాసనసభ్యుడు శ్రీ ఏ. గోవర్ధనరెడ్డి ఆరోపించారు.

ఈ ప్రభుత్వ హయాంలో ఎన్నికలు సక్రమంగా జరుగుతాయనే నమ్మకం ప్రజలకు పోయిందని అయన అన్నాడు.

సహకార సంఘాల ఎన్నికలలో పార్టీనే ఓటర్లకు దాదాపు 70 శాతం మందికే పోటీలలో గూడిన గుర్తింపు కార్డులు ఇచ్చారనీ, తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా అందే 15శాతం మందికి అసలు కార్డులే ఇవ్వలేదని శ్రీగోవర్ధన రెడ్డి సోమవారం పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు, నల్గొండ జిల్లాలోని చింతపల్లి, పుర్మల్లి, పుట్రిగూడా కొలపల్లి సహకార సంఘాల ఎన్నికలలో అధికారపార్టీవారు అవలంబించిన అక్రమాలను, ప్రతిపక్షం కార్యకర్తలపై వారు జరిపిన కక్షసాధింపు చర్యలను వివరించారు.

అధికారపార్టీ అనేక అక్రమాలకు పాల్పడినా నల్గొండ జిల్లాలో తెలుగుదేశం పార్టీకి 85, కాంగ్రెస్ పార్టీకి 78 సంఘాలు వచ్చాయని అయన చెప్పాడు

ఎన్నికలు అయిన తర్వాత కూడా ఆ జిల్లా మంత్రి శ్రీ కె. జానారెడ్డి, పార్లమెంటు సభ్యుడు శ్రీ రామమూర్తి కార్యకర్తలను అరెస్టు చేసి, తప్పుడు కేసులు బనాయించవలసిందిగా పోలీసులపై వొత్తిడి చేస్తున్నట్లు శ్రీ రెడ్డి ఆరోపించాడు.

వంటూరులో తెలుగుదేశం గూండాలు తప్పుతాగి కాంగ్రెస్ వారిపై ఇనుప చువ్వలు, సైకిల్‌చైన్లతో దాడిచేయగా వంటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీ ప్రభుదాస్ ప్రభృతులు తీవ్రంగా గాయపడ్డారని అయన చెప్పాడు.

రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తుంటే సహాయ కార్యక్రమాలు చేపట్టబుంటా అదే పనిగా ఎన్నికలు జరుపుతూ ప్రభుత్వం ప్రజల దృష్టిని మరుస్తోందని అయన విమర్శించాడు.

సహకార ఎన్నికల వల్ల ప్రధాన కాంగ్రెస్ గానీ, కొన్ని జిల్లాకాంగ్రెస్ సంఘాలుగానీ ఎటువంటి ఆసక్తి కనబరచలేదని శ్రీరెడ్డి ఆరోపించాడు. కాంగ్రెస్ కార్యకర్తలే ప్రతిష్టకు పాటుపడి ఈ ఎన్నికలలో పోటీచేసి తెలుగుదేశం అభ్యర్థులను ఓడించారని అయన అన్నాడు.

విదేశీ పర్యాటకులకు "పేయింగ్ గెస్ట్" పద్ధతి

హైదరాబాద్, జులై 6:

రాజధానినగరం, విజయవాడ, విశాఖ నగరాలు సందర్శించే విహార యాత్రికులకు యిళ్ళల్లో పాడుగు యింట్లలో డబ్బు చెల్లించే పద్ధతిపై అతిథులుగా వుండడానికి వీలుగా పర్యాటక అభివృద్ధి సంస్థ ఒక పథకం రూపొందిస్తున్నది. స్వంత యిండ్లో వుంటున్నామనే భావం వారిలో కలిగించటం యీ పథకం లక్ష్యం.

పర్యాటకుల సంఖ్య పెరుగుతోందని, కాని వసతులు, హంగులు వారికి సమకూర్చలేక పోవడంవలన ప్రజల సహకారం కోరవలసి వస్తోందని ఎ.పి.టి.డి.సి. అసిస్టెంటు మేనేజరు శ్రీ సుదర్శన్‌పటేల్ చెప్పారు. పైగా, సుహృద్భావం ప్రాతిపదికగా టూరిజం అభివృద్ధి అయ్యేట్లు చూడడమేగాక విదేశీ పర్యాటకులకు భారతీయులు యింట్లలోవుంటూ వారి జీవన విధానాలు ఆచారాలు గురించి అవగాహన చేసుకునేందుకు యిది ఒక అవకాశం యిస్తుందని సూచించారు.

డబ్బు చెల్లించే అతిథులుగా గాని, వుచితంగాగాని ఆశ్రయం యిస్తామని రామకృష్ణ మఠం ముందుకు వచ్చింది. మేము పత్రికలలో యిచ్చిన ప్రకటనలు చూసి వారు సహకారం అందిస్తామన్నారు సైట్‌సీయింగ్, విమానాశ్రయం వద్ద టూరిస్టులకు హోటల్‌సౌకర్యాలు, అతిథులుగా వుండడానికి ఏర్పాట్లు గురించిన సమాచారం అందజేస్తాం.

స్థానికుల సత్కారాలకు అంగీకారం తెలుపడంతోపాటు అంతా సాఫీగా జరగడానికి తగు ఏర్పాట్లు చేయిస్తాం, సంతోషిస్తాం. 1980లో యిలాంటి పథకం గురించి ప్రయత్నించాం. కాని చాలినంత సంఖ్యలో టూరిస్టులు రాక పోవడం వలన యీ ప్రతిపాదన అచరణ పోందలేదు" అని శ్రీ పటేల్ వివరించాడు.

నిధులు మంజూరైనా పనులు ప్రారంభించలేదు

వైల్యేకోడూరు, జులై 6:

వైల్యేకోడూరు పరిసర ప్రాంతాలలో వర్షాలు లేక చాలా బావులు ఎండిపోయాయి. బోర్లలో నీటిమట్టం చాలా లోతుకు పోయిందని, చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాలలో 90శాతంబావులు నీరు లేక ఎండిపోయాయని కోడూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ జక్కాల వంగల్‌రాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

కరువుకు నెలవైన జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించక పోవడం, కేవలం ఆరు హార్వుపు సమితులను మాత్రమే డ్రాట్ పథకము క్రింద కరువు ప్రాంతాలుగా ప్రకటించి మిగిలిన సమితులను వదలి వేయటం దురదృష్టకరమని అయన అన్నారు.

కరువు నిధులు జిల్లాకు మంజూరు కానందున క్రొత్తగా బోర్లు వేయడం, గ్రామీణ వైద్యకూలీలకు పనులు కల్పించలేదని ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభమైనప్పటికీ బావుల్లో బోర్లు పథకం కింద పడిందని హరిజన లద్దిదారులు నుండికూడా మిగులు ధనాన్ని పనులు చేయడం విచారకరమని హరిజనేతరులకు బావుల్లో బోర్లు పథకాన్ని నిలుపుదలచేయటం వల్ల బావుల క్రింద ఆధారపడినటువంటి వైశాంగం చాలా ఇబ్బందులనెదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని అయన ఆవేదన వ్యక్తం చేశారు.

గత సంవత్సరం మంజూరయిన గ్రామీణ, రహదారి పనులు ఇంతవరకు ప్రారంభించనందువల్ల కె.ఆర్. కండ్రిక రోడ్డు, వెంకటరెడ్డిపల్లె రోడ్డు పి.వి.ఆర్. కండ్రిక రోడ్డు, నిధులు మంజూరయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంవల్ల పనులు ప్రారంభించక పోవడాన్ని అయన గుర్తు చేశారు.

కోడూరు నుండి రెడ్డివారి పల్లెకు రహదారి మధ్య గుంజనదికి వంతెన నిర్మించుటకు నిధులు మంజూరైనప్పటికీ టెండర్లు పిలిచి పనులు ప్రారంభించకపోవటం విచారకరమని వెంటనే వంతెన నిర్మాణం చేపట్టేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అయన తెల్పాడు.

క్రొత్తగా రోడ్లు సర్వేజరిపి గ్రామీణ కార్మికులకు పనులు కల్పించుటకుగాను దేశెట్టిపల్లెరోడ్డు, ఉడుమవారిపల్లె రోడ్డు కిచ్చమ్మ అగ్రహారం రోడ్డు లాంటి పనులను చేపట్టి గ్రామీణ కార్మికులకు పనులు కల్పించాలని అయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పంచాయతీరాజ్ ఆధీనంలోకల కుంటలు వెంటనే పూర్తిచేయవలసిన అవసరకత ఎంతయినా ఉందని కడుపు పనులు కల్పించని పక్షంలో గ్రామీణ వ్యవసాయ కూలీలు పనిపోయే పరిస్థితి ఏర్పడగలదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించి, కడుపు నిధులు విడుదలచేసి, గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం, బావుల్లో బోర్లు గ్రామీణ కూలీలకు పనులు కల్పించాలని అయన ప్రభుత్వాన్ని కోరాడు.

జంటనగరాలకు రు. 135 కోట్లు ప్రపంచబాంకు సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6:

జంటనగరాలలో మంచినీరు, డ్రయినేజి సరఫరా, అధునీకరణ పథకాలకు సింగాపూ ప్రాజెక్టుకు, ప్రపంచ బాంక్

సెలక్షన్ కమిటీ అధ్యక్షునిగా కలెక్టర్లనే నియమించాలి

రైల్వేకోడూరు, జులై 6:

జిల్లా సెలక్షన్ కమిటీ అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్లను తొలగించి ప్రజా పరిషత్ అధ్యక్షులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దురదృష్టకరమని కోడూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ బత్యాల చంగల్ రాయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల నియామకపు కమిటీలలో రాజకీయ నాయకుల ప్రమేయం ఉండుటవలనరాజకీయపార్టీల కార్యకర్తలు, అనుచరులు ఉద్యోగాలు పొంది వ్యవస్థనే భ్రష్టు పట్టించే పరిస్థితులు ఏర్పడతాయని, రాష్ట్ర హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలని, జిల్లాలో స్పెషల్ టీచర్ల నియామకం ఇందుకు ఉదాహరణని ఆయన తెలిపారు.

కడప జిల్లాలో స్పెషల్ టీచర్ల ఎన్నికలసంఘంలోగల సభ్యులప్రాంతాల నుండే స్పెషల్‌టీచర్లు ఎన్నుకోబడి కడపజిల్లాకంతటికీ పంపడమైనదని కూడా ఆయన తెలిపాడు.

ఉద్యోగులపై స్వార్థ రాజకీయుల ప్రభావముండినా అది రాష్ట్ర ప్రభుత్వ పురోగమనాన్ని అడ్డుచేసినట్లుగా భావించవలసి ఉండునని, ఉద్యోగ నియామకాలలో రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పును గౌరవించి జిల్లా సెలక్షన్‌కమిటీలలో రాజకీయ నాయకులను తొలగించి అధికారులను నియమించవలసినదిగా శ్రీ చంగల్‌రాయులు రాష్ట్రప్రభుత్వమునకు విజ్ఞప్తి చేశారు. అట్లులేనిపక్షంలో తిరిగి హైకోర్టుకు వెళ్ళవలసి వస్తుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

నిర్మాణంలో జాప్యం

అవినీతి నిర్లక్ష్యానికి బలైన వాగేటి కోన, గొట్టి మానుకోన చాకలిరేవు కోన ప్రాజెక్టుల పునర్నిర్మాణంలో తీవ్రజాప్యం జరుగుతున్నదని కోడూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ బత్యాల చంగల్‌రాయులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

కాంట్రాక్టర్లు పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నా అధికారుల నిర్లక్ష్యతవల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని రాజంపేట, రామచంద్రాపురం చెరువుల నిర్మాణంలో అవకతవకలు ఏర్పడ్డాయని వీటిని పరిశీలించేందుకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును నియమించాలని ఆయన కోరారు. ఇప్పటికే వీటి నిర్మాణానికు కోట్లాది రూపాయలు వెచ్చించారని వీటివల్ల పొందగలిగే ప్రయోజనం దగ్గరలోలేదని ఆయన విమర్శించాడు.

ఈ చెరువుల నిర్మాణం త్వరితంగా పూర్తి అయితే చుట్టుప్రక్కల గ్రామాలలోని ప్రజలకు త్రాగు నీటి సమస్య కూడా, కొంతవరకు పరిష్కారం కాగలదని ఆయన అన్నారు.

పోలీసు బలగం పెంచాలి

రైల్వే కోడూరులో 25 వేలకుపైగా జనాభా వున్నాడు. ఈ నియోజక వర్గంలో దాదాపు 30కి పైగా గ్రామ పంచాయతీలు, మరో 150 చిన్నచిన్న పల్లెలు ఉన్నాయి, జనాభా ఇక్కడ దినదినాభి వృద్ధి చెందుతున్న దృష్ట్యా దొంగతనాలు, దోపిడీలు, హత్యలు, రాజకీయ మరణాలు తగాదాలు ఎక్కువ అవుతున్నా, ఇక్కడ వున్న పోలీసు బలగం చాలడంలేదు. కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిని సర్కిల్ స్థాయికి పెంచి ఇక్కడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను ఏర్పరచాలని పలువురు స్థానికులు కోరారు.

ఏజెంట్లు కావలెను

1988 బొమ్మల క్యాలెండర్లు, ఆఫీసు క్యాలెండర్లు,కీచెయిన్ల అర్డర్లుతీగలఏజెంట్లు కావలెను. హెచ్చు కమీషన్, బోనస్.

SURESH CALENDARS,
P.B.No.230,Sivakasi-626123

మధుమేహ (DIABETES) రోగులకు వరప్రసాదము!

మధుమేహం వలన ఉత్పన్నమయ్యే అమితమైన దప్పిక, మూత్రము, తీపనం, అలసట, నిద్రపట్టక పోవుట శరీరంలో వాపు లైంగికమైన బలహీనత రోజారోజుకు మామూలు ఆరోగ్యపరిస్థితి క్షీణించి వంతి లక్షలాదిమంది జీవితాలను వంశపారంపర్యంగా వస్తువో శ్రీహకీమ్ ఎస్. ఎం. ఖాద్రి తొలగింపగలదు. ఈ చికిత్సవలన రోగి అంపాటుగా మందులు వాడకం నుండి విముక్తి పొందును. తాను పోగొట్టుకున్న బలాన్ని వైతన్యశక్తిని తిరిగి పొందగలుగుతారు.

డయబెటిస్ క్లినిక్: రైల్వేస్టేషన్ ఎదుట, యాకుత్‌పుర, హైద్రాబాదు-23. ఉ. 9 గం. నుండి 12 గం., సా. 4 నుండి 6 గం. వరకు ఫోన్స్ క్లినిక్ : 525740, ఇల్లు : 41085, శుక్రవారం సెలవు

KHAN & SONS

అడవుల పెంపకం

రాజంపేట, జులై 6:

సామాజిక అడవుల పెంపకం పథకం క్రింద నందలూరు మండలంలో 88మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి సు.250 చొప్పునమంజూరైనదని నందలూరు మండల అభివృద్ధి అధికారి శ్రీరామమూర్తి తెలిపారు. కొమ్మూరు,ఎర్రబొడవుపల్లి లంగుబూరు గ్రామాలకు చెందిన ఈ లబ్ధిదారులు మొక్కలు పెంపడానికి 176 ఎకరాల భూమిని సాగులోనికి తెస్తారని తెలిపారు. ఈ మొత్తాన్ని జిల్లా హరిజన అభివృద్ధి కార్పొరేషను విడుదల చేసింది.

మసాల ఈరన్న పగటికలలు

అల్లగడ్డ, జులై 6:

తెలుగుదేశంపాలన 1990 నాటికి అంతమైపోతుందని, అధికారంలోకి రావడం ఖాయమని కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షుడు శ్రీ మసాల ఈరన్న చేసిన వ్యాఖ్యపట్ల అల్లగడ్డ మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.వి. రామిరెడ్డి తీవ్రఅభ్యంతరం తెలియజేశాడు.

ప్రజలలో మూడుసార్లు నైతిక మద్దు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడంకల్ల అని, అది శ్రీ మసాల ఈరన్న కంటున్న కల తప్ప మరేమి కాదని శ్రీ రామిరెడ్డి అన్నారు. 35 ఏళ్లలో కాంగ్రెస్ ఏమి చేసిందో ప్రజలకు తెలుసునని అందుకే కాంగ్రెస్ పార్టీ ఆంధ్రలో మూడుసార్లు పరుసగా చైతన్యవంతం క్రింద నలిగిపోయిందని. ఇక పార్టీకి పుట్టుగతులు లేక ఇష్టం వచ్చినట్లు కాంగ్రే నాయకులు వ్యవహరిస్తున్నారని విరుచుడం సమావేశంలో శ్రీ రెడ్డి తెలిపాడు.

రాష్ట్రంలో అధికారం కోల్పోయి కేంద్రంలో కుంటకోణాలో ఇరుక్కుపోయి కాంగ్రెస్ నాయకులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని శ్రీరామిరెడ్డి అన్నారు. అంతే గాక జిల్లా ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తే పరిపాలన మరింత సమర్థంగా వుంటుందని కేంద్ర మంత్రి శ్రీ చిదంబరం చేసిన సూచనను శ్రీ రెడ్డితీవ్రంగా దుయ్యబడుతూ కాంగ్రేసేతర పార్టీలు అధికారంలో వున్న రాష్ట్రాలలో గొడ్డిదారిన పెత్తనం చెలాయించటానికి కేంద్ర ప్రభుత్వం చేసిన సరికొత్త ఎత్తుగడ అని అన్నారు. [కం]

నిజామాబాద్ జిల్లాలో కొన్ని ఆర్టీసీ బస్సు సర్వీసుల ఉపసంహరణ

నిజామాబాద్, జులై 6:

నిజామాబాద్ జిల్లాలో రాడికల్స్, తీవ్రవాదులు దౌర్జన్యాలు జరిపే సూచనకాశమున్న కొన్ని రూట్లలో ఆర్.టి.సి బస్సులు నడవటంలేదు.

రాడికల్స్ కొన్ని ఆర్.టి.సి బస్సులను తగులబెట్టిన దరిమిలా రాడికల్స్ బెదదవున్న రూట్లలో బస్సు సర్వీసులను ఆర్టీసీ ఉపసంహరించుకుంది.

గతమాసంజరిగినఒక ఎన్‌కౌంటర్‌లో ఒక రాడికల్ చనిపోవడంతో ఆందోళన ప్రతీకారంగా రాడికల్స్ విజృంభించారు.

తగినంత సిబ్బంది లేనందునజిల్లాలో ఆర్టీసి బస్సులన్నిటికీ పోలీసు రక్షణ కల్పించలేకనిజిల్లా పోలీసు అధికారులు తమ అశక్తతను వెల్లడించారు.

ఆర్టీసి బస్సు సర్వీసులను విఘాతం కలగడంలో ప్రయాణీకులు, ముఖ్యంగా మారు మూలగ్రామాలవారు యిబ్బంది పడుతున్నారు.

కలెక్టర్ ప్రొసీడింగ్స్: హైద్రాబాద్ జిల్లా
భూసేకరణ ప్రకటన
ఫారం - 2

మెమో నెం. D 3/5241/87 తేది 20-6-87

ఈ దిగువ షెడ్యూలులో నిర్దేశించిన నాంపల్లి గ్రామం ముషీరాబాద్ రెవెన్యూ మండలం, హైదరాబాద్ జిల్లాలోగల భూమి ప్రజాహిత కార్యాలకు అవగా కలక్టరు గారి కార్యాలయం నుండి సుజాత స్కూలువరకు రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమై ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టం ద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టంయొక్క 4(1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికి ఎరుక నిమిత్తం యిందుమూలకంగా నోటీసులు జారీచేయడమైనది. సదరు చట్టంలోని 4వ విభాగపు (2)వ సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు భూసేకరణ (మున్సిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాదు) హైదరాబాదుగారిని, ఆయన సిబ్బంది మరియు పనివారలను సదరు గవర్నర్ అఫ్ ఆంధ్రప్రదేశ్ యిందుమూలంగా అధికారమిచ్చియున్నాడు. చట్టంలోని సెక్షన్ 5-A క్రింద కలక్టరు విధులను నిర్వర్తించుటకు ప్రత్యేక డిప్యూటీ కలక్టర్, భూసేకరణ (మునిసిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాద్) వారికి అదే చట్టంలోని సెక్షన్ 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు నియమించినారు.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ రెవెన్యూ మండలం : ముషీరాబాద్
గ్రామం : నాంపల్లి

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి లేదా పోరంబోకు స.నెం. లేదా సైమాష్ నెం.	యజమాని లేదా ఆక్రమణదారుని పేరు	తీసుకొనున్న విస్తీర్ణం
నాంపల్లి గ్రామంలో (సి. నం. 5-9-310 మరియు 211 నందున్న) భవనంతో చేరిన పూర్తి ప్రాంతంలోని భూభాగం	శ్రీ రాజేశేందర్ భాదూర్	534-16 చ.గజములు

కలెక్టర్
హైదరాబాద్ జిల్లా

కలెక్టర్ ప్రొసీడింగ్స్: హైద్రాబాద్ జిల్లా
భూసేకరణ ప్రకటన
ఫారం - 2

మెమో నెం. D 3/5236/87 తేది 17-6-87

ఈ దిగువ షెడ్యూలులోనిర్దేశించిన నాంపల్లిగ్రామం, ముషీరాబాద్ రెవెన్యూ మండలం, హైదరాబాద్ జిల్లా భూమి ప్రజాహిత కార్యాలకు అవగా కలక్టరు గారి కార్యాలయం నుండి సుజాత స్కూలు నాంపల్లివరకు రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమై ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టంయొక్క 4(1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికి ఎరుక నిమిత్తం యిందుమూలకంగా నోటీసులు జారీచేయడమైనది. సదరు చట్టంలోని 4వ విభాగపు (2)వ సెక్షన్‌ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు భూసేకరణ (మున్సిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాదు) హైదరాబాద్ గారిని, ఆయన సిబ్బంది మరియు పనివారలను సదరు గవర్నర్ అఫ్ ఆంధ్రప్రదేశ్ యిందుమూలంగా అధికారమిచ్చియున్నాడు. చట్టంలోని సెక్షన్ 5-A క్రింద కలక్టరు విధులను నిర్వర్తించుటకు ప్రత్యేక డిప్యూటీ కలక్టర్, భూసేకరణ (మునిసిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాద్) వారికి అదే చట్టంలోని సెక్షన్ 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు నియమించినారు.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ రెవెన్యూ మండలం : ముషీరాబాద్
గ్రామం : నాంపల్లి

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి లేదా పోరంబోకు స.నెం. లేదా సైమాష్ నెం.	యజమాని లేదా ఆక్రమణదారుని పేరు	తీసుకొనున్న విస్తీర్ణం
నాంపల్లి గ్రామంలో (సి. నం. 5-8-498/502 నందున్న) రెండు పక్కా గదులు మరియు మిగిలిన ఖాళీ స్థలంలో గల భూభాగంకు యిది వర్తిస్తుంది.	శ్రీ సుల్తాన్ మహ్మద్ ఖాన్	136.00 చ.గజములు

కలెక్టర్
హైదరాబాద్ జిల్లా

కలెక్టర్ ప్రొసీడింగ్స్: హైద్రాబాద్ జిల్లా
భూసేకరణ ప్రకటన
ఫారం - 2

మెమో నెం. D 3/5239/87 తేది 17-6-87

ఈదిగువ షెడ్యూలులో నిర్దేశించిన నాంపల్లిగ్రామం,ముషీరాబాద్ రెవెన్యూ మండలం, హైదరాబాద్ జిల్లా భూమిప్రజాహిత కార్యాలకు అవగా కలక్టరు గారికార్యాలయం నుండి సుజాత స్కూలువరకు రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమై ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టం యొక్క 4(1) సెక్షన్‌లోని నిబంధనలమేరకు యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికి ఎరుక నిమిత్తం యిందుమూలకంగా నోటీసులు జారీచేయడమైనది. సదరు చట్టంలోని 4వ విభాగపు (2)వ సెక్షన్‌ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు భూసేకరణ (మున్సిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాదు) హైదరాబాదుగారిని, ఆయన సిబ్బంది మరియు పనివారలను సదరు గవర్నర్ అఫ్ ఆంధ్రప్రదేశ్ యిందుమూలంగా అధికారమిచ్చియున్నాడు. చట్టంలోని సెక్షన్ 5-A క్రింద కలక్టరు విధులను నిర్వర్తించుటకు ప్రత్యేక డిప్యూటీ కలక్టర్, భూసేకరణ (మునిసిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాద్) వారికి అదే చట్టంలోని సెక్షన్ 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు నియమించినారు.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ రెవెన్యూ మండలం : ముషీరాబాద్
గ్రామం : నాంపల్లి

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి లేదా పోరంబోకు స.నెం, లేదా సైమాష్ నెం.	యజమాని లేదా ఆక్రమణదారుని పేరు	తీసుకొనున్న విస్తీర్ణం
వాలాజీల్లా గ్రామంనకు చెందిన (సి. నం. 5,8-340/337 నందున్న) రెండంతస్తుల భవనయొక్క భవన భాగం 5'× 63' వరకు 95' పొడవుగల ప్రహరీగోడతోపాటు సేకరించవలసి వుంటుంది.	శ్రీ పాని మహ్మద్ ఖాన్	79-39 చ. గజములు

కలెక్టర్
హైదరాబాద్ జిల్లా

చెట్లు పెంచితే క్షేమం చెట్లు నరికితే క్షామం

చల్లని తల్లి - చెట్టు!
మానవ మనుగడకు ప్రాణాధారం - చెట్టు

ఇంటికి అందాన్నీ, ప్రకృతికి నిండుదనాన్నీ యిస్తుంది - చెట్టు. వాతావరణ కాలుష్యాన్ని జీర్ణం చేసుకుని, ప్రాణవాయువును ప్రసాదించి, చుట్టూ జీవావరణాన్ని పరిరక్షించి, అడుగడుగునా మనిషి అవసరాలను ఆదుకుంటూ విడదీయరాని బంధంతో మనిషి జీవితం చుట్టూ పెనవేసుకుపోయింది - చెట్టు

ప్రతి చెట్టూ ఒక రక్షణ కవచం!
ప్రతి చెట్టూ ఒక కల్ప వృక్షం!!

అందుకే రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా చెట్లను నాటి, వచ్చదనాల పరిమళాన్ని నేలంతా నింపుతోంది. ఉచితంగా మొక్కల్ని పంచి, అడవుల్ని పెంచి ప్రకృతిని పరిరక్షించడానికి విరివిగా చర్యలు తీసుకుంటోంది.

38వ వన మహోత్సవానికి

ముఖ్యమంత్రి
శ్రీ నందమూరి తారక రామారావు
1987 జూలై 7వ తేదీ ఉదయం 9 గంటలకు
రంగారెడ్డి జిల్లా, దూళ్ళపల్లి లో
మొక్కనాటి - ప్రారంభోత్సవం చేస్తారు.
అటవీశాఖా మంత్రి శ్రీ ఎ.మహిపాల్ రెడ్డి
అధ్యక్షత వహిస్తారు.

గడచిన రెండేళ్లలో అటవీ రంగంలో సాధించిన ప్రగతి

- ప్రజలకు పంపిణీ చేయడానికై 4090.88 లక్షల మొక్కలను పెంచారు.
- ఆంధ్రప్రదేశ్‌లో అడవుల అభివృద్ధి సంస్థ దాదాపు 25,000 హెక్టార్లలో పారిశ్రామిక కలప తోటలను పెంచుతున్నది.
- రోడ్లు, రైల్వేలైన్లు, చెరువుల, కాలువగట్ల మీద ఇరువైపులా వంటచెరకు, పశుగ్రాసం రకాలు, నీడని రకాల చెట్లను 8 కి.మీ. పొడవునా పెంచారు.
- 29023.8 హెక్టార్ల నేలలో సామాజిక అటవీ కార్యక్రమం క్రింద చెట్లు పెంచుతున్నారు.
- తుఫాను గాలుల్నుంచి, ఇసుక దిబ్బల నుంచి రక్షణగా 2 594 కి.మీటర్ల పొడవున సర్విచెట్లు పెంచారు.
- బలహీన వర్గాల వారిని ఆదుకునే వుద్దేశంతో బురూడ్ సంఘాల సభ్యులకు తక్కువ ధరలకు వెదురు అందజేస్తున్నారు.

1987-88 లో కార్యక్రమములు

- ★ 1045.5 లక్షల వివిధ రకాల మొక్కలను ప్రజలకు పంపిణీ చేసేందుకై సిద్ధం చేస్తారు.
- ★ 3100 హెక్టార్లలో ఆంధ్రప్రదేశ్ అడవుల అభివృద్ధి సంస్థ పారిశ్రామిక కలప తోటలను పెంచుతుంది.
- ★ పశుగ్రాసం, వంటచెరకు, నీడనిచ్చే జాతి రకాల చెట్లను 970 కి.మీ రహదార్ల పొడవున వేస్తారు.
- ★ హైదరాబాద్, సికింద్రాబాదు జంటనగరాల చుట్టు పచ్చని తోటల్ని పెంచుతారు.

నేడు విత్తిన విత్తు
భావి తరాలకు
బంగారు సొత్తు

అందరూ ఆహ్వానితులు

తెలుగు సమాచారం

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

అవసరాలకి తగిన పథకాలు కావాలి

భూగోళం అంతటా ఆర్థికమాంద్యం నెలకొనే సూచనలు కనపడుతున్నాయని ప్రపంచ బాంకు 1987 అభివృద్ధి నివేదిక తెలుపుతోంది. ప్రపంచంలోని కొన్ని దేశాలు పరిశ్రమల విషయంలో బాగా ముందుకు వెళ్ళివుంటే మరికొన్ని బాగా వెనుకబడి ఉన్నాయి. వీటిలో పారిశ్రామికాభివృద్ధి కోసం అభివృద్ధి చెందిఉన్న దేశాలు మరింత కృషి చెయ్యాలని ప్రపంచ బాంకు సూచిస్తోంది. 1985, 1986 సంవత్సరాలు రెండూ మాంద్యపు సంవత్సరాల కిందనే పరిగణింపబడుతున్నాయి. వెనుకబడిఉన్నదేశాల అప్పుల బరువు నానాటికీ పెరిగిపోతోందని ప్రపంచ బాంకు వారు బాధపడుతున్నారు. త్వరలో జరగబోతున్న ఉరుగ్వే సమావేశంలో అంతర్జాతీయ సహకారానికి తగినంత ప్రాముఖ్యంలభించాలని వారు గట్టిగా విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్కొక్క దేశమూ తన అంతరంగిక ఆర్థిక-పారిశ్రామిక-వ్యవసాయ వ్యవహారాలను గురించి మాత్రమే అధికంగా ఆలోచించకుండా అంతర్జాతీయ దృష్టితో వ్యవహరించాలని ప్రపంచబాంకు సలహా ఇస్తోంది.

1984 కన్నా 1986లో అభివృద్ధి అన్ని ప్రాంతాల లోనూ మొత్తంమీద తక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ద్రవ్యోల్బణం చాలా దేశాలలో అంతఎక్కువగా లేకపోవటం చేత చెడు ప్రభావాలు అంతగా బయటపడకపోయినప్పటికీ వస్తువులు, సరుకుల ధరలు పడటం వలన వర్ధమానదేశాలు ఇబ్బందులలో పడ్డాయి. ఇటువంటి దేశాలు తమ నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం మరింతగా కృషి చెయ్యాలని ప్రపంచబాంకు వారు అంటున్నారు. ఈ దేశాల ప్రభుత్వాలు అంతర్జాతీయ వ్యాపారం మీద ఆంక్షలు తగ్గించుకోవటం మంచిదని కూడా వారి అభిప్రాయం. ఏ విధంగా చూసినా ఉత్పత్తికి సంబంధించిన భావాలు మారుతున్నాయని అంగీకరించాలి. పెద్ద పరిశ్రమలు కొన్ని పెట్టినంత మాత్రాన అభివృద్ధి జరగదని రోజురోజుకీ తేటతెల్లమవుతోంది. ఒకప్పుడు పెద్ద ఉక్కుమిల్లులు వగయిరాలు నెలకొల్పితే చాలునని అనుకునేవారు కొందరు. అలాగే ఇప్పుడు కొన్ని పాశ్చాత్య దేశాలలో అవతరిస్తున్న పరిశ్రమల వంటి వాటిని స్థాపించుకోవాలన్న తాపత్రయం కనపడుతూ ఉంటుంది. వెనుకబడి ఉన్న దేశాల పరిస్థితులని బట్టి వాటికి కావలసిన అభివృద్ధి పథకాలు తయారుకావటం అవసరం.

అదుపు చేసే మార్గం

దేశంలో చాలా ప్రాంతాలలో ఈ ఏడాది వర్షాలు తగినంతగా పడకపోయినప్పటికీ మొత్తం 15కోట్ల 30లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండుతాయని ఆశిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయమంత్రి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ ఇటీవల తెలిపారు. నూనెగింజలు, పప్పుధాన్యాల ఉత్పత్తి విషయంలో పరిస్థితి అంత సంతృప్తికరంగాలేదని ఆయన చెప్పిన విషయాలను బట్టి తెలుస్తోంది. నూనెగింజలకి సంబంధించినంతవరకు సాంకేతిక విజ్ఞాన సంఘం అవసరాలకు తగిన కేటాయింపులను ప్రణాళికాసంఘం ఆమోదించినట్లయితే ఏడవ ప్రణాళిక అంతానికి 1కోటి80లక్షల టన్నుల నూనెగింజలు పండించాలన్న లక్ష్యాన్ని సాధించవచ్చునని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు.

1986-87సంవత్సరంలో 1కోటి24లక్షలటన్నుల నూనెగింజలు పండుతాయని వేసుకున్న అంచనాలు రేప్‌సీడ్, ఆవ ఆశించిన మేరకు పండకపోవటంవల్లను, సోయాచిక్కుడు పంట దెబ్బతినటం వల్లను నెరవేరలేదు. దీనికితోడు వనస్పతి ఉత్పత్తిదారులకు దిగుమతి చేసుకున్న వంటనూనెల సరఫరా విషయంలో ప్రభుత్వవిధానం తరచు మారుతుండటం వల్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైందని వ్యాఖ్యాతలు అంటున్నారు. వంటనూనెలకి గిరాకీ సాలుసరి ఎనిమిదినుంచి పదిశాతం వరకు పెరుగుతోందట. ఏ వస్తువుకైనా గిరాకీ పెరుగుతున్నప్పుడు అందుకు తగ్గట్టుగా ఉత్పత్తి పెరగాలి లేదా దిగుమతులు ఎక్కువకావాలి. ఇవిరెండూ జరగనప్పుడు ధరలు పెరగటం సహజం. నూనెగింజలవిషయంలో ప్రస్తుతం ఇదే జరుగుతోంది. వంటనూనెల ధరలు రోజురోజుకీ పెరిగిపోతూండటం వల్ల జనసామాన్యం ఎంతో ఇబ్బంది పడవలసి వస్తోంది. ప్రభుత్వం ఒక వంక నూనెగింజల ఉత్పత్తిని పెంచడానికి ప్రయత్నిస్తూనే (ఆహారధాన్యాలను నిల్వచేసినట్లుగా) వంటనూనెలను కూడా తగినంతగా నిల్వచేయాలి. పంట తగ్గటం నల్లనైతేనేమి, మార్కెట్‌లో దుష్టశక్తుల మాయోపాయాల వల్లనైతేనేమి ధరలు విపరీతంగా పెరిగిపోతున్నప్పుడు ప్రభుత్వం పెద్ద పెట్టున సరుకు విడుదలచేస్తే తప్ప పరిస్థితి అదుపులోకి రాదు.

చట్టాలు చేసే సభకి నగ్న నటీమణి!

రాజకీయాలలో సినిమా తారలు ప్రవేశించడం ఎన్నికలలో భారీగానెగ్గడం కీలకమైన పదవులను అలంకరించడం మనకు మామూలే కాని ఇటలీ వాళ్ళకి మాత్రం కొత్తగా అదోమాదిరిగా ఉందిట!

ఇటలీలో ఇటీవల జరిగిన ఎన్నికలలో నగ్నంగా నటించే శృంగారతార ఇల్లోనా స్టాలర్ అత్యధిక మెజారిటీలో ఎన్నికయ్యారు. ఈమె ఎన్నిక కాలేరని గట్టి ధీమాలోఉన్న రాడికల్‌పార్టీవారికి ఈమె విజయం ఎదురుదెబ్బగా పరిణమించింది.

తమ శరీర సౌందర్యాన్ని ప్రదర్శించి ఘనంగా ఓట్లని సంపాదించి చేంబర్ ఆఫ్ డిప్యూటీస్‌కి ఎన్నికయిన ఇల్లోనా "పబ్లిక్ ఎంటర్‌టయిన్‌మెంట్‌శా"కి మంత్రిగా ఉండడం తమకెంతో ఇష్టమని అంటున్నారు.

ఈ శృంగార నటీమణి ఎన్నికపట్ల పాలపక్షాలు, మహిళా సంఘాలవారు నిరసన తెలుపుతున్నారు కాని ఓటర్లు మాత్రం ఈవిడకు బ్రహ్మరథంపట్టారు. ఈవిడకి వచ్చినన్ని ఓట్లు మరే యితర ప్రముఖ నాయకురాలికీ రాకపోవడం ఎందరినో విభ్రాంతులని చేసింది.

పోతే ఈ లలనామణి చట్టాలుచేసే సభలోకికూడా అర్ధనగ్నంగా కాని పూర్తి నగ్నంగా కాని ప్రవేశిస్తామని అందుకు తమకు స్వేచ్ఛ ఉందని ప్రకటించడం మాత్రం ఆ దేశంలోని ప్రముఖులను కలవరపరచింది.

ఎన్నో దేశాలవాడు ఈవిడ ఎన్నికల తతంగాన్ని వినోదంగా పరిశీలిస్తున్నారన్న మాట విని ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు.

— వంశీకృష్ణ

ఇంత చిన్న వయసులోనే! ఎండనకా, వాననకా!! ఏమి ఈ జీవితం! (ఫొటో : కె. ఆహోబలరావు)

ఉత్తరకాండ

యామినాల పద్మనాభస్వామి

అధిసర్పర

లంకా మానియ యత్నెన మాతేవ
పరిరక్షితా
ఏవమేత త్పమాఖ్యాతం తవరామ!
మహాయశః 54

పురుషోత్తమా! రామా! ఆ తల్లిని ఏదో ప్రయత్నముతో రావణుడు లంకకు తీసుకువెళ్ళాడు. తల్లిలాగా రక్షణ కల్పించాడు. ఇదంతా వివరించి చెప్పడమయింది.

మమాఏ నారదేనోక్తం
ఋషిణా దీప్తజీవినా
యథా హనూమ్మారేణ
వ్యాఖ్యాతం తస్య రాక్షసః 55

హనుమంతుడు ఆ రాక్షసుని వృత్తాంతం చెప్పినట్టు నారదుడు నాతో చెప్పాడిది. అది మీకు చెప్పడమయింది.

తేనాపి చ తదేవాఖ్యాతం
సర్వమశేషతః
యత్ప్రోక్తవాన్ శ్రావయేత్ శ్రాద్ధే
విద్వాన్ బ్రాహ్మణసన్నిధౌ 56

అన్నం తదక్షయం దత్తం
పితౄణా ముపతిష్ఠత

ఆ మహాత్ముడు చెప్పిన సకల వృత్తాంతం ఇలా శ్రద్ధాకాముండు బుద్ధిగా శుద్ధిగా వినిపించినట్టయితే ఆ బుంట పితరులకు నివేదించిన అన్నం అక్షయం అవుతుంది. ఈమాట సనత్కుమారుని మాట.

ఏతాం శ్రుత్వా కథాం
దివ్యాం రామోరాజీవలోచనః 57
పరం విస్మయ మాపన్నో
భ్రాతృభిస్సహ రాఘవః

దివ్యమైన యీ కథను విని పద్మాక్షుడు రాముడూ తమ్ములూ పరమాశ్చర్యభరితులయారు.

వానరస్సహ సుగ్రీవః
రాక్షసా స్స విభీషణః 58

(సశేషం)

ప్రజాజీవనంలో 'సెన్సు' ఆవశ్యకత

భారత ప్రభుత్వం సైన్సును ప్రజాకర్షణ చేయడంలో ఎంతో శ్రద్ధ కనబరుస్తోంది. ప్రతి సంవత్సరం విడ్రవరి 28వ తేదీ జాతీయ సైన్సుదినంగా పరిగణించాలని ప్రభుత్వం ప్రకటించింది. ప్రజల్లోకి సైన్సును తీసుకువెళ్ళడానికి ఎన్నో మార్గాలు చెబుతున్నారు. ఈ మార్గాల ద్వారా జరుగుతున్న కృషి ఎంతవరకూ ఆశయసిద్ధి చేయగలుగుతున్నది అనేది ఒక సందేహంగా మిగిలిపోతోంది.

వార్తాపత్రికలు తీసుకుంటే ఎంతమంది పత్రికలు చదివే విద్యావంతులు సైన్సువ్యాసాలు చదవడానికి కాలాన్ని వెచ్చించగల్గుతున్నారనిపిస్తుంది గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులకు వార్తాపత్రికలద్వారా సైన్సుసమాచారం ఎలా చేరుతుంది? అనేది మరొక పెద్దప్రశ్న. ప్రజలకు శాస్త్రీయ విజ్ఞానం అందించడానికి అచ్చులో వచ్చే వార్తాపత్రికలు ఖచ్చితమైన సాధనాలు కావని చెప్పవచ్చు. చాలామందికి చదవడంరాదు. ఒక వేళ చదివినా దానిని అర్థంచేసుకోగల స్థాయివారికి ఉండకపోవచ్చు.

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లో శాస్త్రీయ ధోరణులు దాగా అభివృద్ధి చెందేందుకు టెలివిజన్ చాలామంచి సాధనం. అయితే టెలివిజన్ రెండుకారణాలుగా ఈ పనిని సమర్థవంతంగా నిర్వహించలేక పోరోందని చెప్పవలసి వస్తుంది. మైగా టెలివిజన్ వ్యవస్థ పూర్తిగా అన్ని గ్రామాలకు విస్తరింపబడలేదు. టెలివిజన్ ప్రసారంచేస్తున్న సైన్సు కార్యక్రమాలు ఉత్సాహాన్ని పెంచేవిగా లేక పోవడం ఒక కారణం అయితే ప్రేక్షకుని దృష్టిని ఆకట్టుకునే విధంగా లేకపోవడంమరొకకారణంగా చెప్పుకోవచ్చు.

మొత్తం మీద టెలివిజన్ ప్రజల్లోకి సైన్సును తీసుకువెళ్ళే చుడకయిన సాధనంగా నిపుణులు చెప్పటలేదు. నూటికి నాల్గవ వంతు కూడా అక్షరాస్యులు లేని మనదేశంలో ఆధునిక శాస్త్ర విజ్ఞానం సామాన్య ప్రజలకు అందుబాటులోకి రావడమనేది ఎండమావి లాగే ఉండి పోతోంది.

సామాన్యునికి సైన్సు అందించడంలో దేశంలో పలు స్వచ్ఛంద సంస్థలు కార్యక్రమాలను చేపట్టి సైన్సుని వ్యాప్తి చెందించడంలో కృషి చేస్తున్నాయి. మహారాష్ట్రలోని "లోక్ విజ్ఞాన మండల్" "అందా శ్రద్ధ నిర్మూలన్ సమితి" మధ్యప్రదేశ్‌లోని "కిశోర్ భారతి" కేరళలోని "కేరళశాస్త్ర సాహిత్య పరిషత్", ఆంధ్రాలోని "కోనసీమ సైన్సు పరిషత్"లు సైన్సుని సామాన్యుని వద్దకు తీసుకువెళ్ళడంలో స్వచ్ఛందంగా పని చేస్తున్న కొన్ని సంస్థలు. ఇటువంటి సంస్థలు దేశం నలుమూలలా ఇంకా చాలా ఉంటాయి.

ఇందులో కొన్ని సంస్థలు గత కొన్ని సంవత్సరాలుగా చురుగ్గా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. నీటికి ఆర్థిక స్తోమతేకాదు అంగబలం కూడా తక్కువగా ఉండనే చెప్పుకోవాలి. బహుశా ఈ సంస్థల చురుకుదనానికి కారణం అందులో పని చేస్తున్న వ్యక్తుల అంకిత స్వభావం అయి ఉండాలి. సాధారణంగా ఈ సంస్థలు గ్రామీణ ప్రాంతాల్లో సెమినార్లు వైజ్ఞానిక వస్తు ప్రదర్శన, స్లైడ్ సినిమాలు, కొన్ని శాస్త్రీయ విశేషాలు చేసి చూపించడం వంటివి చేస్తూ ఉంటాయి. స్థానికంగా ఉండే వ్యక్తులు ఈ ప్రదర్శనలో చురుగ్గా పాల్గొంటారు.

ఈ సంస్థలు ఏర్పరచే వేదికలో స్థానికులు స్వతంత్రంగా ఒక శాస్త్రీయ పరికరాన్ని ఉపయోగించే విధానం తెలుసుకోవడం జరుగుతూ ఉంటుంది. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గాలేగాక కొన్నింటికి శాస్త్రీయ వివరణ కూడా లభిస్తుంది.

అంతేకాదు స్థానికంగా ఎదురయ్యే కొన్ని సమస్యలకు పరిష్కార మార్గాలు శాస్త్రీయ ఆలోచనపల్ల లభించవచ్చు. ఈ ప్రయత్నాలన్నీ శాస్త్రీయ విజ్ఞానం ప్రయోగశాలలకు పరిమితం కాదు అని ప్రజలకోసం అనే భావనను ఏర్పరచేందుకు ఉపయోగపడాలి.

సాధారణంగా ఈ సంస్థలు నిర్వహించే సెమినార్లలో ఎక్కువ ప్రాధాన్యత స్థానిక సమస్యలకు యిస్తున్నాడు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా వ్యవసాయానికి సంబంధించిన విషయాలను చర్చిస్తాడు. దీనికి కారణం మన దేశం వ్యవసాయపరమైన దేశం కావడం, భూమి నిస్సారత పోగొట్టడం, చేపల పరిశ్రమను అభివృద్ధిచెందించడం, మంచి నీటిని సంపాదించడం వంటి సమస్యలు తరచు చర్చనీయాంశాలుగా ఉంటాయి.

వైజ్ఞానిక విప్లవం రావాలంటే-

పల్లె ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన ఎందరో మహానుభావులు గుర్తింపులేని రీతిలో తమ ప్రతిభ తమకే పరిమితం చేసుకుని ఉంటున్నారు. అటువంటి వారిని గుర్తించి వారి ద్వారా ఆధునిక విజ్ఞానాన్ని ప్రజలకు అందించేందుకు కృషి సాగించాలి. సమాజంలో వైజ్ఞానిక విప్లవం రావాలంటే ముందు పాఠశాల గదుల్లో ఈ విప్లవం జీవం పోసుకోవాలి. అందుకే పాఠశాలను వేదికలుగా ఎంచుకొని సైన్సు ఉద్యమంలో విద్యార్థులను భాగస్వాములుగా చేసుని కార్యక్రమాలనిర్వహిస్తే తప్పకుండా ఫలితాలు వస్తాయి.

"అద్భుతాలు"గా కన్పించే భౌతిక, రసాయనిక దృగ్విషయాలను ప్రయోగాత్మకంగా గ్రామీణులకు చేసిచూపిస్తే వారు అందరు శాస్త్రీయ విషయాలను అవగాహన చేసుకోవడమే గాక ప్రజలను తప్పుదోవ పెంచడి మళ్ళించే మోసగాళ్ళనుండి కాపాడు కోవడం నేర్చుకుంటారు.

అద్భుత అతీత శక్తులని నమ్మే విషయాలను సాధారణ ప్రయోగాల ద్వారా విడమర్చి చెబితే దైవ స్వరూపాలని నమ్ముతూ అమాయక ప్రజలను దోచుకుతినే మోసగాళ్ళ దారినుండి సులువుగా తప్పుకొని అమూల్యమైన కడుపుకాలాన్ని వృధాచేసుకోడు. సైన్సు తెలిసిన ప్రతి వ్యక్తి సైన్సు బోధనకు పూనుకోవాలి. ప్రభుత్వ పూచీ అని స్తబ్ధతగా ఉండకుండా తెలియని శాస్త్రీయ విషయాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తూ పని వారిలో కొత్త కొత్త శాస్త్రీయ ఆలోచనలు తలెత్తే విధంగా వారిని స్పందింపజేయాలి.

మనదేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో తేరాలంటే ప్రతిపాదుడూ హనుకోవాలి. మూఢనమ్మకాలు ముసుగులో మనిషి పరిగిపోకుండా కాపాడాలి. ఆలోచనాశక్తిని వినియోగించుకుని ప్రగతిపథంవైపు నడవాలి. మూఢనమ్మకాలుగల నిరక్షరాస్యుడు కంటే మూఢనమ్మకాలుగల విద్యావంతుడు సమాజానికి అసలైన శత్రువు అని గుర్తించుకోవాలి.

— సి. వి. సర్వేశ్వర శర్మ

లేఖలు

ప్రయోజనకరం

అర్యా, ఆంధ్ర (దిన) పత్రికలో గోదావరి "అటు-ఇటు" శీర్షిక క్రింద ఉభయ గోదావరిజిల్లాల వార్తలను ప్రముఖంగా ప్రచురించడంలోవాటుగా, ది. 10-5-87 నుండి ఆదివారం అనుబంధంలో కొత్తగా ప్రవేశపెట్టిన "ఉద్యోగ సమాచార వేదిక" శీర్షిక కల్పతరువు వంటిది. నిరుద్యోగ యువతీయువకులకు ఎంతో ప్రయోజనకరమైనదిగా వుంది.

- నిమ్మంగి శివానందం, జర్నలిస్టు, పిప్పర (ఫుగో॥) - 534 197.

హిందువుగానే పరిగణించాలి

అర్యా, ఈ రోజు మీ పత్రిక ఎడిటోరియల్‌లో రాజీవ్‌గాంధి తండ్రి హిందువు కాదని వ్రాశారు. ఇది చాలా బాధాకరమైన విషయం. అలా మీరు వ్రాయకూడదు గూడా. మీ పత్రిక ఏ వ్యక్తిని కక్షతో విమర్శించే విధంగా ఉండగూడదు. నేను ప్రతి రోజూ మీ పత్రిక చదువుతాను. మీరు చాలా సార్లు ఇందిరాగాంధినివిమర్శించుచూవ్రాస్తూంటారు. అది ఆమెపై కక్షతో వ్రాయటమే నని తెలియుచున్నది. కాంగ్రెస్ పార్టీని ఇందిరాగాంధీయే చీల్చినది అని వ్రాయటం తప్పు, ఆనాటి నాయకులందరిపై ఆ బాధ్యత ఉండగా మీరు ఇందిరాగాంధినే ఎందుకు అనాలి. ఈనాటి మీ అభిప్రాయంలో రాజీవ్‌గాంధి తండ్రి హిందువు గాదు అని వ్రాశారు అంటే రాజీవ్‌గాంధి హిందువు కాదని మీరు అనటం చాలా తప్పు. ఫిరోజ్‌గాంధిని మహాత్మాగాంధి దత్తు తీసుకున్నారు గనుక ఆయన హిందువుగానే పరిగణించాలి. అసలు ఈనాటి హిందువులు కాని వారంతా చాలా మంది ఒకనాటి హిందు మతాన్నుండి విడిపోయినవారే. కొన్ని దేశాలలోని ముస్లిములు గూడా ఇప్పటికీ భగవద్గీత పారాయణం చేస్తారని అంటారు అంటే వీరు గూడా మొదట హిందు మతంవారనే కొన్ని కారణాల వలన విడిపోయారనే తెలుసుకొన వలెను., మొదటి నుండి హిందూ మతం వారు హిందూ మత పవిత్రతకే ప్రాధాన్యం ఇచ్చి మత విస్తరణను ప్రాధాన్యం ఇవ్వలేదు గనకనూ, హిందువులలో మతోద్రేకులూ, కుహోద్రేకుల దుష్ట ప్రవర్తనం వలన మాత్రమే హిందు మతంలోనివారు కొందరు గత్యంతరం లేనివారు, అభిమానవంతులు హిందూ మతం నుండి విడిపోయారు. మీరు ఒకటి గుర్తుంచుకోవాలి. భారతీయ జనతా పార్టీ హిందు మత పార్టీ అయినప్పటికి హిందువులు ఆ పార్టీని సమర్థించటం లేదు, ఎందుకంటే వారు మహాత్మాగాంధీనిజవహర్‌లాల్‌నెహ్రూని వారి కుటుంబ సభ్యులను దూషించినందుననే అనే సంగతి గుర్తుంచుకోండి. మన రాష్ట్రంలో ఎక్కువమంది ప్రజలు కాంగ్రెస్‌వైన, ఇందిరాగాంధివైన ఎంతో ప్రేమాభిమానాలు కలిగియున్నారు. వారు కాంగ్రెస్‌పార్టీని గానీ ఇందిరాగాంధీని, వారి పాలనా విధానాన్నివిమర్శించి వ్రాస్తే ఏమీ అనుకోరు గానీ వ్యక్తిగతంగా కక్షతో వ్రాస్తే సహించరు. ఇది తెలియకకొన్ని పత్రికలు వ్రాయటం వలన వారి పత్రికలు సర్క్యులేషన్ పెంచుటకు నానా అవస్థలు పడుచున్నారు. మీ పత్రిక అలాగాక ఆంధ్రప్రజల బహుజనబాహుమన్ను పొందే విధంగా మార్చి పాఠకులకు విజ్ఞానాన్ని అందజేసే ఉత్తమ మార్గాన్ని నడపాలని కోరుచున్నాను.

ఎస్.ఎల్. ప్రసాద్, 12/1 అరందేల్‌పేట. గుంటూరు-522 002.

రాయితీలు కల్పించండి

అర్యా, మన రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్‌వారు ప్రతి సంవత్సరం వివిధ కేటగిరీలకుసంబంధించిన పోస్టులకొరకు వ్రాత పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొన్ని రకాల పోస్టుల కొరకు వ్రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూలుగూడ నిర్వహిస్తున్నారు. కాని వ్రాత పరీక్షకి హాజరు కావలెనంటె ఒక్కొక్క నిరుద్యోగికి దీనికు రు. 50 నుంచి రు. 100 వరకు ఖర్చవుతుంది. కేవలం వ్రాత పరీక్ష కొరకే ఇంతటి ఆర్థిక భారం మోయాలంటే నిరుద్యోగులు వారి తల్లిదండ్రులమీద ఆధారపడక తప్పదు. తల్లిదండ్రులు వారి పిల్లల్ని చదివించడానికే వారి క్రింద కొన్ని వేల రూపాయలు ఖర్చుచేయవలసి వస్తుంది. చదువు పూర్తి అయిన తర్వాత ఉద్యోగ వేట కొరకు తమ పిల్లల క్రింద ఖర్చు పెట్టాలంటే వారికి తలకి మించిన భారం అవుతుంది.

కావున ప్రభుత్వం వారు నిరుద్యోగుల యెడల సానుభూతితో ఈ క్రింది రాయితీలను కల్పించవలసిందిగా నేను గూడా ఒక నిరుద్యోగిగా అభ్యర్థిస్తున్నాను.

1. పరీక్ష ఫీజు మినహాయింపు.
2. వ్రాత పరీక్షకు హాజరు అయినప్పటి వారికి రాను పోను ట్రయిన్‌లో గాని, ఆర్.టి.సి. బస్సులాగా ఉచిత ప్రయాణ సౌకర్యం.
3. ధరఖాస్తు ఫారాలను ఉచితంగా సరఫరా చేయుట.

బుడ్డెపు సత్యవంతు నెల్లి, చేట్లుపల్లి ఇచ్ఛాపురం, (శ్రీకాకుళం)-532312

(గత సంచిక తరువాయి)

54 "జయమ్మా, కొత్త ఆ చెంచమ్మ ఇంటికెళ్ళి పాలూ పెరుగూ నుంచమని చెప్పు. ఒసే గిరీ, ఆ రంగిని పిలిచి ఇల్లు అలకడమూ ముగ్గులూ చూడు... వదినా.. కూరలు ఏవున్నాయో చూడండి కాస్త..." జానకమ్మ హడావిడికి అంతేలేదు.

సరేగానీ, ఇంత సంబరపడిపోయేన్నావు... తీరా వాడు అవతలివీపి లక్షమ్మ కొడుకులా ఏ కిరస్తానీ దాన్నో, సాయిబుఅమ్మాయినో కట్టుకొస్తే" అంది కిష్టమ్మ దిగులుగా.

"అబ్బా. మీకు అన్నీ అనుమానాలే. ఇన్నేళ్ళనుంచి పెళ్ళిపట్టా అని బిమ్మించుకు కూర్చున్నవాడు ఏదో పెళ్ళంటూ చేసుకున్నాడుగదా, అదే పదివేలని నేను సంతోషిస్తున్నాను. అయినా మన చేతు అంతపని చేస్తాడంటారా?" అంది జానకమ్మ.

"ఏమిటోనమ్మా. మన అదృష్టం ఎల్లాఉందో..." అంటూ వంటింట్లో కెళ్ళింది కిష్టమ్మ.

స్టేషనుకి బండి కట్టుకుని వెళ్ళేపనికోసమ్మాయికి అప్పగించాడు, స్టేషనుకి ఎవరెళ్ళాలా అనుకుంటుండగా ఎన్నడూలేని ఉత్సాహంతో తను వైల్డ్రైతన్నాడు ప్రసాదరావు. అందరికీ ఆశ్చర్యమనిపించినా సంతోషం కలిగింది.

గిరిజ, ప్రసాదరావు బండెక్కాడు.

"జాగ్రత్త గిరీ. ఆ అమ్మాయసలే పల్లెటూరిదట. ఏదేదో వాగి హడలగొట్టకు" అంది జానకమ్మ.

"నాకు తెలుసులే పిన్నీ... మా వదిన్ని నేను భయపెడతానా?" అంటూ తగా బండి కదిలింది. ఇంట్లో అలుకులు, ముగ్గులు, అరటి స్తంభాలు, తదితర అలంకరణలు ముమ్మరంగా అరంభించాడు.

ప్లాట్‌ఫారం మీద నిలబడి రైలుకోసం ఎదురుచూస్తున్నాడు మరో అరగంట తర్వాత గిరిజ, ప్రసాదరావు, కుర్రాడు. గిరిజ అత్యంత అందాలరాశి కాదు, కొత్త పదిన్ని ఎప్పుడు చూస్తానా, ఎప్పుడు పలకరిస్తానా అని తెగ ఆరాటపడిపోతోంది. ఎలా ఉంటుందో వదిన? చదువు లేకుంటే మటుకు, నగలూ అవీ లేకుండా చేసుకుంటుందా? అనుకుంది. మళ్ళీ చిన్న వదినలంత చదువు కోకపోయినా కొద్దిగా చదువుకున్న వదిన్నైనా చేసుకొనివుండాల్సింది వేణన్నయ్యా.. అనుకుంది.

డ్రైవొచ్చి ఆగింది. గిరిజ కంగారుగా ప్రసాదరావునుసరించింది. రైలు పొడుగునా హడావిడిగా చూసుకుంటూ వెళ్తున్న ప్రసాదరావు "ఇదిగో అన్నయ్యా ఇక్కడ" అన్న వేణు గొంతు ఫస్టుక్లాస్ కంపార్ట్‌మెంట్‌నుంచి వినిపించడంతో అటు పడిచాడు. గిరిజ పడుగున నెళ్ళి "అన్నయ్యా..." అంది కంపార్ట్‌మెంట్‌లోకి నిక్కినిక్కి చూస్తూ.

"సుబ్బాయ్... సామాన్లు దింపు .." అన్నాడు ప్రసాదరావు. సామాన్లు దింపాక దిగుతూ "మెల్లిగా దిగు" అన్నాడు వేణు. తడబడుతూ, బెదురుచూపులు చూస్తూ దిగుతున్న పెళ్ళికూతుర్నీ, ఆ పెళ్ళికొడుకునీ వింతగా చూస్తూపోతున్నాడు ప్లాట్‌ఫారంమీది వాళ్ళు. వైబుదిగిన నీలిమ వంచినతల ఎత్తలేదు.

ఎంత దిగిందిరా ఇంకా పొడుగ్గానే ఉన్న జడనీ, జడలోని రోలెడు చామంతులనీ అర్థరూపాయంత కుంకంబొట్టునీ, చెదిరిన కాటుకనీ చూస్తూ నిలబడిపోయింది గిరిజ.

"మా అన్నయ్య, ఇది మా చెల్లెలు గిరిజ" అన్నాడు వేణు.

నీలిమ ప్రసాదరావు కాళ్ళకి నమస్కారం పెట్టబోయింది, "అయ్యయ్యో.. ఊరికే చేయిజోడిస్తే చాలమ్మా..." అన్నాడు హడలిపోయిన ప్రసాదరావు, అంతా బండెక్కాడు. బండి కదిలింది.

[యింకావుంది]

జులైలో వాతావరణం



నైరుతి ఋతుపవనాలు జూన్ 10 నాటికి కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోకి 13 నాటికి తెలంగాణా తూర్పుప్రాంతాలలోకి, 17 నాటికి తెలంగాణా పశ్చిమప్రాంతాలలోకి ప్రవేశించాయి.

జులై నెలలో రాష్ట్రంలో ఉత్తర ప్రాంతాలలో 150 మిల్లిమీటర్లు పైగా వర్షం పడుతుంది. ఒంగోలు, నెల్లూరు జిల్లాల్లో 75 ఎం.ఎం.కి తక్కువగా వర్షం పడుతుంది. వర్షపవనాలు బలహీనంగా ఉన్నపుడు ఈ నెలలో కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 40 సెంటిగ్రేడ్ డిగ్రీలదాకా ఉంటుంది.

—దేశిరాజు కృష్ణారావు

చెరకుఫ్యాక్టరీ మూతపడే ప్రమాదం

మిర్యాలగూడ, జులై 6 : నిజాం చక్కెర కర్మాగారంఅమృతనగర్‌నాలుగో యూనిటుకు ఈ ఏడాది చెరకు సరఫరా చేయగలమనే రాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు ఫ్యాక్టరీని నెంకొల్పారు. ఫ్యాక్టరీ చెరకు ఆడే సామర్థ్యం మూడు లక్షల టన్నులు. ఇప్పటి వరకు ఈ ఫ్యాక్టరీలో ఈ మేరకు చెరకు ఆడింపలేదు. పదేపదే ఎకరాల్లో చెరకు పంట వేయించేందుకు ఫ్యాక్టరీ అధికారులు ఏనాడూ కృషి చేయలేదు. నీటి పారుదల శాఖాధికారులు సహకరించనూ లేదు.

1975 నుండి 1980 వరకు సుమారు నాలుగువేల ఎకరాలలోనే రైతులు చెరకు పంట పండించారు. 1980 నుండి సాగర్ ఎడమ కాలువ నిమెంటు లైనింగ్ పనులు ప్రారంభమయ్యాయి. దాంతో ఆయకట్టు ప్రాంతానికి ఖరీఫ్ పంటకే నీరిచ్చి, ఫిబ్రవరి నుండి జూన్ వరకు ప్రతిఏటా కాలువలు మూసివేశారు. దానివల్ల చెరకు పంట వేసేందుకు రైతులు వెనుకంజ వేస్తూ వచ్చారు.

1982-83 సంవత్సరంలో 2983 ఎకరాల్లో 72,834 మెట్రిక్ టన్నుల చెరకు పండించగా, 1983-84 సంవత్సరం నుండి చెరకు పంట విస్తీర్ణంతో బాటు దిగుమతి కూడా తగ్గింది. మొత్తం 2390 ఎకరాల్లో 31,495 టన్నుల చెరకు పండింది. 1984-85లో 2119 ఎకరాల్లో 38,309 మెట్రిక్ టన్నుల చెరకు పండింది. 1985-86 లో విస్తీర్ణం 2077 ఎకరాలకు తగ్గినా 46,231 టన్నుల చెరకు పండింది. 1986-87 సంవత్సరంలో విస్తీర్ణంలో స్వల్ప పెరుగుదల 2271 ఎకరాలు కాగా, 41478 టన్నుల చెరకు పండింది. అయితే 1987-88 సంవత్సరానికి చెరకు పంట విస్తీర్ణం మరీ దిగజారింది.

ఈ ఏడాది కేవలం 700 ఎకరాల్లోనే చెరకు పంట వేశారు. అదికూడా రెండవ పంట కావటంవల్ల 20 వేల టన్నుల కంటె ఎక్కువ దిగుబడిరాదని, 20 రోజుల క్రషింగ్‌కు కూడా సరిపోదని తెలిసింది. ఈ ఏడాది కొత్తగా చెరకు వేయనందువల్ల ఫ్యాక్టరీ భవిష్యత్తు దోలాయమానంగా తయారైంది. చెరకు పంట కోసం పదివేల ఎకరాలకు నీరు అందింపగలమని, లోకల్ జేఎన్ చేయగలమని నీటిపారుదల శాఖాధికారులు యిచ్చిన హామీలు నెరవేరలేదు. వేసిన మేరకు చెరకు పంటకు సక్రమంగా నారందలేదు. ఆయకట్టు ప్రాంతంలో రైతులు చెరకు వేసేందుకు భయపడి వెనుకంజ వేస్తున్నారు.

దీనివల్ల ఫ్యాక్టరీ సీజన్ అడు నెలల్లో కనీసం 1,80,000 టన్నుల చెరకు అయినా లభిస్తే క్రాషింగ్ జరిగేది. అతి తక్కువ చెరకు రావటంవల్ల గత పన్నెండేళ్లుగా ఫ్యాక్టరీకి ఏటా కోటిరూపాయలు కొప్పున దాదాపు 12 కోట్ల రూపాయలు వరకు నష్టం వచ్చిపుంటుందని వినికిడి.

వెనుకబడిన జిల్లా అయిన నల్లగొండ పారిశ్రామికాభివృద్ధిని ఆశించి ఏర్పాటు చేసిన చక్కెర ఫ్యాక్టరీని ఎత్తివేస్తే ఉన్న 500 పర్మినెంట్, కాజువల్ కార్మికులు నిరుద్యోగులుగా మారతారు. ఫ్యాక్టరీ జీనరల్ మేనేజర్ చెరకు పంట అభివృద్ధికరకు ఆయకట్టు ప్రాంతంలోని మూసీనదీ తీరంలో ఊట బావుల ద్వారా చెరకుపంట సేద్యానికి యన్.యన్.యఫ్ అధ్ డైరెక్టర్ బోర్డు సమావేశంలో ప్రతిపాదించారు. మూసీ నదిలో ప్రభుత్వం ఊట బావులను ఇదివరకోనే ప్రారంభించింది. నేరేడువర్ల మండలంలో 19, దామరవర్ల మండలంలో 5, చేమురుపల్లి మండలంలో 23 బావుల నిర్మాణం పూర్తికాలేదు.

నేరేడువర్ల, దామరవర్ల మండలాల్లో మూసీ నదిలోని ఊటబావులు పన్నెండు నెలలు నీరు సరఫరా చేస్తాయి. వాటిని పూర్తి చేసేందుకు ఇంకా 17 లక్షల రూపాయలు కావాలి. ఈ మొత్తం బోర్డు భరించాలని ప్రతిపాదించినట్లు వినికిడి. ఈ ఊటబావుల క్రింద సుమారు 2511 ఎకరాలు సేద్యమవుతాయి. బోర్డు ఈ కార్యక్రమం చేపడితే, ఫ్యాక్టరీ మూతపడే ప్రమాదం తప్పుతుంది. (కం)

రైతులకు విత్తనాలు

నరసాపురం, జులై 6 : నరసాపురం డివిజను 12మండలాలలోను పెద్యాలు తరగతుల పన్నకాడు రైతాంగానికి ఖరీఫ్ పంటకుగాను 200 కిట్లు విత్తనాలు పంపిణీ చేసినట్లు వ్యవసాయశాఖాధికారి శ్రీ టి. సాంబశివరావు చెప్పారు.

8 మండలాలలో ఒక్కొక్క మండలానికి 30 కిలోలు గల పచిహేదేసికిట్లు, 4 మండలాలలో పదహారేసి కిట్లు అయా మండల అధ్యక్షులు జాబితా అనుసరించి పంపిణీ చేసినట్లు తెలిపారు.

చేసిన తప్పుమళ్ళక తడి అందక ఎండిపోతున్నాయని సకాలంలో వర్షాలు లేక కాల్వలో నీరు లేక ఈ డివిజనులో రైతాంగం ఆందోళన చెందుతున్నారు.

ఆదర్శ వైద్యుడు

శ్రీ కార్వేటినగర్ ఆస్థాన వైద్యుల వరంపరలో చిట్ట చివరివారు శ్రీ తలుపూరు నాగేశ్వరరావు వంశులుగారు. వీరి వంశీయులు క్రీ॥శ॥ 1367 నుండి 1951 వరకు సాలూరు-కార్వేటినగర రాజ వైద్యులుగ నుండిరి. వీరి చికిత్సా విధానములున్నియును ప్రాచీన నాగార్జున-సలంద-విక్రమశీల మహా విశ్వ విద్యాలయములలో బోధించబడినవి.

ఇక జ్యోతిష్య శాస్త్రంలో దక్షిణ భారతంలో సుప్రసిద్ధులు.

ప్రస్తుతం చిత్తూరుజిల్లా పలమనేరు తాలూకాలోని వెంకటగిరి కోటలో నున్నారు. వీరు ఎంతోమందికి ఉచితంగా వైద్య సేవ చేస్తున్నారు. వైద్య చికిత్సలకు సంబంధించిన చిన్న చిన్న చిట్కాలను ఎన్నింటినో వీరు పత్రికాముఖంగా ప్రచురించారు. ఆంధ్రపత్రికలో వైద్య విషయాలను తెలియజేస్తూ వీరు ఎన్నో వ్యాసాలను రేఖలను రాసారు. నిగర్వి, నిరాహంబరుడు అయిన శ్రీ నాగేశ్వరరావుగారు ఇప్పటికీ వైద్యశాస్త్ర పరిశోధనలో నిమగ్నులై పనిచేస్తూనే ఉన్నారు. (బి.వి)

పేద విద్యార్థులకు పలకలు, పుస్తకాలు

రాయలసీమ పద్మశాలియ సంఘ అధ్వర్యంలో జరిగిన సభలో ప్రొద్దుటూరు, మునిసిపల్ చైర్మన్ శ్రీ చెన్నా వెంకటసుబ్బన్న పేద విద్యార్థులకు పలకలు, పుస్తకాలు బహూకరిస్తున్న దృశ్యం.

ప్రొద్దుటూరు, జులై 6 : రాయలసీమ పద్మశాలీయ సంఘం అధ్వర్యంలో దాదాపు మూడు వందల మంది పేద విద్యార్థులకు పలకలు, పుస్తకాలు బహూకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి రాయలసీమ పద్మశాలీయ సంఘం అధ్యక్షుడు శ్రీ వడ్డి సుబయ్య అధ్యక్షత వహించారు. తల్లిదండ్రులు పేదరికం అనుభవిస్తున్నా తమ పిల్లల భవిష్యత్తు పట్ల శ్రద్ధ వహించి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని అయన కోరారు. తమ సంఘం పడిన త్వరలో రాయలసీమలోని వివిధ జిల్లాలలో యిలాంటి కార్యక్రమాలను చేపట్టగలమన్నారు. సామూహిక వివాహాలను భవిష్యత్తులో జరిపించేయోచనలున్నాయన్నారు. మాజీ అధ్యక్షుడు శ్రీ డా॥ పి. కె. పరహాలు, కార్యవర్గసభ్యుడు శ్రీ గోరెంట్ల సిద్ధేశ్వర్, పట్టణ సంఘ అధ్యక్షుడు శ్రీ బొలిశెట్ల గురప్ప తదితరులు మాట్లాడారు.

ప్రొద్దుటూరు మునిసిపల్ చైర్మన్ శ్రీ చెన్నా వెంకటసుబ్బన్న పిల్లలకు సంఘ ప్రవాస కార్యదర్శి శ్రీ జింకా సుబ్రమణ్యం నిర్వహించారు. కార్యదర్శి శ్రీ వాని వెంకట్రాయుడు కృతజ్ఞతలు తెలిపారు. (కం)

దినఫలం

గంటల పంచాంగం

శ్రీ ప్రభవనామ సం. ఆషాఢమాసం శు. ఏకాదశి మంగళవారం.

1987 వ సం. జులై 7: మంగళవారం శు. ఏకాదశి : రా. 10.39 విశాఖ : రా. 10.35, శేషవర్జ్యం : 6.37 వరకు. వర్జ్యం: రా. 2.16 మొదలు 3.44 వరకు.

1987వ సం. జులై 8 : బుధవారం శు. ద్వాదశి : రా. 7.57 అనూరాధ : రా. 8.40, వర్జ్యం : రా. 1.41 మొదలు 3.07 వరకు.

7-7-1987 మంగళవారం శక సం. 1909-ఆషాఢం-16

మేషం: అన్ని విధాలా అభివృద్ధి కరమైన దినం, వ్యాపారం సానుకూలమవుతుంది. ఉద్యోగంలో ప్రగతి కనిపిస్తుంది, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

వృషభం: పరిస్థితులు మీకు అనుకూలమే. మంచి ప్రోత్సాహం లభిస్తాయి. ఈ దినం విందులు వినోదాలతో హాయిగానే అగత్యం ఏర్పడుతుంది. ప్రయాణాలు కొంత శ్రమకరమైనా మేలే.

మిథునం: తెలివితేటలతో ఒకానొక గడ్డు పరిస్థితిని దాటుకోగలుగుతారు. మీ తెలివితేటలు యితరులకు బాధాకరమవుతుంది, మనసుకు చెప్పరాని అసంతృప్తిని చేకూర్చుతాయి.

కర్కాటకం: ఉన్నత స్థాయి వ్యక్తుల సహాయ సంపత్తి యున్నది. ఒకానొక విషయంలో ఆశయ సిద్ధికి నిర్విరామంగా కృషి చేయాలి.

సింహం: ఆలోచన ప్రభావంతో ఒకానొక విషయం అనుకూలంగా సాధించుకొంటారు. వృత్తి యందు అభివృద్ధి కనిపిస్తుంది. అధికారులవలన మేలున్నది.

కన్య: అన్ని విధాలా అభివృద్ధికరమైన దినం. దూర ప్రాంతాలకు పోగలుగుతారు కొందరు. కొందరకు నూతన వ్యక్తుల సహకారం లభిస్తుంది.

తుల: శ్రమ తప్పకున్నా, కార్యసాధన అవుతుంది. నలుగురిలో గౌరవం అని అనిపించుకోగలుగుతారు. ప్రయాణ మూలకంగా మేలున్నది.

వృశ్చికం: ఉద్యోగ పరిస్థితులు కొంత మెరుగ్గా ఉంటాయి. ఉత్తేజం కలుగుతుంది. వాహనం కొనుగోలు చేయుటకు ఆస్కారమున్నది. అతోపనులు జరుగుతాయి.

ధనుస్సు: శ్రమించి అయినా ఒకానొక విషయం సాధించుకొంటారు. మంచివారి అభిమానం చేకూరుతుంది. ఆదాయమున్నది. శుభవార్తా శ్రవణం.

మకరం: దూర ప్రాంతాలకు పోగలుగుతారు. అదవా కొందరకు విదేశీయానం చెప్పదగిన అంశం. చుట్టుప్రక్కలవారితో గొడవలు రాకుండా చూడుకోవాలి. మేలైన దినం.

కుంభం: ఉద్యోగంలో కొంత శ్రమయున్నది. అయినా ఫలితం మేలు కలిగించేదే. అనుకూలవ్యక్తుల సహాయమున్నది.

మీనం: ఆదాయమున్నది. పది మంది ఆదరణ యున్నది. వృత్తి యందు పెంపు చేకూరుతుంది. స్థితి యందు మెరుగు కనిపిస్తుంది. రాజకీయంగా మేలే.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

రసవద్ఘట్టాలు

రచన : శ్రీ దాసపల్లి హనుమచ్ఛాత్రి.

ప్రచురణ: రచయితనిర. 1/74ఎ గాంధీనగర్, కడప - 516004.

మూల్యం : రు. 15/-

"మహాపురుషుల జీవితాలను సంబంధించిన రసవత్తరమైన పన్నిదేశాలను గ్రంథస్థం చేసేవారు మనలో అరుదు. ఇలాంటి రసవద్ఘట్టాలు పరిత్ర రచన లెంతో రోచకమైనవి. ఇవి శ్రీ వెంగా వెంకటప్పయ్యగారి మాటలు.

"దేశ విదేశాలను చెందిన మేధావులు, కవులు, గాయకులు, శాస్త్రవేత్తలు, నటులు, రాజనీతి విశారదులు దేశభక్తులు మున్నగువారి జీవితాల్లోని రసవద్ఘట్టాల సంగ్రహమీ గ్రంథం.

ఇది శాస్త్రిగారిమాట.

ఇక నా మాట. వేదం వేంకటరాయ శాస్త్రిగారితో అరంభించి "మహాత్ముడు మూలవ్య". అనే శీర్షికతో మునిసే యీ గ్రంథంలో ఏభైమంది సుప్రసిద్ధ దేశ విదేశవ్యక్తుల జీవితాలను సంబంధించిన వాగ్విశిష్ట రసవద్ఘట్టాలున్నాయి.

వన్నాలాల్‌షాహ్, బల్గారి రాఘవ, మోతీలాల్ నెహ్రూ, బులుసు సాంబమూర్తి, అదిభట్ల నారాయణదాసు, విశ్వకవి, బ్రెర్నార్డ్‌షా, గాంధీ, కర్జన్ వైదేశిక ప్రవీణ సుబ్బన్న- ఇత్యాదులు దీనిలో దర్శనమిస్తారు. అయా సందర్భాల్లో ఆ విశిష్ట వ్యక్తుల వర్యులు మొదలుగా విడదు విచేదన పరచు గల ఇందలి విషయం "అవును" అని పాఠకునిచే అనిపిస్తుంది.

"మూంగీత" శ్లోకాలు నూటయేడు దిగా. చివర ఉన్నాయి. అదే "వ్యాస తాతయ్య" చెప్పిన అసలు భగవద్గీత- అని సాధిస్తుంది.

యుద్ధభూమిలో ఇంత దోరకి అవకాశం ఉండదనే అభిప్రాయంలోనే సోమయాజి సంగ్రహించి చెప్పడం ఒక విధంగా యీ వ్యాసకర్తకి యిలా వ్యాస రచనకి ప్రోత్సాహకం అయి వుంటుందని నేననుకున్నాను.

కర్మయోగ సాంఖ్యయోగాలు అయా అధ్యాయాలలో ముందు వెనుకలుగా చెప్పడం. అధ్యాయనామానికి సంబంధ మున్యంగా కలగావులగంగా చెప్పడం- ఇలాంటి విరుద్ధ పద్ధతిని వ్యాసులవారు సడిచి ఉండరు. శిష్యులు దూర్చిన దోషాలు వాసాలు స్పష్టమౌతున్నాయి, అని వ్యాసకర్త ఉద్దేశం.

బాగా తెలిసిన పెద్దలు దీనిని చదివి ఏమి నిర్ణయిస్తారో మరి!

మూల్యము : రు. 5-00లు.

భగవద్గీత విశ్వజనీనం అని యీనాడు ఎవ్వరూ చెప్పవలసిరాలేదు. త్రిమతాచార్యులు దానికి భాష్యాలు వ్రాశారంటే దాని విశిష్టత వివరించ నక్కరలేదు. ప్రాచ్య పాశ్చాత్య విద్వాంసులు ఏకోక్తిగా స్వీకరించిన ఏకైక తాత్త్వికగ్రంథం భగవద్గీత. జాతీయ గాంధీజీ గీతను ధారణయుం దూనటి మేధీతగా అభిధానించాడు. తెలుగులో అది పదనడుగా పద్యముగా చివరకు బుర్రకథగా కూడా దూపాంతరాలు సంతరించుకున్నది.

ఇప్పుడు సమీక్షించే ఈ "భగవద్గీత" ఒకరకమైనది. ఇది సరాసరి అనువాదం కాదు. భగవద్గీతపై విమర్శాత్మకమైన వ్యాసం.

యుద్ధరంగం పాఠశాలా అయిందా? అనుచితం- అని యీ వ్యాసం చెపుతుంది. అధ్యాయాలకి అధ్యాయాలు వ్యాస శిష్యులు కూర్చినవని వివరిస్తూ "మూలగీత"కి ఇవి "అనుబంధాలు"- అని ఒక "గొడ్డలిపెట్టు"గా రూపొందిన వ్యాసం ఇది.

"భారత" "పార్థ"- శబ్ద సంబంధం మొదలుగా విడదు విచేదన పరచు గల ఇందలి విషయం "అవును" అని పాఠకునిచే అనిపిస్తుంది.

"మూంగీత" శ్లోకాలు నూటయేడు దిగా. చివర ఉన్నాయి. అదే "వ్యాస తాతయ్య" చెప్పిన అసలు భగవద్గీత- అని సాధిస్తుంది.

యుద్ధభూమిలో ఇంత దోరకి అవకాశం ఉండదనే అభిప్రాయంలోనే సోమయాజి సంగ్రహించి చెప్పడం ఒక విధంగా యీ వ్యాసకర్తకి యిలా వ్యాస రచనకి ప్రోత్సాహకం అయి వుంటుందని నేననుకున్నాను.

సురభారతి ప్రచురణలు

దక్షిణామూర్తి స్తోత్రమ్

వ్యాఖ్యాత : శ్రీ యల్లంరాజు శ్రీనివాసరావు

ప్రాప్తిస్థానం : కార్యదర్శి, సురభారతి సమితి, ఉస్మానియా యూనివర్శిటీ కాంపస్ హైదరాబాదు-7

మూల్యం : రు. 4/-

పారమార్థికంగా ప్రకృష్టమైన ఎఱుకనూ, వైహారంగా విద్యాధనాదినీ ప్రసాదించే దైవమూర్తి దక్షిణామూర్తి. ఈ విషయం ఆ మూర్తికి సంబంధించినదంత్రంవల్ల తెలుస్తూంది. జ్యోతిష్కులు దక్షిణామూర్తిని ఉపాసించేవారై సంహితాత్రయాత్మకమైన జ్యోతిశ్శాస్త్రమును స్వాధీనం చేసుకుంటారని తెలిసిన పెద్దలవల్ల ఎన్నదో విన్నాను. ఒకింతమేర స్వానుభవమునో ఈ మాట అంటున్నాను.

వరమాన్నుడే దక్షిణామూర్తి. ఆ మూర్తికి దక్షిణ-వామ అని రెండు మూర్తులు. దక్షిణామూర్తి జ్ఞానశక్తి కాగా వామదమూర్తి క్రియాశక్తి అవుతుంది. మూర్తి రహస్యమైన పరమాత్మునకు జ్ఞానమే రూపం... క్రియాశక్తి జగదాదిష్కరణకు జనయిత్రి. సంహితా దృష్టితో రెండూ ఒకటే. ఆ ఒక్కటే శిష్యుడు, గురువు, పరమాత్మకాగా ఆ లాటి శాశ్వతునకు నమస్కారం, అని యీ స్తోత్రము వందలి శ్లోక చతుర్థచరణం చెప్తుంది.

"తస్మై శ్రీ గురుమూర్తయేనమఇదం
శ్రీ దక్షిణామూర్తయే-"

బాహ్య ప్రపంచమునందు అజ్ఞాన మూర్తి శిష్యుడుకాగా జ్ఞానమూర్తి గురువవుతున్నాడు. ఇదే యీ స్తోత్రం అంతర్యం. ఆయా సృష్టిరహస్యమును తొమ్మిది శ్లోకాలకూ మకుటముగా ఉన్న సైపాదముతో ఆదిశంకర జగద్గురువు జీవులోకానికి ఉపదేశించారు.

ఈ స్తోత్రమునందలి శ్లోకాలు తొమ్మిదే అలాంటి తొమ్మిదిశ్లోకాంసారంశభరిత శ్లోకంలో ఉంది. ఇంత చిన్న స్తోత్రములో విశ్వనిష్ఠా పనిపుణ సిద్ధాంతాన్ని అంతర్నింపుగా నిర్వచించడంగా చెప్పడం వల్లనే ఆదిశంకరుడు జగద్గురువయ్యాడు. ఆయా పరమ రహస్యమును సులభంగా అర్థం చేసుకునే శైలిలో శ్రీ శ్రీనివాసరాయడు వ్యాఖ్యానించాడు. అయితే అప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ మరియు రాజకీయాల వల్లనైతేనేమి, ప్రతిపక్ష పార్టీల వ్యతిరేకతవల్ల నైతేనేమి ఆ గ్రంథ కాప్తి వేదం వరకైంది. కొందరు పట్టణ ప్రముఖులు మిర్యాలగూడ విద్యా సమితిగా ఏర్పడి ప్రయివేట్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు 1979 నుండి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతూ ఎట్టకేలకు 1980లో డిగ్రీ కళాశాలను ప్రారంభించారు.

డిగ్రీ కళాశాలకు భవనం లేక స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే సుమారు నాలుగు సంవత్సరాలు నిర్వహించారు. రాను రాను జూనియర్ కళాశాలలో విద్యార్థుల సర్దుపెరిగింది. వారు ప్రయివేట్ కళాశాలను తరలించాలని కోరటంతో గత మూడు సంవత్సరాలుగా డిగ్రీ కాలేజీని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు.

గత సంవత్సరం కళాశాల యాజమాన్యంవారు సుమారు లక్ష ఇరవై వేల రూపాయలతో రెండెకరాల భూమిని కొన్నారు. మరో రెండెకరాల భూమిని దానంగా సేకరించారు. కళాశాల భవన నిర్మాణానికి తెలుగు గ్రామీణ పథకం పథకం క్రింద ప్రభుత్వం సుమారు 4 లక్షల రూపాయలు మంజూరు చేసింది. యాజమాన్యంవారు భవన నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు.

నిధులన్నీ భవనానికి కేటాయించారు. ఆ తర్వాత ప్రభుత్వం 50 వేల రూపాయలే యివ్వడంతో గత ఆరు నెలలుగా సిబ్బందికి, అధ్యాపకులకు జీతాలు యివ్వలేని పరిస్థితి ఏర్పడింది. కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. (క)

నెల్లూరుజిల్లాలో పశువైద్యశాల భవనాలకి రు. 30 లక్షలు గ్రాంటు

వెంకటగిరి, జులై 6 : నెల్లూరుజిల్లాలోని 46 మండల కేంద్రాలలో 40 కేంద్రాలలో పశువైద్యశాల భవనాల నిర్మాణానికి జిల్లాపరిషత్ చైర్మన్ 30 లక్షల రూపాయలు మంజూరు చేశారని, ఇదివారి చారిత్రాత్మకమైన విషయమని రెవెన్యూశాఖ మంత్రి శ్రీ యన్. శ్రీనివాసులు రెడ్డి ఇటీవల తిరుపతి మండలకేంద్రం సందర్శించిన సందర్భంగా తెలియజేశారు.

ఎగడ- కోట, కొత్తపట్నం, సంగం మండల కేంద్రాలలో పశువైద్యశాల భవన నిర్మాణానికి రు. 2.25లక్షలు మంజూరు అయి, నిర్మాణ కార్యక్రమం కొనసాగుతోందని అయన చెప్పారు. (వి)

సాగర్ నిర్మాణాల సర్కిల్ శ్రీశైలంకు మారుతుందా?

మిర్యాలగూడ, జులై 6: నాగార్జున సాగర్ ఎడమ కాలువ నిర్మాణాల సర్కిల్‌ను శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సర్కిల్‌గా మార్చనున్నట్టు తెలిసింది. స్థానిక ఎడమ కాలువ నిర్వహించి రాష్ట్ర హైకోర్టులో దేనిన ఏటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆంజనేయులు ఇచ్చిన తీర్పు దృష్ట్యా ఈ మార్పులు జరగనున్నట్టు తెలిసింది.

రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ ఎడమ కాలువ సర్కిల్ నిర్వహించిన జారాల ప్రాజెక్టులు తరలించాలనితత్ఫలితంగా తీర్చేసింది. అయితే దీన్ని సవాలుచేస్తూ స్థానిక ఉద్యోగులు హైకోర్టులో ఏటిషన్ వేశారు. అనేక సంవత్సరాలుగా ఈ సర్కిల్‌లో పున్న ఉద్యోగులను సుదూర ప్రాంతాలకు బదిలీచేయటం సమంజసమని, ఏటిషనర్ల తరపు న్యాయవాది శ్రీ యస్. రామచంద్రరావు వాదించారు. అయితే ప్రభుత్వ న్యాయవాది సాగర్ ఎడమ కాలువ ఉద్యోగులకు నష్టపరిహారంగా శ్రీశైలం ఎడమ కాలువ సర్కిల్ పనులు అనుబంధం చేయగలమనటంతో న్యాయమూర్తి శ్రీ ఆంజనేయులు సాగర్ ఎడమకాలువ పనులన్ని శ్రీశైలం ఎడమ కాలువ గట్టుకు అనుబంధం చేయవల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ జూన్ 25 న తీర్పునిచ్చారు.

జూన్ 30 నుండి సాగర్ ఎడమ కాలువ సర్కిల్ నిర్వహించిన జారాల ప్రాజెక్టులు తరలించాలని పుండగా హైకోర్టు తీర్పువల్ల ఆ పని ఆగిపోయినట్టు తెలిసింది. అయితే శ్రీశైలం ఎడమ గట్టు కాలువ పనులకు అనుబంధం చేస్తూ త్వరలో ప్రభుత్వ ఆదేశాలు రాగలవని, ఈ విషయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమాలోచనలు జరుగుతున్నారని తెలిసింది.

కాలేజీకి నిధులకొరత

మిర్యాలగూడలోని కొండూరు నర్సయ్య డిగ్రీకాలేజీ నిధుల కొరతవల్ల మూతపడనున్నట్లు తెలిసింది. కాలేజీ తెర్చవల్లకు. సిబ్బందికి గత ఆరునెలలుగా జీతాలు యివ్వలేదు. ఈ ఏడాది వారు చదువుచెప్పడానికి సిద్ధంగాలేనట్లు తెలిసింది. దీనికి నిదర్శనమా అన్నట్టు ఈ కాలేజీలో మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులకు ప్రవేశాలు నిలుపుదల చేశారు. రెండవ, మూడవ సంవత్సరం డిగ్రీ కోర్సు బి.ఎ, బి.కాం. విద్యార్థుల పరిస్థితులు ఈ ఏడాది ఈ కళాశాలలో తరగతులు నిర్వహిస్తారా, లేదా అనే అనుమానంతో అయోమయంలోపడిపోయారు.

పదేళ్ళ క్రితం మిర్యాలగూడలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం వెంకటాద్రిపాలెం గ్రామ శివారులో సుమారు 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాడు. అయితే అప్పుడు అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ మరియు రాజకీయాల వల్లనైతేనేమి, ప్రతిపక్ష పార్టీల వ్యతిరేకతవల్ల నైతేనేమి ఆ భూమి కాప్తి వేదం వరకైంది. కొందరు పట్టణ ప్రముఖులు మిర్యాలగూడ విద్యా సమితిగా ఏర్పడి ప్రయివేట్ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు 1979 నుండి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతూ ఎట్టకేలకు 1980లో డిగ్రీ కళాశాలను ప్రారంభించారు.

డిగ్రీ కళాశాలకు భవనం లేక స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే సుమారు నాలుగు సంవత్సరాలు నిర్వహించారు. రాను రాను జూనియర్ కళాశాలలో విద్యార్థుల సర్దుపెరిగింది. వారు ప్రయివేట్ కళాశాలను తరలించాలని కోరటంతో గత మూడు సంవత్సరాలుగా డిగ్రీ కాలేజీని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు.

గత సంవత్సరం కళాశాల యాజమాన్యంవారు సుమారు లక్ష ఇరవై వేల రూపాయలతో రెండెకరాల భూమిని కొన్నారు. మరో రెండెకరాల భూమిని దానంగా సేకరించారు. కళాశాల భవన నిర్మాణానికి తెలుగు గ్రామీణ పథకం పథకం క్రింద ప్రభుత్వం సుమారు 4 లక్షల రూపాయలు మంజూరు చేసింది. యాజమాన్యంవారు భవన నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు.

నిధులన్నీ భవనానికి కేటాయించారు. ఆ తర్వాత ప్రభుత్వం 50 వేల రూపాయలే యివ్వడంతో గత ఆరు నెలలుగా సిబ్బందికి, అధ్యాపకులకు జీతాలు యివ్వలేని పరిస్థితి ఏర్పడింది. కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. (క)

"పరాశక్తి"లో వేలు, నూతన్‌ప్రసాద్, కపిల్‌దేవ్

జూలై రెండవవారంలో "పరాశక్తి"

శ్రీ వాణీ క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత యన్.వి. సుబ్బరాజు కథ... సమర్పణలో రూపొందిన పూర్తి కెంటిమెంట్ కథాచిత్రం "పరాశక్తి" అన్ని కార్యక్రమాల్ని పూర్తి కావించుకుంది. సెన్సార్ కార్యక్రమాన్ని కూడా యిటీవల పూర్తి చేసుకుంది. సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ ఫిలిమ్ సర్టిఫికేషన్ యీ చిత్రానికి "ఎ" సర్టిఫికేట్‌ను యిచ్చింది.

కుటుంబ కథాచిత్రాల కథనుడిగా "స్నేహబంధం, గౌరి, పుట్టింటి గౌరవం, ఒకే రక్తం" మున్నగు సెంటిమెంట్‌తో కూడిన కథాచిత్రాల్ని అందించిన ప్రముఖ నిర్మాత యన్.వి. సుబ్బరాజు మారిన ట్రెండ్‌కు అనుగుణంగా యిటీవల పూర్తి యాక్షన్ చిత్రాల్ని నిర్మించారు. మళ్ళీ గతంలో తాము రూపొందించిన చిత్రాలన్నింటిలో "పరాశక్తి" చిత్రాన్ని ఓ చక్కని కథాచిత్రంగా రీర్చిదిద్దారు. జూలై మాసం రెండవవారంలో యీ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

అన్ని తరగతులవారిని నచ్చేరీతిలో ఓ విభిన్న కథాగమనంతో రూపొందిన జూలై రెండవవారంలో విడుదలకు సిద్ధమైన "పరాశక్తి" చిత్రంలో నటీ మాధవి ప్రధాన భూమికను నిర్వహించగా గమ్మత్తయిన లాయర్లుగా నూతన్‌ప్రసాద్-వేలు రెండు గమ్మత్తయిన భూమికల్ని నిర్వహించారు. కపిల్‌దేవ్, వినోద్, రమణమూర్తి, జయప్రకాష్, డా॥ శివప్రసాద్, రాజశేఖరరెడ్డి, రమ్, పవిత్ర, కృష్ణవేణి, అనూరాధ, పద్మ యితర ముఖ్య పాత్రల్ని పోషించారు.

పూనల సంధ్యలలను సమకూర్చిన ఈ చిత్రానికి పాటలు-అప్పలాచార్య, సంగీతం-రాజ్...కోటి, కెమెరా-యస్. యస్. రాజు, ఎడిటింగ్-గౌతంరాజు, కళ-రవీందర్, నృత్యాలు-శివశంకర్... ప్రేమ్, సహకార దర్శకుడు- నాయిని నరేంద్రమోహన్, ప్రొడక్షన్-రత్నారావు ముఖ్య సాంకేతికవర్గం. కథ...సమర్పణ-యన్.వి. సుబ్బరాజు, నిర్మాత-యన్.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు

నం. 22/1987 తేది 15-5-87నకు సవరణ నెం. I

ఈ క్రింద తెలిపిన పనికిగాను యీ క్రింది సంతకందారునిచే 29-7-87 నాడు ఉ. 11 గంటలకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

పని వివరణ	పని నుమూడు విలువ రూ.	డిపాజిట్ చేయవలసిన దరావతు రూ.
గుంతకల్లువద్ద ప్రస్తుతంగల ఎం.డి. డీసెల్ లోకోషెడ్‌ను హోం 150 ఎంజి డీసెల్ లోకోసగా విస్తరణ చేయుట. బి) కాంక్రీటింగ్ రిపైర్ షెడ్. బి) వైట్ రిపేర్ బే, సి) వీల్ లేత్ షెడ్	36.75 లక్షలు	50,000/-

దరావత్తు చెల్లింపునకు ఆఖరు తేది మరియు సమయం:	28-7-87 మ. 2-30 గంటల వరకు
టెండరు డాక్యుమెంట్లు దానిలుపట్ట ఆఖరు తేది మరియు సమయం:	29-7-87 ఉ. 11 గం॥
రూ. 31-85 లను స్వయంగా చెల్లించి టెండరు ఫారములను పొందు తేది:	20-7-87
రూ. 41-85లను చెల్లించి పోస్టు ద్వారా టెండరుఫారాలు పొందు తేది	13-7-87
టెండర్లు తెరచు తేదీ మరియు సమయం :	29-7-87 ఉ॥ 11-30 గంటలకు

ఇతర వివరాలు యథాతథంగా వుండును.

చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్)
PUB 214/87-88 సికిందరాబాద్

తూర్పుగోదావరి జిల్లాలోని షెడ్యూల్డుకులముల స్త్రీలకు కుట్టు శిక్షణా

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలసీకి వంశీమ కొలి యస్. సి. వెల్ఫేర్ వారిచే కాకినాడలో నిర్వహింపబడుచున్న కుట్టుశిక్షణా కేంద్రము × దుస్తుల తయారీ కేంద్రమునందు శిక్షణ పొందుటకుగాను శేషము స్త్రీ అభ్యర్థుల నుండి తెల్ల కాగితముపై ఈ క్రింది నమూనాలో దరఖాస్తులు 20-7-87 సాయంత్రము 5-00 గంటలు లోపుగా కోరబడుచున్నవి. శిక్షణా తరగతులు 01-8-87 నుండి ప్రారంభింపబడును. శిక్షణా కాలము 12 నెలలు. నెలకు ఒక్కింటికి రూ. 50/-లు చొప్పున స్టైపండు ఇవ్వబడును. శిక్షణా సంతరమునిర్వహింపబడుపరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఒక్కొక్క కుట్టు మిషను ఉచితముగా ఇవ్వబడును. సంవత్సరాదాయము రూ. 12,000/- లోపున ఉన్న అభ్యర్థులు అర్హులు. అర్హికముగా వెనుకబడిన తరగతుల వారి విషయములో సంవత్సరాదాయము రూ. 3,600/-లకు మించి యుండరాదు. అభ్యర్థులు ఈ క్రింది నమూనాలో ఉన్నతులు కలిగియుండవలెను.

1. జమీన్ విద్యార్హత : 8వ తరగతిలో ఉత్తీర్ణులైయుండి చదువుట, వ్రాయుట స్పష్టంగా వచ్చి యుండవలెను.
2. ఖాళీల సంఖ్య : ఎస్.సి. ఎస్.టి.సి. బి.సి.సి. జె.సి.సి. మొత్తం
   కుట్టుశిక్షణా కేంద్రము : 18 1 1 20
   దుస్తులతయారీ కేంద్రము : 18 1 1 20
3. వయో పరిమితి : 31-7-87 నాటికి 18 సంవత్సరములు నిండి 30 సంవత్సరములు లోపు ఉండవలెను. ఆవగా అభ్యర్థి 31-7-87 మధ్య జన్మించియుండవలెను.

దరఖాస్తు నమూనా

1. దరఖాస్తుదారుని పూర్తి పేరు : (పిడి అక్షరములో)
2. పూర్తి చిరునామా :
3. వయస్సు, పుట్టిన తేది : (దృవ పత్రము జతచేయవలెను)
4. కులము/మతము(దృవపత్రము జతచేయవలెను) :
5. విద్యార్హతలు(దృవపత్రము జతచేయవలెను) :
6. వివాహితము/అవివాహితము :
7. జన్మ స్థలము జిల్లా..... మండలం..... గ్రామము.....
8. ప్రస్తుత వృత్తి :
9. అభ్యర్థిని ఇంతకు పూర్వము ఇదే శిక్షణా కేంద్రములో శిక్షణ పొందియున్నదా : అట్లయిన ఏ సంవత్సరమునందు :
10. తల్లి/తండ్రి/సంరక్షకుని వివరములు :
   ఎ. పేరు :
   బి. చిరునామా :
   సి. జీవనత్వము :
   డి. వృత్తి :
   ఇ. సంవత్సరాదాయము :
   ఈ. దరఖాస్తుదారునితో కలసి మొత్తము పిల్లల సంఖ్య :
   (తండ్రి జీవించియుండనిపక్షములోమాత్రమే సంరక్షకుని ఆదాయము పరిగణలోనికి తీసికొనవలెను.)
11. వివాహితురాలైన దత్త వివరములు :
   ఎ. పేరు :
   బి. చిరునామా :
   సి. వృత్తి :
   డి. సంవత్సరాదాయము :
   ఇ. పిల్లల సంఖ్య :
12. ఇతర వివరములు :
13. పైన తెలిపిన వివరములన్నియు నిజమని ధృవీకరించుచున్నాను.

తల్లి/తండ్రి/సంరక్షకుని సంతకము దరఖాస్తుదారుని సంతకము.

స్థలము :
తేది :

పైనమూనాలో తెల్ల కాగితముపై విడి అక్షరములతో పూర్తి వివరాలతో దరఖాస్తులు తి. 20-7-87 సాయంత్రము 5-00 గంటలలోపున ఉప సంచాలకుల వారి కార్యాలయము, సాంఘిక సంక్షేమశాఖ, కాకినాడకు అందునట్లుగా పంపవలెను. ఆ విధముగ వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు.

దరఖాస్తు చేసిన అభ్యర్థులందరూ వారి సొంత ఖర్చులపై 25-7-87 ఉదయము 10.00 గంటలకు ఉపసంచాలకుల వారి కార్యాలయము, సాంఘిక సంక్షేమ శాఖ, రామారావుపేట, కాకినాడ నందు జరుపబడు ఇంటర్వ్యూకు ఒరిజినల్ సర్టిఫికేట్లతో నవే హాజరుకావలెను. ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలింపబడవు. దరఖాస్తుఫారము పూర్తి చేయునప్పుడు నియమ నిబంధనలు పాటించవలయును.

(సం.) బి. మంగ్యాజీ,
ఉపసంచాలకులు,
సాంఘికసంక్షేమశాఖ, కాకినాడ.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

తప్పక చదవండి.

సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ యునాని మెడిసిన్

(సి.సి.ఆర్.యు.ఎం) హైదరాబాద్-50004

సవరణ

ఈ సంస్థలోగల వివిధ వుద్యోగాల నిమిత్తం 16-5-87 నాడు యీ దిన పత్రికలో No. davp 87/58 క్రింద ప్రచురించిన ప్రకటనకు సంబంధించినది.

డ్రగ్‌స్టాండర్డ్ యిజేషన్ యూనిట్ లేబోరేటరీ టెక్నీషియన్‌వుద్యోగానికి సంబంధించిన జీతం స్కేలును రూ. 1320-2040కు బదులు రు. 1200-2040గా సవరించి చదువుకోవలెను.

ఇతర నిబంధనలలో మార్పులేదు

davp 87/199

కలెక్టర్ ప్రొసీడింగ్స్ : హైద్రాబాద్ జిల్లా

భూసేకరణ ప్రకటన

ఫారం - 2

మెమో నెం. D 3/3840/87 తేది 17-6-87

ఈదిగువ షెడ్యూలులో నిర్దేశించిన నాంపల్లిగ్రామం,ముషీరాబాద్ రెవెన్యూ మండలం, హైదరాబాద్ జిల్లా భూమిప్రజాహిత కార్యాలకు అనగా కలక్టరు గారికార్యాలయం నుండి సుజాత స్కూలువరకు రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమై ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టంయొక్క 4(1) సెక్షన్‌లోని నిబంధనలమేరకు యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికీ ఎరుక నిమిత్తం యిందుమూలకంగా నోటీసులు జారీచేయడమైనది. సదరు చట్టంలోని 4వ విభాగపు (2)వ సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు భూసేకరణ (మునిసిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాదు) హైదరాబాదుగారిని, అయన సిబ్బంది మరియు పనివారలను సదరు గవర్నర్ అఫ్ ఆంధ్రప్రదేశ్ యిందుమూలంగా అధికారమిచ్చియున్నాడు. చట్టంలోని సెక్షన్ 5-A క్రింద కలక్టరు విధులను నిర్వర్తించుటకు ప్రత్యేక డిప్యూటీ కలక్టర్, భూసేకరణ (మునిసిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాదు) వారికి అదే చట్టంలోని సెక్షన్ 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు నియమించినారు.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ రెవెన్యూ మండలం : ముషీరాబాద్
గ్రామం : నాంపల్లి

భూమి వివరణ	యజమాని లేదా అక్రమదారుని పేరు	తీసుకోనున్న విస్తీర్ణం
మెట్ట లేదా మాగాణి లేదా పోరంబోకు స.నెం. లేదా పైమాష్ నెం.		
నాంపల్లి గ్రామంలోని (పి.నం. 5-9-213 మరియు 214 నందున్న) ఆర్.సి.సి. స్థంభాల (12)తో కూడిన ప్రహారీ గోడతోపాటు గల ఖాళీ స్థలం భాగం.	మెం॥ లిటిల్ ఫ్లవర్ స్కూల్	96-78 చ.గజములు

కలెక్టర్
హైదరాబాద్ జిల్లా

కలెక్టర్ ప్రొసీడింగ్స్ : హైద్రాబాద్ జిల్లా

భూసేకరణ ప్రకటన

ఫారం - 2

మెమో నెం. D 3/3839/87

ఈ దిగువ షెడ్యూలులో నిర్దేశించిన నాంపల్లి గ్రామం ముషీరాబాద్ రెవెన్యూ మండలం, హైదరాబాద్ జిల్లాలోగల భూమి ప్రజాహిత కార్యాలకు అనగా కలక్టరు గారి కార్యాలయం నుండి సుజాత స్కూలు నాంపల్లివరకు రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమై ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టంయొక్క 4(1) సెక్షన్‌లోని నిబంధనలమేరకు - యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికి ఎరుక నిమిత్తం యిందుమూలకంగా నోటీసులు జారీచేయడమైనది. సదరు చట్టంలోని 4వ విభాగపు (2)వ సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు భూసేకరణ (మునిసిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాదు) హైదరాబాదుగారిని, అయన సిబ్బంది మరియు పనివారలను సదరు గవర్నర్ అఫ్ ఆంధ్రప్రదేశ్ యిందుమూలంగా అధికారమిచ్చియున్నాడు. చట్టంలోని సెక్షన్ 5-A క్రింద కలక్టరు విధులను నిర్వర్తించుటకు ప్రత్యేక డిప్యూటీ కలక్టర్, భూసేకరణ (మునిసిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాదు) వారికి అదే చట్టంలోని సెక్షన్ 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు నియమించినారు.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ రెవెన్యూ మండలం : ముషీరాబాద్
గ్రామం : నాంపల్లి

భూమి వివరణ	యజమాని లేదా అక్రమణదారుని పేరు	తీసుకోనున్న విస్తీర్ణం
మెట్ట లేదా మాగాణి లేదా పోరంబోకు స.నెం. లేదా పైమాష్ నెం.		
నాంపల్లి గ్రామంలోని (పి.నం. 5-9-215 నందున్న) ఖాళీ బాట మరియు ఇటుకలు మరియు అస్బెస్టస్ కప్పుతో నిర్మించిన తాత్కాలిక రట్టడాలతోనూ,పాత ప్రహారీ గోడతోనూగల పూర్తి ప్రాంతం యొక్క భూభాగం.	శ్రీ మీర్ వహీద్ అలీ	68-00 చ.గజములు

కలెక్టర్
హైదరాబాద్ జిల్లా

శింగనమలలో పాఠ్యపుస్తకాల కొరత

శింగనమల, జూలై 6: బడుగువర్గాల పంతేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతూనే వుంది. ఇందులో ఒకభాగంగానే విద్యార్థులకు ఉచిత పుస్తకాల సరఫరానుకూడా ప్రవేశపెట్టింది.ఎస్.సి. ఎస్.టి., బి.సి. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయటం సమంజసమే. అయితే ఓ.సి.ల విద్యార్థుల మాటేమిటీఅని ఆలోచించాల్సి వస్తే వాడు డబ్బుపెట్టి పాఠ్యపుస్తకాలు కొనాలనుకున్నప్పటికీపుస్తకాలు ఎక్కడ లభ్యమవుతాయో తెలీదు.

ఇదే పరిస్థితి''శింగనమల''మండలంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. శింగనమలమండలంలోనున్న ఒకవిద్యార్థులకుపాఠ్యపుస్తకాలుఎక్కడ లభిస్తాయో, తెలియక తికమక పడుతున్నారు. పాఠశాలల్లో పాఠాలు ప్రారంభమవుతున్నా పాఠ్యపుస్తకాలు లేవు.

గతంలో అయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థుల కవసరమగు పాఠ్యపుస్తకాలను డి ప్యూ టీ యిన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు ద్వారా తీసికెళ్ళేవారు. అయితే యీసంవత్సరం శింగనమల డి.ఇ. ఆఫీసుకు పుస్తకాలు రాలేదు. ఇందువల్ల పాఠ్యపుస్తకాలు ఎక్కడ లభిస్తాయో తెలియక యీ మండలంలోని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పలు యిబ్బందుల నెదుర్కొంటున్నారు.

''కులధృవీకరణపత్రమా...అయితే మండలరెవెన్యూ కార్యాలయానికెళ్లండి వారే ధృవీకరిస్తారు'' గెజిటెడ్ ఆఫీసర్ల దగ్గరకు వెళ్ళిన వారికి ఆఫీసర్లు యిచ్చే సమాధానమిది.

విద్యా సంవత్సరం ప్రారంభం కావటంతో విద్యార్థినీ విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం ఎంతేని అవసరమే కదా! ఇకపోతే మండల కేంద్రమైన 'శింగనమల' యందుమూడు ప్రభుత్వ వసతిగృహాలున్న రృష్ట్యా హాస్టళ్లలో చేరగోరేందుకై, విద్యార్థులు తమ దరఖాస్తుతోబాటు, కుల ధృవీకరణ పత్రం అందజేయాల్సివుంది.

ఇందుకై వారు మండల రెవెన్యూ కార్యాలయంచుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. తమ కార్యాలయ పనివత్తిడు లొకవైపు. ఎలెక్షన్ డ్యూటీ మరొక వైపు వుండటంతో యీ సంతకాల ఉద్యమంలో పాలు పంచుకోవటంవారికి చాలా యిబ్బందిగా ఉన్నట్లు తెలుస్తోంది.

కులధృవీకరణ సర్టిఫికెట్ పై గెజిటెడ్ ఆఫీసర్లు ఎవ్వరైనా సంతకం చేయవచ్చని యిటీవల ప్రభుత్వం కొత్త జి.ఓ. (నెం. యం. యస్. 289/28-11-86)ను జారీ చేసినప్పటికీ, యీ కులధృవీకరణ విషయమై 'రికార్డు' (నమోదు) పుస్తకము నందు ''రికార్డు'' చేసుకోవాల్సి వుంది. అందువల్ల మండలంలోని గెజిటెడ్ అధికారు లెవ్వరూ కులధృవీకరణ సర్టిఫికెట్లపై సంతకాలు చేయు విషయంలో విముఖత వ్యక్తపరచినట్లు తెల్సింది. ఇందువల్ల సంతకాల కోసం విద్యార్థులు విధిగా మండల రెవిన్యూ కార్యాలయాని కెళ్ళాల్సి వస్తున్నది.

తక్కిన గెజిటెడ్ అధికార్లు కూడా విద్యార్థులు ఎదుర్కొంటున్న యిబ్బందులను తొలగించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

(కం)

మిలిటరీఇంజనీర్‌సర్వీసెస్

విశాఖపట్నం మేహాద్రిగడ్డ వద్ద జాక్‌వెల్, పంప్‌హౌస్, పంపులెట్లు మరియు సీటిసరఫరా మెయిన్లుపేయు పనికి తగిన తరగతికి చెందిన అమోదిత కాంట్రాక్టర్ల నుండి 18 జూలై 87 నాటికి దరఖాస్తులు చీఫ్‌ఇంజనీర్ డైరెక్టర్ మరియు విశాఖపట్నం జోన్ 9 బిఆర్‌ఎస్‌డి ఏరియా. విశాఖపట్నం పోస్టు, విశాఖపట్నం - 530008చే కోరబడుచున్నవి. ఈ పనికి అందనా ఖరీదు రూ. 8.00 లక్షలు దరావత్తు సొమ్ము రూ. 10,500/- వివరాలను 3 జులై 87 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్‌ను చూడండి.

davp 683 (564) 87

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్

సి. జి. ఓ. కాంప్లెక్స్,
న్యూఢిల్లీ-110003

ఫుట్‌బాల్, వాలీబాల్, బాస్కెట్ బాల్, హాకీ, జిమ్నాటిక్, రెజలింగ్, అథెలిటిక్స్ మరియు జూడో క్రీడలకు సంబంధించిన స్పోర్ట్స్ కిట్స్/ఉపకరణాలు (Year)ను సరఫరా చేయుటకు పేరుగల తయారు దారులు / డీలర్ల నుండి సీలువేసిన టెండర్లు 7-8-87 నాడు అసిస్టెంట్ డైరెక్టర్ (స్పోర్ట్స్) సిఎస్‌వో, సి.ఆర్‌పిఎఫ్. సిజివో కాంప్లెక్స్, లోధిరోడ్,న్యూఢిల్లీ-110003 వారిచే కోరబడి, అదే రోజు ఉ॥ 10 గంటలకు తెరువబడును. సామగ్రిఖరీదును రు 10/-లను ఎం. వో/డ్రాఫ్టుద్వారా చెల్లించి అసిస్టెంట్ డైరెక్టర్ (స్పోర్ట్స్) సిఎస్‌వో ఆఫీస్, సిఆర్‌పిఎఫ్, సి. జి. ఓ. కాంప్లెక్స్, లోధిరోడ్, న్యూఢిల్లీ-3 వారినుండి పొందవచ్చును. సంస్థలు తమ ప్రతినిధులతో నమూనాలకు పంపవలసిందిగా కోరబడుచున్నారు. టెండరు అంగీకరించబడిన మీదట సంస్థలు సప్లయి ఆర్డరు విలువలో 10% సొమ్మును దరావత్తు సొమ్ము క్రింద చెల్లించవలెను, సప్లయి ఆర్డరు జారీచేసిన పిదప 30 రోజులలోగా సరఫరా పూర్తిచేయవలెను. మా ఆఫీసర్ల బోర్డ్‌వారిచే నాణ్యత ఆమోదానికి లోబడి సదుకు చివరిగా ఆమోదించబడును. న్యూఢిల్లికి ఎఫ్ వో ఆర్‌కు సరఫరా చేయవలెను. సరఫరా అందుకోబడిన మీదట 20 రోజులలోగా చెల్లింపు చేయబడును: కొటేషనుగల కవరుమీద Quotation for sports articles due on 7-8-87 అని స్పష్టంగా వ్రాయవలెను. davp 566 (160) 87

కలెక్టర్ ప్రొసీడింగ్స్ : హైద్రాబాద్ జిల్లా

భూసేకరణ ప్రకటన

ఫారం - 2

మెమో నెం. D 3/5245/87 తేది 17-6-87

ఈదిగువ షెడ్యూలులోనిర్దేశించిన నాంపల్లిగ్రామం, ముషీరాబాద్ రెవెన్యూ మండలం, హైదరాబాద్ జిల్లా భూమి ప్రజాహిత కార్యాలకు అనగా కలక్టరు గారి కార్యాలయం నుండి సుజాత స్కూలు నాంపల్లివరకు రోడ్డును వెడల్పు చేయుటకు అవసరమై ఉన్నదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల 1923 యొక్క XXXVIII భూసేకరణ సవరణ చట్టంద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టంయొక్క 4(1) సెక్షన్‌లోని నిబంధనల మేరకు యీ విషయంలో యిందుకు సంబంధించిన వ్యక్తులందరికీ ఎరుక నిమిత్తం యిందుమూలకంగా నోటీసులు జారీచేయడమైనది. సదరు చట్టంలోని 4వ విభాగపు (2)వ సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనడానికి ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు భూసేకరణ (మునిసిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాదు) హైదరాబాద్ గారిని, అయన సిబ్బంది మరియు పనివారలను సదరు గవర్నర్ అఫ్ ఆంధ్రప్రదేశ్ యిందుమూలంగా అధికారమిచ్చియున్నాడు. చట్టంలోని సెక్షన్ 5-A క్రింద కలక్టరు విధులను నిర్వర్తించుటకు ప్రత్యేక డిప్యూటీ కలక్టర్, భూసేకరణ (మునిసిపల్ కార్పోరేషన్ అఫ్ హైదరాబాదు) వారికి అదే చట్టంలోని సెక్షన్ 3(సి) క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు నియమించినారు.

షెడ్యూలు

జిల్లా : హైదరాబాద్ రెవెన్యూ మండలం : ముషీరాబాద్
గ్రామం : నాంపల్లి

భూమి వివరణ	యజమాని లేదా అక్రమణదారుని పేరు	తీసుకోనున్న విస్తీర్ణం
మెట్ట లేదా మాగాణి లేదా పోరంబోకు స.నెం. లేదా పైమాష్ నెం.		
నాంపల్లి గ్రామంలో (పి.నం. 5-8-504 నందున్న) జింకు షీట్లతోగల (4) మర్రీలు గల పూర్తి ప్రాంతంలోని భాగం.	శ్రీ దేవీప్రసాద్	15-16 చ. గజములు

కలెక్టర్
హైదరాబాద్ జిల్లా

హైద్రాబాద్ నుండి అంతర్రాష్ట్ర సర్వీసులు

సర్వీసు (1)	బస్సు వివరం (2)	వెళ్లే సమయం (3)	వచ్చే సమయం (4)
బోరాడ్	సె॥ల॥	09-00	19-50
బోరాడ్	సె॥ల॥	17-30	11-30
బోరంగాబాద్	సూ॥ఎ॥	16-00	05-30
అమరావతి	సె॥ల॥	21-00	05-00
అకోలా	ఎక్స్‌ప్రెస్	06-00	18-30
అకోలా	ఎక్స్‌ప్రెస్	07-15	22-15
బోరంగాబాద్	ఎక్స్‌ప్రెస్	08-00	20-00
బ్నెలదిల్లా	సూ॥ఎ॥	16-00	10-15
బెంగుళూరు	సూ॥డీ॥	18-30	05-30
బెంగుళూరు	సూ॥డీ॥	19-00	06-00
బెంగుళూరు	సూ॥డీ॥	19-45	07-00
బెంగుళూరు	సూ॥డీ॥	19-30	06-30
బెంగుళూరు	సూ॥డీ॥	20-00	07-30
బెంగుళూరు	సూ॥డీ॥	20-15	08-00
బీదరు	సె॥ల॥	05-00	13-30
బీదర్	సె॥ల॥	12-00	20-15
బీదర్	సె॥ల॥	16-15	09-30
బీదర్	సె॥ల॥	21-00	02-00
బెల్గాం	ఎక్స్‌ప్రెస్	16-45	06-00
బీజాపూర్	ఎక్స్‌ప్రెస్	10-00	16-30
బీజాపూర్	ఎక్స్‌ప్రెస్	21-00	07-15
బొంబాయి	సూ॥డీ॥	15-00	08-00
బొంబాయి	సె॥ల॥	16-00	09-00
బొంబాయి	సూ॥డీ॥	17-00	10-00
బొంబాయి	సె॥ల॥	10-30	05-30
బొంబాయి	సె॥ల॥	18-00	07-00
బొంబాయి	సె॥ల॥	19-00	13-30
బళ్లారి	సూ॥ఎ॥	19-00	04-30
చాందా	ఎక్స్‌ప్రెస్	05-45	18-00
గుల్బర్గా	సూ॥ఎ॥	07-00	11-45
గుల్బర్గా	సూ॥ఎ॥	12-30	21-45
గుల్బర్గా	సూ॥ఎ॥	15-00	22-15
గుల్బర్గా	సూ॥ఎ॥	18-00	12-00
గుల్బర్గా	సూ॥ఎ॥	23-30	04-45
గుల్బర్గా	సూ॥	08-30	18-55
పాంగాలె	సూ॥ఎ॥	11-00	16-30
హుబ్లీ	సూ॥ఎ॥	06-15	07-45
హుబ్లీ	సూ॥ఎ॥	21-00	22-00
హుబ్లీ	సె॥ల॥	19-00	07-00
జనకాంపి	సూ॥ఎ॥	19-00	05-00
లాతూర్	సూ॥ఎ॥	06-00	04-00
లాతూర్	సూ॥ఎ॥	21-00	14-00
మద్రాసు	సూ॥డీ॥	15-30	08-00
మహార్	సె॥ల॥	09-30	16-00
నాందేడ్	సూ॥ఎ॥	05-00	22-00
నాందేడ్	సూ॥ఎ॥	14-00	10-15
నాందేడ్	సూ॥ఎ॥	09-00	17-30
నాందేడ్	సూ॥ఎ॥	21-00	04-00
నాగ్‌పూర్	సె॥ల॥	20-00	06-45
ఔరంగాబాద్	సూ॥ఎ॥	11-00	14-45
పండర్‌పూర్	సూ॥ఎ॥	20-30	07-00
పర్లీ	సూ॥ఎ॥	20-00	07-00
రాయిచూర్	సె॥ల॥	05-00	16-15
రాయిచూర్	సూ॥డీ॥	07-30	18-45
రాయిచూర్	సె॥ల॥	10-00	20-45
రాయిచూర్	సె॥ల॥	14-30	11-45
రాయిచూర్	సె॥ల॥	17-00	14-15
రాయిచూర్	సె॥ల॥	20-00	12-00
రాయిచూర్	సె॥ల॥	22-00	04-00
షిరిడి	సె॥ల॥	14-00	06-30
షోలాపూర్	సూ॥ఎ॥	06-30	21-00
షోలాపూర్	సూ॥ఎ॥	13-05	12-05
శుంగేరి	సూ॥ఎ॥	06-00	11-00
శుంగేరి	సూ॥ఎ॥	16-00	06-00
వడ్గిర్	సె॥ల	07-45	21-50
వడ్గిర్	సె॥ల॥	14-30	11-00
యాద్గిర్	సూ॥ఎ॥	06-00	20-05
యాద్గిర్	సూ॥ఎ॥	14-30	10-45

సె॥ల : సెమీ లగ్జరీ, సూ॥ఎ॥: సూపర్ ఎక్స్‌ప్రెస్,
సూ॥డీ॥: సూపర్ డీలక్స్

నవ పనితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

ఆళ్లగడ్డ ప్రభుత్వ భవనాల దుస్థితి

ఆళ్లగడ్డ, జూలై 5 :

ఆళ్లగడ్డ పట్టణంలో రెండు సంవత్సరాలుగా కర్నూలుజిల్లా ఎస్.సి. కార్పొరేషన్‌వాడు హరిజనుల సౌకర్యార్థం పాతబస్సు స్టాండులో పంచాయతీ భోజనాలు ఉచితంగా యిచ్చిన స్థలంలో చర్మ కర్మాగారం కాంప్లెక్స్ భవనాలు నిర్మించినా యింతవరకు వినియోగంగా పడివుంది. ఈ భవనం రిక్షా కార్మికులు, భిక్షకులు, పందులు, కుక్కల నిలయంగా మారింది. హరిజనులు చెప్పులు కుట్టుటకు, చర్మములు స్వాధీనపరుచుకొనుటకు అవకాశమైన ఋణాలు ఇచ్చి ఉపాధి కల్పించవలసిన విధానానికి యింత వరకు ఏ అర్థం పర్థం లేక అయోమయస్థితిలో వుందని ఆళ్లగడ్డ మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బె. వి. రామిరెడ్డి విలేఖరులతో అన్నారు.

యం.పి. నగర్‌లో సమితి అధికారులు 1956–57లో రూ. 5లక్షల వ్యయంతో నిర్మించిన భవనాలలో అధికారులు వుండక పోవడంతో తలుపులు, కిటికీలు అన్ని మాయం కావడమేగాక జీర్ణావస్థలో వున్నదని వాటి పునర్నిర్మాణం జరగాలంటే 2 లక్షల వ్యయం అవుతాయి. ఇదే విధంగా గ్రామ సహకార సంఘాల అధ్వర్యమున రైతుల అభివృద్ధి కొరకు కె. సి. కెనాల్ కమ్యూనిటి ప్రాజెక్టు అధ్వర్యమున నిర్మించిన ధాన్యకర్మాగారాల భవనాలు అందులకు వుపయోగపడకుండా అన్యాక్రాంతం అవుతున్నాయి.

బత్తలూరు, గోవిందులపల్లి, కీలగుండ్ల, బాగలమర్రి, గొన్నాడు మొదలైన అనేక గ్రామాలలో వున్నవి. అట్లే వుపయోగపడటం లేదని వీటితోపాటు అప్పటి విలేజిలెవల్ వర్కర్లకు గోస్పాడు, సిరోదవ, నల్లగుట్ల, ఎర్రకుంట్ల, బాగలమర్రి యితర గ్రామాలకు యిచ్చిన భవనాలు అన్యాక్రాంతంలో వున్నవని పెద్ద తోరణంలోని భవనం రూపురేఖలు లేకుండా రాళ్ళు తలుపులు అన్ని మాయమైన్నాయని శ్రీ రెడ్డి చెప్పారు. భవనాలు వుండి నిరుపయోగంగా వుండటం చూస్తే ప్రజాధనం దుర్వినియోగం కావడం బాధకరమైన విషయమని శ్రీ రామిరెడ్డి అంటూ ఆళ్లగడ్డలో సబ్‌పోస్టాఫీసు భవనం మరమత్తు చేయాలని 6 సంవత్సరములైన అందులోని హెడ్ పోస్టాఫీసు నెలకు 750 రూపాయల బర్చుతో అద్దె భవనములో వుంటూ నూతన భవన నిర్మాణంకోరకు స్థల సేకరణ అంటు ఏడు సంవత్సరాల కాలంజరిగిపోయిన భవనం నిర్మాణం ఎప్పుడు కాగలదో మరే మనాలి. జిల్లా గ్రంథాలయం వారి ఔట్ కాలేజీక్లబ్‌వాడు భవనం యిస్తేకి అభవన మరమ్మతు 10 సంవత్సరాల క్రితం 13వేలఖర్చుతో పునర్నిర్మాణం జరిపిన ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లు వున్న భవనం వున్నట్టేవుంది యిప్పుడు కాదుసున్నది యీ భవనం దగ్గర పాఠశాలం వుంది, దానిలో భవన విస్తరణజరుపలేదు. పాఠశాలకు భవనం కాలేదు మరి ప్రభుత్వ భవనాలదుస్థితి యిట్లా కొనసాగితే యిది అంతా ప్రజా ధనం దుర్వినియోగమేకదా అని శ్రీ బి.వి. రామిరెడ్డితన ఆవేదనను వ్యక్తం చేశారు.

పౌష్టికాహారం పంపిణీ

ఆళ్లగడ్డ, జూలై 5:

రుద్రవరం మండలం కరువు ప్రాంతంగా రెండు సంవత్సరముల నుండి ప్రకటించబడడంతో ఆంధ్ర ప్రదేశ్ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యమున మల్లారెడ్డి వేదనగరం సమితి శ్రీ శిశు సంక్షేమ విస్తరణాధికారి శ్రీమతి జయమ్మ సుమారు 28గ్రామాలలోని మహిళా మండలుల అధ్యక్షులు, గ్రామసర్పంచుల సహకారంతో గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం పాలు గ్రుడ్లు పంపిణీ చేశారు. ఇదే విధంగా బాగలమర్రి, ఆళ్లగడ్డ, సిరుదేళ్ళ గోస్పాడు మండలాలలో కూడా జరపాలని ప్రజలు కోరుతున్నా బాగలమర్రి రుద్రవరం మండలాలు కరువు ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించ సహాయం జరుగుచున్నదని మిగతా వాటికి కూడ సహకారం అందివ్వమని ప్రజలు కోరుచున్నమేరకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుచుందని ఆమె వివరించారు. (కం)

అమెరికాలో సైనికపాలనకు పథకం

మియామి, జూలై 6 :

ఒకవేళ అణు యుద్ధం జరిగినా, లేక విదేశాల్లో ఎక్కడయినా అమెరికా జోక్యానికి దిగినప్పుడు దేశవ్యాప్తంగా నిర్బంధన ఎదురయినా అమెరికాలో రాజ్యాంగాన్ని రద్దుచేసి సైనికపాలనను విధించడానికి తగిన ప్రణాళికలను వైట్ హౌస్ మాజీ సంహాదారుడు శ్రీ ఆలివర్‌నార్త్ రూపొందించినట్లు మియామిహెరాల్డ్ అనే పత్రిక వెల్లడించింది.

1983 నుండి 86 వరకు శక్తివంతమైన ఒక పోటీ ప్రభుత్వాన్ని కూడా శ్రీ నార్త్ నడిపారని ఈ పత్రిక తెలిపింది. ఇరాన్–కాంట్రాల వ్యవహారాన్ని దర్యాప్తు చేస్తున్న సెనేట్ సంఘానికి ఈ పోటీ ప్రభుత్వం విషయాన్ని తెలియచేసారట!

శ్రీ ఆల్బర్ట్ లిమాన్ వ్రాసిన ఒక రహస్య నివేదికలో ఈ విషయాలు ఉన్నాయని ఈ నివేదికలో కొంతభాగం తమకు లభించిందని ఈ పత్రిక వివరించింది. శ్రీ లిమాన్ సెనేట్ సంఘానికి ప్రధాన సంహదారునిగా వ్యవహరిస్తున్నాడు ఈ సంఘం గత మే నెల 5వ తేదీ నుంచి దర్యాప్తు ప్రారంభించింది.

ఆ పోటీ ప్రభుత్వాన్ని గురించి ఆ నివేదిక ఇలా పేర్కొన్నదట. అధికారంలో ఉన్న ఒక ప్రభుత్వ పరిధిలో వ్యవహరిస్తున్న ఒకానొక ప్రభుత్వకరదళి ఇది ఔదాగం. తనసొంత వైస్యంతో వైమానిక బలగంతో, దౌత్య పరమైన సిబ్బందితో గూఢచారులతో ఆర్థిక సామర్థ్యాలతో ఒక లెఫ్టినెంట్ కంనల్ దీనిని నడుపుతున్నాడు.

ప్రభుత్వంలోని ప్రస్తు మాజీ అధికారులను, కాంగ్రెస్ సభ్యులను పలువురిని ఇంటర్వ్యూచేసిన తర్వాత సైనిక పాలనకు శ్రీనార్త్ రచించిన వ్యూహం విషయం తెలిసిందని ఈ పత్రిక తెలియజేసింది.

కాల్పనిక గూఢచార సంస్థలో శ్రీ నార్త్‌కు విపరీతమైన పదబలముంది ఉందని, ఈ సంస్థలో అటార్నీ జనరల్ శ్రీ ఎడ్వీన్‌మీసే, సి. ఐ. ఎ.కు డైరెక్టర్‌గా పనిచేసిన కీసెర్ విలియం కేసీ, జాతీయ భద్రతా సంస్థ మాజీ సలహాదారుడు శ్రీ విలియంక్వార్ట్లు సభ్యులని ఆ నివేదిక విపులీకరించింది.

శ్రీ నార్త్ పలుమరుపడి ఎంత గొప్పవో కూడా ఈ పత్రిక వివరించింది, ప్రపంచ వ్యాప్తంగా సోవియట్ నౌకలను దెబ్బతీయాల్సిందిగా గూఢచార ఉపగ్రహాలను ఆయన ఆదేశించగలిగేవాడు. నికరగువా, క్యూబాలకు గూఢచార విమానాలను పంపమని ఉత్తర్వులివ్వగలిగేవాడు. స్వదేశంలో విశ్వసనీయమైన పౌరులకు, పౌరుగుదేశాలకు చాలా ప్రమాదకరమైన సవాలని నిరూపించడానికి పెద్ద ఎత్తున ప్రచారం కూడా లేవదీశారు.

10న కాంగ్రెస్ కార్యదర్శిరాక

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6:

రాష్ట్రపతి ఎన్నికను గూర్చిచర్చించడానికి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఈ నెల 10వ తేదీన హైదరాబాదులో సమావేశమవుతోంది.

అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ భగవత్ ఝాఆజాద్, పార్లమెంటరీ పార్టీ సభ్యురాలు శ్రీమతి పరగరం చంద్రశేఖర్ ఈ సమావేశానికి హాజరవుతున్నట్లు శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీఎం. జాగారెడ్డి సోమవారం పత్రికలవారికి చెప్పారు.

పిస్టల్ గుంజుకున్న తె.దే. కార్యకర్తలు

ఇది ఇలా ఉండగా మెదక్‌జిల్లా జహీరాబాదు మండలంలోని అల్‌గోర్ గ్రామ సర్పంచ్ శ్రీ సంగారెడ్డి నుండి గతనెల 30వ తేదీన సహకార సంఘం ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం కార్యకర్తలు పిస్టల్ లాక్కుపోయారని శ్రీ జాగారెడ్డితెప్పారు. ఆ పిస్టల్‌లో 11 తూటాలున్నాయి. పిస్టల్ గుంజుకుపోయినవారి పేర్లతో సహా శ్రీ సంగారెడ్డి పోలీసులకు తెలిపి కేసుబుక్ చేసినా ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు.

కలుషిత నీటి బెడద: అస్వస్థుల సంఖ్య 45కు పెరుగుదల

హైదరాబాద్, జూలై 6:

గోల్కొండ ప్రాంతంలో కలుషితమైన నీరుత్రాగి అస్వస్థులై గత రెండు రోజులుగా 'ఫీవర్' ఆసుపత్రిలో చేరిన వారి సంఖ్య 45కు చేరుతుంది. ఇందులో 12మంది పిల్లలుకూడా ఉన్నారు.

వీరిలో ముగ్గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అస్వస్థులైన వారి తరిదండ్రులు, బంధుమిత్రులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా వుండగా సీటి కాలుష్యానికి గురయిన మరో ఇద్దరిని గోల్కొండ ఆసుపత్రిలో చేర్చారు. (కం)

ఇందిరా వికాస పత్రాలలో గుజరాత్ అగ్రస్థానం

గాంధీనగర్, జూలై 6 :

గత నవంబరులో కేంద్రప్రభుత్వం ప్రారంభించిన ఇందిరా వికాస పత్రాల అమ్మకంలో గుజరాత్ ప్రథమస్థానం వహించింది.

ఈ ఏడాది మొదటి నాలుగు నెలలలో గుజరాత్‌లో యీ పథకం క్రిందకు 115కోట్లు సేకరించినట్లు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ అరవింద సంఘ్వీ తెలిపారు. దేశంలో చిన్న మొత్తాల పొదుపు సేకరణలో యింతవరకు నాలుగవ స్థానంలోవున్న గుజరాత్ మూడవ స్థానానికి వచ్చిందని ఆయన విలేఖరులకు చెప్పారు.

గఫార్‌ఖాన్

న్యూఢిల్లీ, జూలై 6:

సరిహద్దు గాంధీ శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ ఆరోగ్యపరిస్థితిలో మార్పు లేదనివైద్యులు తెలిపారు.

జూదరులు, దొంగసారా విక్రేతల అరెస్టు

హైదరాబాద్, జూలై 6 :

నగరంలోని అఫిజల్‌గంజ్, కాచిగూడా, చిక్కడ్‌పల్లి ప్రాంతాలలో అక్రమంగా దొంగ సారాయి అమ్ముతున్నందుకు 9 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

వారినుండి 200 సీసాల దొంగ సారాయి, 150 లీటర్ల కల్లు స్వాధీనం చేసుకున్నారు.

కాచిగూడా ప్రాంతంలో జూదం ఆడిన 14మందిని పోలీసులు అరెస్టు చేసి వారినుండి రు.540లు స్వాధీనం చేసుకున్నారు.

నల్లకుంటలో పొద్దుపోయినా, సారా దుకాణాలు మూసివేయనందుకు 5గురిని సినిమాహాలుల వద్ద బ్లాక్ మార్కెట్ టిక్కెట్లు అమ్ముతున్న 4గురిని, కూడా పోలీసులు గురువారం అరెస్టు చేసారు.

తప్పు తాగి నగర వీధులలో అల్లరి చేసినందుకు మరో ముగ్గురిని అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు.

తూర్పు మండలం డిప్యూటీ కమిషనర్ శ్రీ దినేష్‌రెడ్డి ప్రత్యేకబృందం పర్యవేక్షణలో ఈ దాడులు జరిగాయి.



తెలుగు విశ్వవిద్యాలయం నాటక పోటీలకు దరఖాస్తులు

హైదరాబాద్, జూలై 6 :

తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహించనున్న సంపిర నాటక, నాటికల పోటీలలో పాల్గొనేవారు ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు పంపి తీసుకోవాలని, వారిని సంపి ఈనెల 20 లోగా విశ్వవిద్యాలయానికి పంపాలని కులసచివులు శ్రీ టి. డి. ప్రసాదరావు ప్రకటించారు.

రాష్ట్రంలో పారహక్కుల అణచివేత: ఫెర్నాండెజ్

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, జూలై 6 :

ఆంధ్రప్రదేశ్‌లో పౌరహక్కులను మానవ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం అణచి వేస్తున్నదని జనతా పార్టీ నాయకులు శ్రీ ఫెర్నాండెజ్ అన్నారు. ఈ విషయమై హిందీ పత్రికలు కిసాన్ పంచాయత్ సమావేశం ఆందోళన వ్యక్తం చేసిందని ఈ అంశంపై నవంబర్ చివరి వారంలో ఒక సదస్సును నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

కార్మిక సంఘాలు, సోషలిస్టులు రాడికల్స్, మహిళా సంఘాలు యువజనులు. విద్యార్థులు సదస్సులో పాల్గొంటారని ఈ సదస్సు మూడు రోజులు జరుగుతుందని ఆయన తెలిపారు.

పోలీసు కాల్పులపై విచారణ

హైదరాబాద్, జూలై 6 :

మొలానీన్ మోసుకెడుతున్న లారీని పోలీసు ఎస్.ఐ. ఆపకాయించినపుడు ఘర్షణ జరిగి కాల్పులకు దారితీసిన సంఘటన గురించి యీ నెల 14–18తేదీల మధ్య సాక్ష్యంయివ్వవచ్చని స్పెషల్ ఎగ్జి. మేజిస్ట్రేటు శ్రీ ప్రతాప్ బహదూర్ ఒక ప్రకటనలో తెలిపారు.

డ్రయినేజి పైపు మీద గృహ నిర్మాణం

హైదరాబాద్, జూలై 6 :

నగర నడిబొడ్డున ఉన్న గోపాలపురం మున్సిపల్ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ వాడు అడ్డుపుల్లలు పేస్తున్నారని గోపాలపురం తెలుగుదేశం కార్పొరేటర్ శ్రీమతి మద్దూరి విజయలక్ష్మి ఆరోపించారు.

శివాజీనగర్, దొక్కలమ్మ గుడిదగ్గర మహాత్మాగాంధీ హరిజన గిరిజన మురికివాడలలో ప్రజలు సుమారు 50 సంవత్సరాల నుండి జీవిస్తున్నారని గత 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో పట్టాలివ్వలేదని, తెలుగుదేశం ప్రభుత్వం పట్టాల పంపిణీ చేయించాలని పేదలభూమి అడుకోవాలని అంతాసిద్ధం చేసిన తర్వాత కాంగ్రెస్‌వాడు కోర్టుద్వారా స్టే ఆర్డరు తెచ్చి పట్టాల పంపిణీ ఆపిందారని ఆమె ఆరోపించారు.

గోపాలపురం డివిజన్‌లోని కుమ్మరిగుడాలో గత 15 సంవత్సరాల క్రిందనే డ్రైనేజీ పైననే అక్రమంగా కమలమ్మ అనే వ్యక్తి గృహ నిర్మాణం చేసిందని అప్పుడు ప్రభుత్వం ఏమీ చర్యతీసుకోలేదని, ఆమె ఇంట్లో డ్రైనేజీ పైపులైను ఉందని మున్సిపల్ సిబ్బందిని రానీయడంలేదని పోలీస్ రక్షణతో తానే స్వయంగా డ్రైనేజీని శుభ్రం చేయించవలసి వస్తుందని దీనికి పర్మినెంటు పైపులైను వేసి దాన్ని చెడ్డామని తన స్వంత కోటా నుండి డబ్బు మంజూరు చేసినా కాంగ్రెస్, టి.డి.పి. కార్యకర్తలు ఆమెకు మద్దతు నిచ్చి కోర్టు ద్వారా స్టే ఆర్డర్ తెచ్చారని దీనివల్ల డ్రైనేజీఆగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని ఆమె తెలిపారు.

రెజిమెంటల్ బజార్‌లో వైదిక్ మిల్ (దర్జీ) దగ్గర పేయిగజాల మున్సిపల్ స్థలాన్ని ఇద్దరు కార్పోరేషన్ సిబ్బంది ఆక్రమించారని దీనిని గురించి మున్సిపల్ కమీషనర్‌కు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా ఫలితం కానరావడం లేదని ఈ ఉద్యోగులకు ప్రభుత్వం క్వార్టర్లుకూడా అలాట్‌మెంటు చేసిందని అయినా వీరు ఈస్థలాన్ని ఖాళీచేయడం లేదని వెంటనే కార్పోరేషన్ కమీషనర్ చర్య తీసుకొని ఖాళీచేయించి ఆ స్థలంలో కమ్యూనిటీహాలు నిర్మాణం చేయాలని శ్రీ మద్దూరి విజయలక్ష్మి సూచించారు.

రెజిమెంటల్ బజార్‌లో ట్రాన్స్‌ఫార్మర్ సాంక్షన్ చేయిస్తే కాంగ్రెస్–టి.డి.పి. వాడు కోర్టు స్టే తెచ్చి ఆపిందారని వీరికి కేవలం తెలుగుదేశంపార్టీ కార్పోరేటర్లు చేస్తున్న అభివృద్ధి పనిని అపిండడమే కాని ప్రజావసరాలను తీర్చడానికి కృషి చేయడం లేదని ఆమె విమర్శించారు.

మున్సిపల్ టౌన్ ప్లానింగ్ వాడు పట్టించుకోరని ఆమె అన్నారు. డివిజన్‌లో విద్యుత్ అధికారుల సహకారంకూడా సరిగ్గా లేదని ఆమె అన్నారు.

మెస్ చార్జీలు చాలక విద్యార్థులకు నాసిరకం భోజనం

రాష్ట్రంలో రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు, సాంఘిక సంక్షేమహాస్టల్ విద్యార్థులకు ఇస్తున్న మెస్సు చార్జీలు చాలక వార్డన్లు విద్యార్థులకు నాసిరకమైన ఆహారం ఇస్తున్నారని ఇటీవల క్రొత్తగా ఏర్పడిన రాష్ట్ర వెనుకబడిన తరగతులు సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. కృష్ణయ్య విమర్శించారు. రంగారెడ్డి, మెదక్, వరంగల్, నల్గొండ నిజామాబాద్లు, గుంటూరు, కడప, కర్నూలు జిల్లాలలోని కొన్ని హాస్టళ్ళను సందర్శించి వచ్చినట్లు అక్కడ విద్యార్థులకు నాసిరకం ఆహారం యివ్వడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతిని, చదువులపై శ్రద్ధను కేంద్రీకరించలేక పోతున్నారని ఆయన తన ఆవేదనను వ్యక్తం చేశారు.

రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులకు ఆహారపు ఛార్జీల క్రింద నెలకు 100 రూపాయలు ఇస్తున్నారని ఇది 9 సంవత్సరాల క్రిందనాటి ధరల ప్రకారం నిర్ణయించిన రేటని నేడు నిత్యావసర ధరలు రేట్లు మూడు రెట్లు పెరిగాయని అయినా విద్యార్థుల మెస్సు చార్జీలు పెంచక పోవడం అత్యంత శోచనీయమని కృష్ణయ్య విమర్శించారు.

రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు కూడా నెలకు రు. 100లు ఇస్తారని అది మూడు సంవత్సరాల క్రితం నిర్ణయించారని దీనివల్ల ఒక్కొక్క విద్యార్థికి రోజుకు 3-33 పైసలకు మూడు పూటలా భోజనం పెట్టాలని అకాశ మంటుతున్న నేటి ధరలతో అది ఎలా సాధ్యమని ప్రశ్నించారు.

బియ్యం కూరగాయలు, మంచినూనె ధరలు విపరీతంగా పెరిగాయని పైగా ప్రస్తుతం ఇస్తున్న మెస్సు చార్జీలు అడ్వాన్స్‌గా ఇవ్వకపోవడంవల్ల వార్డెన్లు వ్యాపారస్థుల వద్ద ఉధార్ తెస్తున్నారని దీనివల్ల వ్యాపారులు రేట్లింపు ధరలు వేస్తున్నారని ఆయన విమర్శించారు.

2 లక్షల జనాభా: పాఠశాల, కళాశాల సున్నా

తిలక్‌నగర్, గోల్‌నాక, న్యూ వల్లకుంట, సెంట్రల్ ఎన్క్లేవ్, శ్రీనివాస నగర్ కాలనీల జనాభా 2 లక్షలు. అయినా ఒక్క ప్రభుత్వ పాఠశాల కాని జూనియర్ కళాశాలకాని లేదని తిలక్ నగర్ మున్సిపల్ కార్పోరేటర్‌గా నందరాడ్‌గౌడ్ తెలిపారు. ప్రభుత్వం పాఠశాల కడతామంటే స్థలం చూపిస్తామని జిల్లా విద్యాశాఖాధికారికి చెప్పినా లాభం లేకపోయిందని ఆయన అన్నాడు.

35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో, 4 సంవత్సరాల తెలుగుదేశం పాలనలో హైదరాబాద్ నగరంలో ఒక జూనియర్ కాలేజీ, రెండు ప్రభుత్వ పాఠశాలల భవనాలను మాత్రమే నిర్మించాయనీ మిగతావన్నీ నిజాం కాలం నాటివని, మరికొన్ని కిరాయి బిల్డింగ్‌లలో నడుస్తున్నాయనీ దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అని ఆయన ఆరోపించారు.

తెలుగుదేశం ప్రభుత్వం పాతాను ప్యాకెట్ల నుండి సీసాల్లోకి మార్చడానికి విప్పివిడిగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని కాని దేశం ప్రజల ప్రధాన సమస్యలకు ప్రాధాన్యత నివ్వడంలేదని ఆయన ఆరోపించారు.

వెంటనే ప్రభుత్వం కండ్లు తెరవాలని హైదరాబాద్ నగరంలో కిరాయి భవనాలలో ఉన్న పాఠశాలలకు స్వంత భవనాలు కట్టించి–ప్రజా సమస్యల పరిశీలనకు కృషి చేయాలని శ్రీ నందరాడ్‌గౌడ్ కోరారు.

కోర్టుకి ఖాతర్ చెయ్యని ఘనులు

అస్మాన్‌ఘడ్, గాంధీనగర్‌లో స్థలం గుడిసెల సంఘానికి చెందిందని కోర్టు తీర్పు ఇచ్చినా కొంత మంది కుటిల రాజకీయ నాయకులు, కోర్టు తీర్పును ఖాతరు చేయకుండా ప్రజల్లో విపరీతాలు నాటి దుష్ప్రచారాలు చేస్తున్నారనిముదికి వాడ అధ్యక్షుడు జహాంగీర్ అలీ ఆరోపించారు. ఈ రాజకీయ నాయకులు అక్రమంగా ఆక్రమిస్తే కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ తేవడంతో తమఅలటలు సాగవని ఆ భూమిని మనీదు అని ప్రజల్లో ప్రచారం చేసి తమ రాజకీయ స్వలాభం కోసం వాడుకుంటున్నారని శ్రీ వాడా ఆరోపించాడు. ఈ విహార స్థలంలో మసీదు నిర్మించడానికి వీలులేదని మున్సిపాల్టీ పెద్దలు, కూడా ప్రాతపూర్వకంగా ఇచ్చారనిఆయినావారు తమ రాజకీయ పన్నం గడుపుకోవడానికి అల్లర్లు సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. వాట జరిమానాలు చెల్లించడం లేదు పైగా కోర్టు తీర్పును పైతం ఖాతరు చేయకుండా అల్లర్లు సృష్టిస్తున్నారు. వెంటనే ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకొని వారిని కఠినంగా శిక్షించాలని శ్రీ జహాంగీర్ కోరారు. (కం)

ప్రభుత్వ సిబ్బందికి 8 అంతస్తుల భవనాల నిర్మాణంపట్ల హర్షం

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాద్, జూలై 6 :

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రావీణ్ కుమార్ ప్రభుత్వ ఉద్యోగులకు జంటనగరాలలో పంజాగుట్ట, పాటిగడ్డ, ఎర్రమంజిలిలో ఎనిమిది అంతస్థుల భవనాలను గృహ నవసతి నిర్మిస్తామని ప్రకటించడం పట్ల తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జంటనగరాల బ్రాంచి కార్యదర్శి శ్రీ వి. రాజమల్లయ్య సంయుక్త కార్యదర్శి శ్రీ కె. సి. రవీంద్ర ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు.

ఈ గృహ సముదాయాన్ని త్వరితగతిని పూర్తి చేయడానికి యుద్ధ ప్రాతిపదికగా చర్యలు తీసుకోవాలని ప్రధాన కార్యదర్శికి ఈ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ సిబ్బంది సంఘం

సలహాదారు : శ్రీ జి. సంజీవరెడ్డి, అధ్యక్షులు : శ్రీ సయ్యద్ తాజ్ ఉద్దీన్ అహ్మద్, నిర్వాహకఅధ్యక్షులు: శ్రీ ఎస్. కాదర్ అహ్మద్, ప్రధాన ఉపాధ్యక్షులు : కె. సత్తయ్య, ఉపాధ్యక్షులు : శ్రీ ఎ. జెయరాజు, శ్రీ కె. మల్లేష్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జాన్, కార్యదర్శి శ్రీ ఎం. రామచంద్రన్, సంయుక్త కార్యదర్శులు : సర్వశ్రీ వి. మురళి, రాధకిషన్‌రావు, నిర్వాహక కార్యదర్శులు సర్వశ్రీ రాము, చక్రవర్తి కోశాధికారి విల్సన్ (కం)

సంఘాలు-ఎన్నికలు

రాష్ట్ర నాటక అకాడెమీ: అనుబంధ సాంస్కృతిక సంస్థ శ్రీ కళానికేతన్, సికింద్రాబాదు నూతన కార్యవర్గం. గౌరవ ప్రధాన పాట్రన్ : శ్రీ ఏ.వి. ఆర్.కె. ప్రసాద్, ఐ.ఎ.ఎస్. అధ్యక్షుడు : శ్రీ ఎం.వి. దుర్గారావు. ఉపాధ్యక్షులు : శ్రీ వి. దుర్గాసులు గుప్తా, శ్రీ బి. శ్రీనివాసరావు. కార్యదర్శి: శ్రీ ఏ. నారాయణరావు, కోశాధికారి : శ్రీ ప్రసాద్‌చారుత్రి. డైరెక్టర్ : శ్రీకె. ఎస్.ఎస్. మూర్తి.

* * *

జె.ఎన్.టి.యు. కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్, మహావీర్ మార్గ్, హైదరాబాద్ దోస్త నేతర సిబ్బంది, క్లాస్ 4 ఎంప్లాయీస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం.

అధ్యక్షుడు : శ్రీ జె. రామచందర్ ఉపాధ్యక్షుడు : శ్రీ డి. గోపాల్, కార్యదర్శి : శ్రీ ఎస్. లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి : శ్రీ బి. నరసింహ, కోశాధికారి శ్రీ ఎస్. రాజేశ్వర్,

* * *

హైదరాబాదు సర్కిల్ 7 చిల్లర కిరోసిన్ డీలర్ల సంఘం కార్యవర్గం అధ్యక్షుడు: శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ ఉపాధ్యక్షుడు: శ్రీ ఎ. లింగయ్య, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎం. లక్ష్మన్, సంయుక్త కార్యదర్శి: శ్రీఎ. శాంతప్ప, ఆర్గనైజర్: శ్రీ కె. మల్లయ్య, కోశాధికారి: శ్రీ సూర్యప్రకాశ్, కార్యవర్గ సభ్యులు శ్రీ శాయన్న, శ్రీ కె. బాలయ్య, శ్రీ ఎ. రాజారెడ్డి, శ్రీ మోహన్, శ్రీ హనీఫ్, శ్రీ ఎస్. వెంకయ్య.

ఫిజీలో భారతీయ సంతతి కలిసి రాకపోతే చైనీయులు వస్తారట

సువా, జూలై 6:

ఫిజీ నిబంధనలకు తల ఒగ్గకపోతే, వారి స్థానాలు భర్తీచేయడానికి వేలాది చైనీయులు సంసిద్ధంగా ఉన్నారని సైనిక తిరుగుబాటు నాయకుడు కలనల్ సితివేని రబూకా భారత చెరకు రైతులను హెచ్చరించారు.

భారతీయుల ప్రాబల్యం ఎక్కువగా ఉందే బావద్రా ప్రభుత్వాన్ని మే14న సైనిక తిరుగుబాటు ద్వారా శ్రీరబూకా పడగొట్టారు. ఫిజీ వాసులకంటే ఎక్కువ భారతీయులు జనాభా ఎక్కువ. చెరకు పండించే పోలాలు 95 శాతం మేరకు భారతీయుల అధీనంలో ఉన్నాయి. ఇదిగాకముఖ్యమైన ఇతరత్రా వ్యాపారం కూడా వీరి చేతిలో ఉండడంలో దేశ ఆర్థిక వ్యవస్థ వీరి చెప్పు చేతల్లో ఉంటున్నది.

సైనిక తిరుగుబాటును నిరసనగా చక్కెర పరిశ్రమను భారతీయులు స్తంభింపచేశారు. ఫిజీనుండి వెళ్ళే ఎగుమతులలో ఎక్కువభాగం చెరకే.

ఇటీవల శ్రీ రబూకా ఒక గ్రామంలో ఏర్పాటయిన సభలో మాట్లాడుతూ, "ఎకవేళ భారతీయులు ఇక్కడి నుండి వెళ్ళిపోదలిస్తే వేలాది చైనీయులు అతి తక్కువ వ్యవధిలో ఫిజీకి వచ్చి వారి వ్యాపారాన్ని, పొలాలను స్వాధీనం చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు" – అన్నారు.

ఎటువంటి రాజకీయ ఆంక్షలు లేకుండా హాంకాంగ్, చైనాల నుండి బాగా కష్టపడి పనిచేసే కార్మికులు రావడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన వివరించారు.

తిరుగుబాటు జరిగిన తర్వాత వేలాది భారతీయులు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లకు వెళ్ళడానికి వీసాలకోసం దరఖాస్తు చేశారు.

తాను భారత–వ్యతిరేకిని కానని, అయితే స్థానికులయిన ఫిజీవాసుల రాజకీయ హక్కుల రక్షణకు కంకణం కట్టుకున్నానని ఆయన స్పష్టంచేశారు.

తనవరకూసంబంధించి భారతీయులు భయపడాల్సిన అవసరమేదీలేదనీ, వారిక్కడే ఉండి చేతనయినంత మేరకు డబ్బు సంపాదించుకోవచ్చని ఆయన విపులీకరించారు.

దేశరాజ్యాంగాన్ని సమీక్షించడానికి గవర్నర్ జనరల్ రాయల్ పెనాయా గానిలావ్ ఏర్పాటు చేసిన కమిటీ రాబోయే సమావేశానికి హాజరు కావడానికి కొద్దిగా ముందు శ్రీ రబూకా హెచ్చరిక వెలువడింది.

ఈ సమావేశాన్ని పదవీచ్యుతుడయిన ప్రధాని శ్రీ టిమోకే బావద్రా బహిష్కరించారు. దేశరాజకీయ వ్యవస్థ అన్ని జాతుల హక్కులనూ పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

తె. దే.కు మెజారిటీ సొసైటీలు

బోధన్, జూలై 6 :

బోధన్, పర్శి, కోటగిరి, రెంజల్ మండలాలలోని సొసైటీ అధ్యక్ష పదవులను ఎక్కువగా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులే కైవసం చేసుకొన్నారు. బోధన్ మండలంలోని బోధన్, పంటకుర్దు, మినార్‌పల్లి, సంగెం, హున్సా, కుమ్మన్‌పల్లి, ఖాడి జమాల్‌పూర్. కోటగిరి మండలంలోని పొతంగల్, ఎర్రోండ, రాయకూర్ రెంజల్ మండలంలోని నీలా, జానకంపేట, కైతాపూర్ తాడ్‌బిలోలి, పర్శి మండలంలోని

ఉస్మానియా వైద్య కళాశాల, కోఠి వద్ద ఎగ్జిబిషన్

(1) ఉచిత టీకాల క్లినిక్ :
కలరా, టైఫాయిడ్, టెటానస్, పోలియో
నేటి వరకు : 450 పైగా పిల్లలకు,
185 మందికి పైగా పెద్దవారికి టీకాలువేశారు

(2) వైద్య పరీక్ష:-
ప్రతి రోజు సుమారు 200 మంది వైద్య పరీక్షలు చేయించుకొంటున్నారు.

(3) మధుమేహ బాధితులు:-
మధుమేహ రోగులను పరీక్షించి, సలహాలు యిస్తున్నారు. మధుమేహ క్లినిక్ ద్వారా గుర్తించబడని ఒక మధుమేహ వ్యాధి కనుగొనబడింది (మధుమేహానికి స్క్రీనింగ్ జరుపబడును)

(4) స్థూలకాయులకు క్లినిక్ :-
ప్రతి రోజూ 200 మందిని పరీక్షించి 100 మందికి ఆహార నియమాల గురించి సలహాలు యివ్వబడుతున్నాయి.

(5) వేళలు :-
జూలై 8వ తేదీ వరకు
ఉ॥ 10 గం॥ నుండి మ॥ 1 గంట వరకు
మ॥ 3 గం॥ నుండి సా॥ 8 గంటల వరకు.

ఆంధ్రసచిత్రవారపత్రిక

10-16 జులై 87 సంచిక

ముఖచిత్రం : నటి అనూరాధ



కథలు :
ప్రయోజకుడు
ఆత్మహత్య
పాపం! పట్నాయిక్
ఆ గుండెల తపన
గోవిందు
నిర్ణయం

సీరియల్స్:
వేయి పడగలు
ప్రేమ సాగర మథనం
తిపి గురుతు
ప్రత్యూష పవనాలు

వ్యాసాలు, శీర్షికలు :
హిందూ ముస్లిం ఐక్యత సాధించిన మైసూరు పులి టిప్పుసుల్తాన్, ఆశ్రిత కల్పవల్లి విజయనగరం పైడితల్లి, ఫ్రెంచ్ టెన్నిసు ఛాంపియన్‌షిప్, న్యూఢిల్లీ లేఖ, చిన్నారిబాలలదీనగాథలు, అభిమాన తారలపై అభిప్రాయం, సినిమా విశేషాలు మొ....

త్వరలో ప్రారంభం!
ప్రఖ్యాత రచయిత్రుల
కొత్త సీరియల్స్
శ్రీమతి ఆదూరి సావిత్రి
డి.యస్.పి. విజయ్
డా. సి. ఆనందారామం
రేపటి మహిళ
శ్రీమతి రావినూతల సువర్ణాకన్నన్
మంజీర నాదం

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29. Hyderabad Acting Editor : C. V. Rajagopal Rao, Chief Editor : S. Radhakrishna.
Phones : Business : 236992 Editorial : 235867

'మధురానగరి'లో 'అమెరికా అమ్మాయి'

హైదరాబాద్, జులై 6 :

ఫ్రాన్సు దేశంలో పుట్టి భారతీయ శాస్త్రీయ నృత్య శైలిని శ్రద్ధగా అధ్యయనించి భారతీయులనే మించిన ప్రావీణ్యాన్ని సంపాదించిన ఉజ్వల నర్తకి శ్రీమతి దేవయాని. రంగ ప్రవేశం కంటే ముందుగానే, ప్రేక్షకుల మనసులను ఆకట్టుకొన్న కళాకారిణి. 'అమెరికా అమ్మాయి' చిత్రంలో కూచిపూడి నృత్యం చేసి 'కథానాయకిగా' ప్రేక్షకులను మైమరపించినది శ్రీమతి దేవయాని. భరత నాట్యంలో సుప్రసిద్ధులైన శ్రీ యెల్లప్ప మొదలియారు, శ్రీ ముత్తుస్వామి పిళ్ళయ్ ఈమె గురువులు. శ్రీ వెంపటి చినసత్యం వద్ద కూచిపూడి నృత్యాన్ని, శ్రీమతి కళానిధి నారాయణన్ వద్ద అభినయాన్ని, డా॥ బాలమురళీకృష్ణ వద్ద కర్ణాటక సంగీతాన్ని పట్టుదలతో ఈమె నేర్చుకొన్నది. 1979లో గురువు శ్రీ సదాశివం సంగీత దర్శకత్వంలో తన స్వంత బృందాన్ని ఏర్పరచుకొన్నది. ఆనాటి నుండి దేశ విదేశాలలో పెక్కు ప్రదర్శన లిచ్చి అంతర్జాతీయ ఖ్యాతి గడించింది.

'వివిధ కళామహోత్సవ్'లో చివరి రోజున దేవయాని చేసిన భరతనాట్యం అవిరళ్లో వున్న పట్టుదలకు, పరిశ్రమకు, ఏకాగ్రతకు, ప్రావీణ్యానికి నిదర్శనంగా నిలిచాయి. 'వినాయకస్తుతి'తో మొదలుపెట్టి, వెనువెంటనే రాగమాలిక రాగంలో 'తోడియ మంగళం' అ శ్రీ వెంకటేశ్వరుని ఆరాధిస్తూ, శ్లోకం ద్వారా భక్తి భావంతో చేయబడిన అంశమిది. ''జయజానకీ రమణ! శరణు! శరణు! శ్రీ వెంకటేశ్వర నాయక', అని అర్థవంతంగా దేవయాని నృత్యం చేశారు. భరత నాట్యానికి వెన్నముక లాంటి 'వర్ణం',—రామాయణ పరంగ 'భావయామి' అనే రాగమాలిక కీర్తన, రామాయణంలోని సీత స్వయంవరం, జలాయువు, శూర్పణఖ ముక్కు చెవులు కోయటం, సేతుబంధం, పట్టాభిషేక దృశ్యం—కనులకు కట్టినట్లు, ఆయా సన్నివేశాలకు తగినట్లు, చక్కని పదవిన్యాసాలతో శ్రీమతి దేవయాని నృత్యం చేశారు.

విరామపతరం శంకరాచార్య విరచిత 'సౌందర్యంహరి' ఆధారంగా నవరస శ్లోకం—శృంగారం, రౌద్రం, హాస్యం, పరితరరసాలను నైపుణ్యంతో ప్రదర్శించాడు. ''మొగుడొచ్చి పిలిచాడు' అనే సహపీరాగ కీర్తన ద్వారా 'పరాకీయ' నాయికలక్షణాలను ప్రశంసనీయమైన హావభావాల ద్వారా, చక్కని అభినయంతో ప్రదర్శించాడు. మరొక తెలుగు పదం 'మధురానగరిలో' అనే సుప్రసిద్ధ గీతికను ఆనందభైరవ రాగంలో ఆలాపించి ఆనందంగా శ్రీమతి దేవయాని అభినయించాడు.

దేవయాని చేసిన విక్రమణ అందంగా ఉంది. 'అమృతవర్షిణి' రాగంలో ఆలాపించబడి 'తిల్లాన' చక్కని పదవిన్యాసాలతో, చక్కని చిత్తరువులను తోలిన దృశ్యాలతో దివ్యంగా ఉంది. చివరిగా మహేశ్వరుని ప్రార్థిస్తూ-'నాగేంద్రహారీ! నమశ్శివాయ!' అనే శ్లోక అంశము — శ్రీమతి దేవయాని నృత్యదర్శకత్వంలో కూర్చబడింది.

ఆనాటి కార్యక్రమానికి గురుశ్రీ సదాశివం నట్టువాంగం సమకూర్చగా శ్రీసత్యన్ గాత్రసహకారాన్ని, శ్రీ శివకుమార్ మృదంగం ధ్వనిని, శ్రీకృష్ణన్ జాయులీనం ద్వారాను సమర్థవంతంగా పాయిద్య సహకారం అందజేశారు. శ్రీసత్యన్ మధురంగా పలికినప్పటికి తెలుగుపదాలను మరింత చక్కగా పలికితే బాగుండేది.

—గాయత్రి

శిథిలమైపోతున్న దేవాలయ రథం

నందికొట్కూరు, జులై 6 :

కర్నూలుజిల్లా మిడ్నూరు మండలం, మిడ్నూరు గ్రామములోని శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయము చాలా పురాతనమైన చారిత్రాత్మక ప్రసిద్ధిగల పెద్ద దేవాలయము. ఈ ఆలయ రథశాల 1983సం॥ అక్టోబరులో శిథిలమైనది. ఈ రథము చెక్కతో తయారు చేయబడినది. చిత్రకళా నైపుణ్యత కల్గియున్నది. దీనివిలువ రూ.80,000 వుండవచ్చును. ఇట్టి రథము గత 4సం.లనుండి ఎండకు, ఎండి వానకు తడిసి శిథిలమగుటకు అస్కారమేర్పడినది.

దేవస్థానము యి.ఓ తెల్పిన మేరకు మిగులు నిధులనుండి రూ. 1,500 విడుదల చేయుటకు అనిస్తెంటు కమీషనరు అనుమతి ఇవ్వటములేదని, యింత అత్యవసరపరిచిన పనిని వెంటనే చేపట్టుటకు యి.ఓ. అవకాశము లేకుండా, ఎస్టిమేట్లు చేయించి మంజూరు చేయించి, టెండర్లు పిలిచి పనిని మొదలుపెట్టవలయునని, రూల్సు నిబంధనలు పాటించవలయునని అవరోధము కల్పించుచున్నారని, ఆ ప్రకారము సరదు రూల్సు మేరకు ప్లాను ఎస్టిమేటు, కాంక్షను, టెండర్లు అని జాప్యంచేస్తే కనీసం 2సం.లు కాలవ్యవధి పట్టునని, కాలాపహరణ జరిగితే రథము తప్పక పాడైపోవుటయేగాక, రథశాల ప్రస్తుత రాళ్ళు వగైరా దుర్వినియోగము చేయబడి, మరళా క్రొత్తరథము కొనవలయునని యి.ఓ, శ్రీ యన్. లక్ష్మీనారాయణ అన్నారు.

దేవాదాయ డిపార్టుమెంటు అధికారులు వెంటనే గమనించి, ఇక్కడ జరిగే జాతర, రథోత్సవాలకు పలు గ్రామాలనుండి వచ్చి తిలకించే ప్రజలకు అసౌకర్యంగా త్వరలో పనిని ప్రారంభించుటకు తగు పుత్తర్వులు యివ్వవలసినదిగా దేవస్థానం యి.ఓ శ్రీ యన్. లక్ష్మీనారాయణ, మిడ్నూరు గ్రామప్రజలు కోరుతున్నారు.

ఐ.ఆర్.డి.పి. పథకం

నందికొట్కూరు మండలంలో 1987 88వ సంవత్సరము ఐ, ఆర్, టి. పి. పథకము క్రింద బ్రాహ్మణకొట్కూరు భావాపురం బిజినవేముల గ్రామములను ఎంపిక చేశారు.

యన్.సి పథకము క్రింద కునెట మ్మపల్లె గ్రామము ఎంపిక చేయబడినది. సి.ఐ.ఆర్.డి.పి నందికొట్కూరు మండలమునకు సప్లీడిగా 1.85లక్షల రూపాయలు యిచ్చుటకు నిర్ణయించారు. ఐ.ఆర్.డి.పిగా నిర్ణయించ బడిన గ్రామములో సర్వే చేయబడి యం.ఆర్. ఓ.యం.డి.ఓ సంబంధిత బ్యాంకువారితో నిర్ధారణ చేయబడినది, ఈ మండలంలో ఆర్.యల్.ఇ.డి.పి. పథకం క్రింద 47 బావులు మొదలు పెట్టబడినది, ఇ. ఆర్.డి.పి పథకం కింద చిన్నకాడు, సన్నకాడు రైతులకుగాను బావులలో ఇన్ వెల్‌బోరు చేయుటకు 8 బోర్లు మంజూరు చేసియున్నారు. ఐ.ఆర్.డి.పి ప్లాన్ క్రింద 1987-88 సం॥ నందికొట్కూరు మండలములయున్న వీకర్‌సెక్షన్ కాలనీలలో 70 మందిని ఎంపిక చేసి పంపడమైనది. 1987 ఏప్రిల్ తడువాత త్రాగునీరు గాను మండలంలో 16 మంచినీళ్ళ బోరింగులు దాయగల్లు బోల్లవరమువద్దమాను నాగటూపు శాతనకుంట నందికొట్కూరు బావాపురం గ్రామాలలో చేయబడినది. శాతనకుంట: సుల్యాల: నందికొట్కూర్ గ్రామాలలో మండల ప్రజాపరిషత్ ఎలిమెంటరీ స్కూలు భవనాల నిర్మాణమునకు రు. 9,80,000 జారీ చేయబడింది. కడుపుపనులక్రింద ప్రొటెక్టివ్ వాటర్ సప్లయ్ పథకం క్రింద అభివృద్ధి చేయుటకు రు. 10,000 వాగటూరు అల్లూడు. గ్రామముంతు మంజూరు చేయబడినది. నందికొట్కూరు గ్రామములో హరిజనవాడలో ఓ.హెచ్. ఆర్. పథకములో 40,000 లీటర్ల నిల్వచేసే వాటర్‌ట్యాంక్ 1.5 లక్షల రూపాయలతో నిర్మాణము చేయబడినది.

ఫుడ్‌కమిటీ చైర్మన్

నందికొట్కూర్ ఫుడ్‌కమిటీ చైర్మన్‌గా వి. ఉస్మాన్ భాషాను ఎన్నుకున్నారు. ఇతను చిన్న వయస్సులో బాధ్యతగల పదవి అందుకున్నందుకు ప్రజలు సంతోషాన్ని వెలిబుచ్చారు.

నేపాల్ వరదల్లో 45 మంది మృతి

ఖాట్మండు, జులై 6 : :

గతనెల నేపాల్ వరదలలో 44 మంది మరణించారు. జల విద్యుత్ ప్లాంట్ దెబ్బతిన్నది.

జూన్ 30న గొరఖా, దోలఖా జిల్లాలలో సంభవించిన వరదలలో 20 మంది, సువాకోట్ జిల్లాలో 24మంది మరణించారని నేపాల్ హోంశాఖసహాయ మంత్రి శ్రీ ప్రకాశ్ బహదూర్ జాలియ పంచాయతీకు తెలిపాడు.

నార్వే ప్రధానికి ఘన స్వాగతం

న్యూఢిల్లీ, జూలై 6 :

నార్వే ప్రధాని శ్రీమతి గ్రోహార్లెం బ్రుంట్‌లాండ్‌కు ఢిల్లీవిమానాశ్రయంలో ప్రధాని శ్రీ రాజీవ్ ఘన స్వాగతం పలికాడు. ఆమె మూడురోజుల పాటు భారత్‌లో వుంటారు.

విమానాశ్రయంలో నార్వే ప్రధానికి స్వాగతం పలికిన వారిలో భారత విదేశీవ్యవహారాల మంత్రి శ్రీ ఎన్ డి. తివారి. త్రివిధ బలాల అధిపతులు, దౌత్యవేత్తలు వున్నారు. సైనిక వందనం అనంతరం ఆమె రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళారు. రాష్ట్రపతి భవన్‌లోని ''ద్వారకాసూట్''లో ఆమె బసచేస్తారు.

భారత—నార్వే సంబంధాలను పటిష్టం చేసే చర్యలను గురించి తాను శ్రీ రాజీవ్‌తో సంభాషణలు జరుపుతానని ఆమె విమానాశ్రయంలో విలేఖరులతో అన్నారు.

చీకటి పడే వేళకి గూటికి చేరుకొంటున్న రైతన్న !
(ఫొటో : వి. ఆహోబలరావు)

జంట నగరాలలో సినిమాలు

తెలుగు

రాగలీల — దేవి 70, మీరా, శ్రీదేవి, వెంకటాద్రి.
ముద్దాయి — శాంతి, మనోహర్, సత్యం, మీరాడీలక్స్, రాజధాని, రామ్, విక్రాంతి
మేనక, షాడియేటర్, జ్యోతి
అందరికంటే ఘనుడు — దీపక్, సురేష్, కోణార్క్, శోభన శ్రీనివాస (రామచంద్రాపురం)
చైతన్యరథం — సంధ్య35, అంజలి,
త్రిమూర్తులు — సంధ్య 70, రాజేశ్వర్.
మువ్వగోపాలుడు - శ్రీనివాస 35,
సర్దార్ కృష్ణమనాయుడు-సుదర్శన్70,
శ్రుతిలయలు — ఓడియన్ 70.
నాకూ పెళ్లాం కావాలి — సుధాష్, నవ్‌రంగ్
కలెక్టరుగారి అబ్బాయి— సుధాడీలక్స్
పడమటి సంధ్యా రాగం— శ్రీవెంకటేశ్వరటాకీస్ (పటన్‌చెరువు)
స్వాతిముత్యం — వెంకటేశ్
సీతారామకళ్యాణం — తారకరామ

హిందీ

సత్యమేవ జయతే - సంతోషి 70, ప్రభాత్, షమా, మిలన్ 70, అమరావతి, సూరజ్, విమల్ 70, శ్రీరమణ.
ఇల్జామ్ — పాలెస్
ఖునీమహల్ — రామకృష్ణ 70, షామ్, ఆశా, రాజాడీలక్స్, అనంద్
ధోరాస్తే — లత
హుకుమత్ — శీష్‌మహల్
హవాలాత్ — పద్మావతి 35, పారడైజ్, సంగీత (రామచంద్రాపురం)
డాక్ బంగ్లా — కల్పన
ఇన్‌సాఫ్ కౌన్ కరేగా — దిల్‌షాద్, పరివార్ — రాయల్,
పంసార్ — రామకృష్ణ 35
ఆగ్ హి ఆగ్ - పరమేశ్వరి
మిస్టర్ ఇండియా - మహేశ్వరి 70, మంజూ,
ప్రతిఘాట్ - సప్న 35
డాన్స్‌డాన్స్ - వెంకటరమణ 70, నటరాజ్, అరాధన
దర్నాటా - సుదర్శన్35, తిరుమల 70
నమక్‌హలాల్ - ప్రతాప్
లావారిస్ - గోకుల్ 70
డిస్కోడాన్సర్ - పల్లవి
జవాబ్ హం దేంగే - రాజలక్ష్మి
ఏహైనా అవురత్ - డ్రీంలాండ్
ఇన్‌సాఫ్ - జమ్మూర్, అజంత,
గీత్ (రామచంద్రాపురం)
హీరాఫేరీ - యశోధర

ఇంగ్లీషు

6-5000 లంబా 70
వార్నింగ్‌సైన్ — సూర్య 70
రెడ్‌సోన్జా, — కుమార్70,
యూ కెన్ డూ ఏలాట్
విత్ 7 ఉమెన్ - ప్రభాత్ 70
డర్టీ హ్యారి — షాన్
ప్రాడెర్నిటీ వెకేషన్ - షామార్
బెవెర్లీ హిల్స్ కాప్ - సంగీత70
బ్లేమ్‌ఇట్ ఆన్ రియో — స్కైలైన్,
ప్రాబెట్ 'ఏ' - స్టర్లింగ్35
కారీఆన్ అప్‌దిఆంగిల్ - లైట్‌హౌస్
కానన్‌దిడెస్ట్రాయర్ - సూర్య35
పాటోఫేక్ — ఇన్స్టీ

ఉదయం అతిలు

తెలుగు

కృష్ణగారడీ — మీరాడీలక్స్
దార్యాభర్తలబంధం — మీరా
ఈచరిత్రఇంకెన్నాళ్ళు- కిషోర్
అగ్నిపర్వతం - సంధ్య70
చైతన్యరథం - విక్రాంతి, అమరావతి
ముద్దాయి - సంధ్య 35
రాగలీల - షమార్ 70, వసంత్
అందరికంటే ఘనుడు — రాజేశ్వర్
త్రిమూర్తులు - మహేశ్వరి 70
హేమాహేమీలు — వెంకటేశ్
పడమటి సంధ్యారాగం - ప్రకాష్
అమరదీపం — గోకుల్
పగసాధిస్తా - అప్సర
మువ్వగోపాలుడు — సుభాష్ మనోహర్, రామ్, వెంకటాద్రి, శీష్‌మహల్
నాకూ పెళ్ళాం కావాలి — శ్రీనివాస 35, పారడైజ్
శృతిలయలు — భారకరామ, ప్రశాంత్
రేపటిస్వరాజ్యం - ఓడియన్ 70

హిందీ

పంసార్ - మిలన్70
డిస్కోడాన్సర్ - శ్రీరమణ70
కన్మేబాదే - రామకృష్ణ70
జీల్‌కేఉస్‌పార్ - అరాధన
ఖూనీమహల్ - ప్రభాత్ 70
సత్యమేవజయతే - సుదర్శన్ 70
సాగర్ - జమ్మూ
ప్రీతి - స్కైలైన్
నగీనా — రామకృష్ణ 35
టార్జన్ — అనంద్, పరమేశ్వర35
నామ్ - సప్న 35
ప్యార్ కర్కే దేఖో - రాయల్
హుకుమత్ - వెంకటరమణ
ఇన్‌సాఫ్ కౌన్ కరేగా — అజంతా
బాబుల్ — దిల్‌షాద్
పరివార్ — మంజూ
జాల్ — పద్మావతి 35

ఇంగ్లీషు

యూ కెన్ డూ ఏలాట్
విత్ 7 ఉమెన్ - విమల్70
వార్నింగ్ సైన్ - సంగీత 70
రెడ్‌సోన్జా — సంగీత70 (1-45)
డ్రంకన్ తె.జి.— కిషోర్ (1-45)
ఎమర్జెన్సీ పారెస్ట్ — ప్రభాత్ 70
ఉన్‌శాక్రర్ అఫ్ ది ఇంగిల్— సత్య
సాటోఫేక్ — పల్లవి
బడీయర్ మేరేక్ — స్టైర్లింగ్ 35
ట్రయిల్ అఫ్ ది పింక్ పాంతర్ — సంగీత్ 70

కుటుంబసమేతంగా వినోదలోకంలో విహారం !!